సాహిత్యం నాలుగు గోడలపై జనరాష్ట్రం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అనంతపురం

fb.com/vaartha

PUBLISHED FROM ANANTAPUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-8-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 207, పేజీలు : 08+4 వెల : 6.50

గుజరాత్ సర్కార్‌కు 'సుప్రీం' నోటీసులు 5లో

బయోకాన్ లంచం కేసులో సిబిఐ ఛార్జిషీటు దాఖలు

# అన్నివర్గాలకు సమప్రాధాన్యం

● బడుగు, బలహీన వర్గాలను పేదరికానికి దూరంగా ఉంచడమే ప్రభుత్వ లక్ష్యం ● నేతన్న నేస్తం లబ్ధిదారులకు నాలుగో విడత నిధులు జమ ● మచిలీపట్నం పోర్టుకు గ్రీన్ సిగ్నల్ ● ఆప్కో ద్వారా నేతన్నలకు రూ. 393.30 కోట్ల చెల్లింపులు




లబ్ధిదారులకు చెల్లింపులకు సంబంధించి భారీ నకలు చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్త ప్రతినిధి:** బడుగు,బలహీన వర్గాలు పేదరికానికి దూరంగా ఉండాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.అందుకే ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.స్ధానిక పాలనా వ్యవస్థలోను,ప్రభుత్వంలోను ఈ వర్గాలకు 70శాతానికిపైగా ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.గత ప్రభుత్వాలు ఒక సామాజిక వర్గానికి ప్రాధాన్యతను ఇస్తే తమ ప్రభుత్వం అన్ని వర్గాలకు ప్రాముఖ్యతను ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో పాలకులు ఒక కూటమిగా ఏర్పడి దోచుకో, పంచుకో, తినుకో (డిపిటి) అనే రీతిలో వ్యవహారించాయన్నారు.తమ ప్రభుత్వం అందుకు భిన్నంగా ప్రజందరికి సంక్షేమాన్ని అందిస్తుందన్నారు. అన్ని వర్గాలకు ప్రాధాన్యత ద్వారాసామాజిక న్యాయంలో సరికొత్త అధ్యయానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.మచిలీపట్టణంలో పోర్టు నిర్మాణానికి కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు.త్వరలోనే పోర్టు శంకుస్ధాపనకు వస్తానన్నారు." వైఎస్సార్ నేతన్న నేస్తం,నేతన్నకు ఆపన్నహస్తం" కార్యక్రమం కింద ప్రభుత్వం ప్రతి ఏటా అర్హులై ఉండి సొంత మగ్గం కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.24,000 అందజేస్తోంది.గురువారం నేతన్న నేస్తం నాలుగవ విడుత కార ్యక్రమంలో భాగంగా కృష్ణాజిల్లా పెడన పట్టణం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ రాష్ట్ర వ్యాప్తంగా 80.546 మంది చేనేత కార్మికులకు రూ.193.31 కోట్లు మొత్తాన్ని కంప్యూటర్ బటన్ నొక్కడం ద్వారా వారి,వారి ఖాతాల్లో జమచేసారు.నేతన్నలకు చెల్లింపు మొత్తాలకు సంబంధించి భారీ నకలు చెకు ్కను ఆవిష్కరించారు.సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను సీఎం జగన్ ప్రారంభించారు.స్టాల్స్ పరిశీలించారు.మగ్గంపై కూర్చుని నేతనేసారు.అంతకు ముందు సభలో ఆయన ప్రసంగిస్తూ దేశ స్వాతంత్ర్య సమరాన్ని ఒక మగ్గం మార్చేసిందన్నారు.మననేత,మన చేనేత అన్నది గొప్పదైన మన సంస్కృతి,మన చరిత్రకు, మన స్వాతంత్ర్యపోరాటాలకు నిదర్శనాలుగా నిలిచాయన్నారు.గతంలో ఏ ప్రభుత్వం చేనేత రంగానికి అండగా నిలువలేదన్నారు.నేతన్నల జీవితాలను తన పాదయాత్రలో గమనించానన్నారు.ఆ సంద ర్భంలో తాను ఇచ్చిన వాగ్దానం మేరకు గతంలో ఏ ప్రభుత్వం చేనేత రంగానికి అండగా నిలవలేదన్నారు. నేతన్నల జీవితాలను మెరుగు పర్చేందుకు, తాను ఇచ్చిన మాటను అనుసరించి ఇప్పటి వరకు వైఎస్సార్ నేస్తం పథకం ద్వారా లబ్దిదారులకు రూ.776.13 కోట్లు సాయం అందించామన్నారు.ఈ లెక్కన ఒక్కొ నేతన్న కుటుంబానికి రూ.96వేల సాయం తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అందించిందన్నారు.మొత్తంగా వివిధ రీతిల్లో రూ.2,049కోట్లు వ్యయం చేసామన్నారు. నేతన్నలపై తన ప్రేమకు నిదర్శనంగా నేతన్న నేస్తం కార్యక్రమాన్ని కచ్చితంగా తన పుట్టిన రోజున ప్రారంభించానన్నారు.భారత దేశ చరిత్రలో ఏ ఒక్క రాష్ట్రంలోనైనా ఇలాంటి కార్యక్రమం లేదన్నారు.గతంలో ఏ ప్రభుత్వం ఇంతలా సాయం అందించలేదని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి అన్నారు. చేనేత కార్మికులకు తాము అందిస్తోన్న ఆర్థిక సహాయంతో తమ మగ్గాలను డబుల్ జాకార్ట్,జాకార్డ్ లిఫ్టింగ్ మిషన్, తదితర ఆధునిక పరికరాలతో అప్‌గ్రేడ్ చేసి కొత్త డిజైన్‌లతో నాణ్యమైన వస్త్రాలను ఉత్పత్తి చేయడం వల్ల 2018-19లో రూ.4,680లు ఉన్న వారి నెలవారీ ఆదాయం పథకం అమలు తరు ≫2

## తెలుగు రాష్ట్రాలనుంచి నలుగురు ఉత్తమ టీచర్లు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల నుంచి నలుగురు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ముగ్గురు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఒక ఉపాధ్యాయుడు ఉన్నారు. జాతీయ స్థాయిలో ఉపాధ్యాయులకు ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు కేంద్ర విద్యా శాఖ 46 మందిని ఎంపిక చేసింది. అందులో ఇద్దరు తెలంగాణకు చెందిన వారు ఉన్నారు. వారిలో ఒకరు మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన టిఎన్ శ్రీధర్ ఉండగా.. ములుగు జిల్లాకు చెందిన అబ్బాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కందాల రామయ్య ఉన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కి చెందిన ప్రిన్సిపల్ సునీతా రావు కూడా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి కృష్ణా జిల్లాలోని అసన్‌రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన డాక్టర్ రవవి అరుణ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపికయ్యారు. వీరికి ఉపాధ్యాయుల దినోత్సవం అయిన సెప్టెంబర్ 5న ఢిల్లీలో అవార్డును ప్రధానం చేయనున్నారు. అవార్డు సందర్భంగా రూ. 50,000 నగదుతోపాటు రజతం మెడల్‌ను అందించనున్నారు.



## వేగంగా సాగుతున్న భారత్ అభివృద్ధి

### 2047 నాటికి ప్రపంచదేశాల్లో భారత్ నం.1: ప్రధాని మోడీ

**తిరుపతి కలెక్టరేట్, ఆగష్టు 25 ప్రభాతవార్త :** భారత దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాని నరేంద్ర మోదీ తెలియజేశారు. తిరుపతి తాజ్ హోటల్‌లో ప్రారంభమైన రెండు రోజుల జాతీయ కార్మిక సదస్సులో కేంద్ర మంత్రులు భూపేందర్ యాదవ్, రామేశ్వర్ తేలి, అన్ని రాష్ట్రాల కార్మిక మంత్రుల నుద్దేశించి వర్చ్యువల్ విధానం ద్వారా దేశంలోని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల కార్మిక మంత్రులనుద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ మొదటగా శ్రీ వెంకటేశ్వర స్వామిని నమస్కరిస్తూ ప్రారంభోపన్యాసం చేశారు. అమృత్ కాల్‌లో అభివృద్ధి చెందిన దేశాన్ని నిర్మించాలనే భారత దేశ కలలు, ఆకాంక్షలను సాకారం చేయడంలో భారత శ్రామికశక్తికి మహత్తర పాత్ర ఉందన్నారు. గత ఎనిమిదేళ్లల్లో ప్రభుత్వం భానిసత్వ కాలపు చట్టాలను రద్దు చేయడానికి, బానిస మనస్తత్వాన్ని ప్రతిబింబించే చర్యలు దునుమడానికి చొరవ తీసుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. కార్మిక మంత్రిత్వశాఖ అమృత్ కాల్‌లో 2047 సంవత్సరానికి సాకారమయ్యే తన దూరదృష్టి ప్రణాళిక సిద్ధం చేస్తోందని తెలిపారు. మహిళల శ్రామికశక్తి భాగస్వామ్యానికి అవకాశాలుగా అనువైన కార్యాలయాల వంటి వ్యవస్థలను మనం ఉపయోగించుకోవచ్చునన్నారు. సంఘటిత, అసంఘటిత రంగానికి చెందిన కోట్లాది మంది కార్మికుల కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రధాన మంత్రి శ్రమ్-యోగి మాన్‌ధన్ యోజన, ప్రధాన మంత్రి సురక్ష భీమా ≫2

## పసిపిల్లల విక్రయం కేసులో డాక్టర్ ఉమాశంకర్ ఎఫ్ఐఆర్ నమోదు

**గుంటూరు క్రైం, ఆగస్టు 25, ప్రభాతవార్త:** పసిపిల్లల విక్రయంకు సంబంధించిన కేసులో మాజీ మంత్రి కుమారుడు పేరు నమోదు కావడం చర్చనీయాంశంగా మారింది. చిన్నారుల విక్రయాలకు సంబంధించి ఈ ఏడాది జూన్ నెలలో ఏలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. కేసులో మొత్తం 11 మందిని గుర్తించి వారిలో ఇప్పటికే 10 మందిని అరెస్ట్ చేశారు. 11వ వ్యక్తిగా మాజీ మంత్రి శనక్కాయల అరుణ కుమారుడు డాక్టర్ ఉమాశంకర్ పేరును పోలీసులు ఎఫ్ఐఆర్‌లో నమోదు చేశారు. కేసుకు సంబంధించి బుధవారం ఏలూరు పోలీసులు గుంటూరువచ్చారు. కొత్తపేట పోలీసుల సాయాన్ని కోరారు. వారితో కలసి పోలీసులు ఉమాశంకర్‌ను అరెస్ట్ చేయడం కోసం కొత్తపేటలోని అహల్య నర్సింగ్ హోమ్‌కు వచ్చారు. ఆయన లేక పోవడంతో వత్తిగా వెనుతిరిగి వెళ్లారు. తనపై కేసు ఉన్నట్లు తెలుసుకున్న అతను అప్పటికే అజ్ఞాతంలోకి వెళ్లినట్లుగా పోలీసులు గుర్తించారు. ఎలాగైనా అతన్ని అరెస్ట్ చేయాలని ఏలూరు పోలీసులు పట్టుదలతో ఉన్నట్లు ≫2

## తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ఏర్పాటు

**సచివాలయం ఆగస్టు25, ప్రభాతవార్త:** గత రెండు దశాబ్ధాతులుగా తెలుగు భాషాభిమానుల చిరకాల కోరిక అయిన తెలుగు భాషా ప్రాధికార సంస్థను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర అధికార భాషా సంఘం ఛైర్మన యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. గురువారం అమరావతి సచివాలయంలో నాలుగో బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధికార భాషా సంఘానికి లేనటువంటి విశేషమైన అధికారాలను ప్రభుత్వం సంస్థకు కట్టబెట్టిందన్నారు. తెలుగును అధికార భాషగా అమలు చేయనటువంటి అధికారులు, శాఖాధిపతులు, సంస్థలపై జరిమానాలు, జైలు శిక్షలు విధించే అధికారం ఈ తెలుగు భాషా ప్రాధికార సంస్థకు ఉందన్నారు. సెప్టెంబరు మొదటి వారం నుంచి ఈ తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ప్రతి జిల్లాకు వెళ్లి జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో సదరు జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థకు ఉన్న విశేష అధికారాలను వివరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

**తెలుగు భాషా వికాసానికి, పరిరక్షణకు ముఖ్యమంత్రి నిర్ణయాలు అమోఘం**

తెలుగు భాషకు, భాషా వికాసానికి, పరిరక్షణకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలు ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి తీసుకోలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో తలుపులు మూసేసి అస్తిత్వమే లేకుండా చేసిన తెలుగు అకాడమీని సీఎం జగన్ పునరుద్ధరించా రన్నారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు తెలుగు ప్రాచీన భాష హోదా వచ్చిందన్నారు. మైసూరులో ఉన్న భారతీయ భాషల విద్యాలయం లోనే తెలుగు భాష ప్రాచీన అధ్యయన కేంద్రం కొనసాగిందని తెలిపారు. అయితే తమిళ భాషకు ప్రాచీయ భాష హోదా వచ్చినప్పుడు అక్కడి ముఖ్యమంత్రి కరుణానిధి తమిళ భాష ప్రాచీన కేంద్రాన్ని చెన్నైకు తీసుకుపోయరన్నారు. సిఎం జగన్ చొరవతో తెలుగు భాష ప్రాచీన అధ్యయన కేంద్రాన్ని నెల్లూరుకు తరలించడం జరిగిందన్నారు.




గురువారం మీడియాతో మాట్లాడుతున్న అధికార భాషా సంఘం ఛైర్మన్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్

## చివరగా 5 కీలక కేసులపై విచారణ

### ప్రధాన న్యాయమూర్తిగా పదవీ విరమణ ముందువరకు కీలక తీర్పులిచ్చిన ఎన్వీ రమణ

### నేటితో ముగియనున్న పదవీ కాలం



**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్వీరమణ శుక్రవారం పదవీవిరమణచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఆయన పదవీవిరమణకు ముందురోజు పలు కీలక కేసులను విచారించారు. బిల్కిస్ బానో అత్యాచార దోషులకు క్షమాభిక్ష ప్రసాదించడంపై సుప్రీంకోర్టులో దాఖలయిన కేసును ఆయన విచారణకు స్వీకరించారు. 2002లో గుజరాత్ అల్లర్ల సందర్భంగా ముస్లిం మహిళ బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం జరిగింది. అయితే ఈకేసులో జీవితఖైదుపడిన 11 మందిని ఇటీవలే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్షమాభిక్ష కింద విడుదలచేసారు. దాంతో గుజరాత్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈక్రమంలో సిపిఎం మహిళా నేత సుభాషిణి ఆలీ, పాత్రికేయురాలు చిత్రనిర్మాత రేవతి లాల్, మాజీ ఫిలాసఫీ ప్రొఫెసర్, ఉద్యమకారణి రూప్‌రేఖావర్మలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరు దాఖలుచేసిన పిటిషన్‌ను చీఫ్‌జస్టిస్ ఎన్వీరమణ, అజయ్ రస్తోగి, జస్టిస్ విక్రమ్‌నాథ్‌లతోకూడిన ధర్మాసనం నేడు విచారించింది. గుజరాత్‌ప్రభుత్వానికి నోటీసులుజారీచేసింది. ఈ 11మంది దోషులను ఈ కేసులో వాదులుగాచేర్చాలని స్పష్టంచేసారు. అలాగే ఇజ్రాయిల్ కంపెనీనుంచి భారత ప్రభుత్వం కొనుగోలు చేసిన పెగాసస్ సాఫ్ట్‌వేర్‌సాయంతో ప్రముఖుల ఫోన్లపై నిఘా వేస్తున్నారని కొంతకాలం కిందట తీవ్రదుమారం రేగింది. కేంద్రం నిఘా నేత్రం కింద అనేకమంది విలేకరులు, రాజకీయపార్టీలనాయకులు, సామాజిక ఉద్యమకారులు, న్యాయవాదులు అధికారులు ఒక సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఇతరులు కూడా ఉన్నారంటూ ఆరోపణలు వినిపించాయి. పెగాసస్ కుంభకోణంలో నిగ్గు తేల్చేందుకు సుప్రీంకోర్టు ముగ్గురుసభ్యులతోనిపుణుల కమిటీని కూడా ఏర్పాటుచేసింది. ఈ కేసుకు సంబంధించిన విచారణను కూడా ఎన్వీరమణతో ఉన్న బెంచ్‌చేపట్టింది. తాము పరీక్షించిన 29 మొబైల్‌ఫోన్లలో పెగాసస్ స్పైవేర్ కనిపించలేదని ముగ్గురుసభ్యుల నిపుణుల కమిటీ సుప్రీంకోర్టుకు నివేదించింది. అయితే ఆ 29 ఫోన్లలో ఐదు ఫోన్లలో ఒమాల్వేర్‌కనిపించిందని, కానీ అది పెగాసస్ స్పైవేర్‌కాదని సుప్రీంకోర్టుకు నివేదించింది. అదేసమయంలో కేంద్ర ప్రభుత్వం తాము ఏర్పాటుచేసిన నిపుణుల కమిటీకి సహకరించలేదన్న విషయం కూడా సుప్రీం గుర్తించింది. ఈ నివేదికను సుప్రీంకోర్టు వెబ్‌పొలట్‌లోకి అప్‌లోడ్‌చేసే అవకాశంఉందని ఎన్వీరమణ ధర్మాసనం సూత్రప్రాయంగాతెలిపింది. కాంగ్రెస్‌నేత చిదంబరం కేంద్ర హోంమంత్రిగా ఉన్న ≫2

# కుప్పం నుంచే ధర్మపోరాటం

### వైఎస్సార్సీ పతనానికి కౌంట్‌డౌన్ ఆరంభం

### జగన్, డిజిపి, పెద్దిరెడ్డి కుప్పం వస్తే తేల్చుకుందాం

### నాది ప్రజాబలం : చంద్రబాబు

**కుప్పం, ఆగస్టు 25 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైఎస్సార్సీ ప్రభుత్వం పట్ల వస్తున్న ప్రజావ్యతిరేకత చూసి తట్టుకోలేక వైఎస్సార్సీ శ్రేణులు పోలీసులతో ప్రజలను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని కుప్పం నుంచే ధర్మ పోరాటానికి, ప్రజాపరిరక్షణకు నాంది పలుకుతానని ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గురువారం కుప్పం ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్న క్యాంటీన్ ధ్వంసం, టిడిపి నేతలపై వైఎస్సార్సీ కార్యకర్తలు దాడులకు దిగారు. దీంతో ఆర్‌అండ్‌బి అతిథిగృహం నుంచి చంద్రబాబు నాయుడు బస్టాండు వరకు పాదయాత్ర నిర్వహించి నడిరోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. అనంతరం కార్యకర్తలు, ప్రజలనుద్దేశించి మాట్లాడారు. తనను కుప్పానికి రానీయరా అని ప్రశ్నించారు. సిఎం జగన్‌రెడ్డి, డిజిపి, పెద్దిరెడ్డిలు కుప్పంకు రండి తేల్చుకుందాం అంటూ సవాల్ విసిరారు.

పోలీసులు పక్కకు జరిగితే రెండు నిమిషాల్లో వైఎస్సార్సీ గూండాల కథ చూస్తానన్నారు. వైఎస్సార్సీ పతనానికి కౌంట్‌డౌన్ ప్రారంభమయిందని ఖబడ్దార్ జగన్‌రెడ్డి అంటూ ఆగ్రహించారు. మీకు 60వేల మంది పోలీసులు ఉంటే నాకు 60లక్షల మంది కార్యకర్తలు ఉన్నారని, వైఎస్సార్సీది రౌడీయిజం అయితే తనది ప్రజాబలమని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ దొంగల్ని తరిమికొట్టాలని ప్రజలను కోరారు. న్యాయం కోసం ప్రజా పోరాటాలను తాను ఆపే ప్రసక్తే లేదన్నారు. వైఎస్సార్సీ వీధికో రౌడీని సృష్టించిందన్నారు. కుప్పంలో తనపైనే ≫2



రక్తంతో తడిచిన జెండాను చూపుతున్న ప్రతిపక్ష నేత చంద్రబాబు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శైలజానాథ్

## రాష్ట్రంలో రాహుల్ పాదయాత్ర రాయదుర్గం నుంచి ప్రారంభం

### పిసిసి అధ్యక్షుడు డాక్టర్ శైలజానాథ్

**అనంతపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త బ్యూరో:** మరో స్వాతంత్ర్య పోరాటం లాగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ నాయకత్వాన జరగబోయే భారత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. సాకే శైలజానాథ్ విజ్ఞప్తి చేశారు. రాహుల్ గాంధీ పాదయాత్ర సెప్టెంబర్ 7వ తేదిన తమిళనాడు రాష్ట్రంలోని కన్యాకుమారి నుంచి పాదయాత్ర ప్రారంభమై జమ్ముకాశ్మీర్ వరకు సాగుతుందన్నారు. మార్గ మధ్యలో అన్ని రాష్ట్రాల వారు, అన్ని జిల్లాలవారు ఈ పాదయాత్రలో పాల్గొంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాహుల్ గాంధీ పాదయాత్ర అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం డీ హీరేహాళ్‌లో ప్రారంభమై కర్నూలు జిల్లా మాదవరంలో ముగుస్తుందన్నారు. ఈ పాదయాత్రను అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతపురం జిల్లాకాంగ్రెస్ కార్యాలయంలో గురువారం భారత్‌జోడో యాత్ర సన్నాహక సమావేశం జరిగింది. పిసిసి అధ్యక్షులు బద్లపల్లి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సన్నాహక సమావేశానికి ఏపిసిసి అధ్యక్షులు డా.శైలజానాథ్‌తో పాటు ఏపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు డా.తులసిరెడ్డి, మస్తాన్‌వలి, ఏఐసిసి సభ్యులు, ఆంధ్రప్రదేశ్ పరిశీలకుడు మయ్యప్పన్, కేంద్రమాజీ మంత్రులు పల్లంరాజు, కనుమూరు బాబురాజు, ఏఐసిసి సభ్యులు గిడుగు రుద్రరాజు, మడకశిర మాజీ ఎమ్మెల్యే సుధాకర్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు దాదాగాంధీ, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్ తది ≫2

### కరోనా సమాచారం

| | |
|---|---|
| **ప్రపంచంలో** | |
| మొత్తం బాధితులు | 60.36 కోట్లు |
| మరణాలు | 64.80 లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 10,725 |
| మరణాలు | 36 |
| **తెలంగాణలో** | |
| తాజా కేసులు | 298 |
| మృతులు | 0 |

## కేంద్ర ఆర్థికశాఖతో చర్చలు సానుకూలం 2లో



గురువారం పెడనలో బహిరంగసభనుంచి కంప్యూటర్ మీట నొక్కి నేతన్న నేస్తం లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమచేస్తున్న సిఎం జగన్

# 5 కీలక కేసులపై విచారణ

≫ సమయంలో ఆయన కుమారుడు కార్తీ చిదంబరం ఓ చైనా కంపెనీ వ్యక్తులకు వీసాలు ఇప్పించారని, అందుకు బదులుగా భారీ ముడుపులు అందుకున్నారని సిబిఐ అభియోగాలునమోదు చేయగా ఇడి మనీలాండరింగ్‌కేసునమోదుచేసింది. ఈకేసులో కార్తి చిదంబరం దాఖలుచేసిన సమీక్షా పిటిషన్‌నేడు రమణ బెంచ్‌ముందుకు విచారణకు వచ్చింది. ఇడిఅభియోగాలను సమర్థిస్తూ సుప్రీం కోర్టు జులై 27న ఇచ్చినతీర్పును సమీక్షించాలనికార్తి చిదంబరం తన పిటిషన్‌లోకోరారు. దీనిపై స్పందించిన ఎన్వీరమణ ధర్మాసనం కేంద్రానికి రెండు నిర్దిష్ట అంశాలపై నోటీసులు జారీచేసింది. ఈకేసులో నిందితుడికి ఎన్‌ఫోర్స్ మెంట్ కేస్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్టు ఇవ్వకపోవడాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. నేరారోపణలు నిరూపితం కానంతవరకూ ఎవరినీ దోషిగా పేర్కొనలేమని ఈకేసులో ఇది తిరోగమన దిశలో కనిపిస్తోందంటూ ప్రస్తావించింది.

ఈ రెండు అంశాలపై కేంద్రంనుంచి వివరణ కోరింది. అలాగే ప్రధాని నరేంద్రమోడీ జనవరి ఐదున పంజాబ్‌పర్యటనకు వెళ్లిన సందర్భంగా ఆయన కాన్వాయ్‌లోకి నిరసనకారులు రావడం, కాన్వాయ్‌నిలిచిపోవడం తెలిసిందే. ఇది భద్రతా ఉల్లంగనల కిందికి వస్తుందంటూ లాయర్స్ వాయిస్ అనే సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్రధాని భద్రతా వ్యవస్థలో ఉల్లంగనలపై కోర్టు ఆద్వర్యంలో దర్యాప్తుచేయాలని ఆ సంస్థకోరింది. దీనిపై సానుకూలంగా స్పందించిన సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ ఇందు మల్హోత్రా నేతృత్వంలో దర్యాప్తుకమిటీని నియమించింది. ఈ విచారణను కూడా చీఫ్‌జస్టిస్ ఎన్వీరమణ గురువారం నిర్వహించారు. ఫిరోజ్‌పూర్ ఎస్ఎస్‌పి శాంతిభద్రతలను కాపాడే క్రమంలో తన విధినిర్వహణలో విఫలం చెందారంటూ ఇందుమల్హోత్రా కమిటీ సుప్రీంకోర్టుకు నివేదించింది. అంతేకాకుండా కమిటీ సూచించిన మేరకు ప్రధాని భద్రతకు తీసుకోవాల్సిన మరిన్న చర్యలను కూడా ఎన్వీరమణ ఆధ్వర్యంలోని బెంచ్ పరిగణనలోనికి తీసుకుంది. ఇక ఐదో కేసుగా 2002 గుజరాత్ అల్లర్లనేపథ్యంలో అప్పటి ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ తదితరులచుట్టు ఉచ్చుబిగించేందుకు తప్పుడు పత్రాలు సృష్టించారంటూ సామాజిక ఉద్యమకారిణి తీస్తా సెతల్వాద్‌ను అరెస్టుచేసారు. దాంతో బెయిల్‌కోరుతూ తీస్తా సెతల్వాద్ సుప్రీం కోర్టులో బెయిల్‌పిటిషన్ దాఖలుచేసారు. ఈ పిటిషన్‌కూడా జస్టిస్ ఎన్వీరమణ బెంచ్‌కు వచ్చింది. ఈనెల 22వ తేదీ విచారణలో సుప్రీంకోర్టు కేంద్రానికి నోటీసులు జారీచేస్తే తమకు మరికొంత వ్యవధికావాలని సుప్రీంకోర్టును కోరింది. దాంతో ఎన్వీరమణ బెంచ్ ఈకేసును ఆగస్టు 30కి వాయిదావేసింది. అలాగే హైదరాబాద్‌లో జర్నలిస్టు సొసైటీకి సంబంధించి దాఖలయిన కేసును కూడా సుప్రీం సిజె పరిష్కరించారు. సుదీర్ఘకాలంగా విచారణజరుగుతున్న ఈకేసులో జర్నలిస్టులు ఇప్పటికే భూమికి 1.37 కోట్లు చెల్లించారని, ఆ భూమిని సొసైటీకి అప్పగించాలని చెపుతూ వారి ఇళ్లనిర్మాణాలకు అనుమతించాలనికూడా సుప్రీం చీఫ్‌జస్టిస్ ఉత్తర్వులు వెలువరించారు. ఈ తీర్పుపై ప్రభుత్వంతోపాటు పలు పాత్రికేయ సంఘాలు కూడా ఎంతో హర్షం వ్యక్తంచేసాయి.

# అన్నివర్గాలకు సమప్రాధాన్యం

≫ వాత రూ.15వేలుకు చేరిందన్నారు.మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్ళలో గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రూ.103 కోట్ల బకాయిలతో సహా రూ.393.30కోట్ల నిధులు నేతన్నల సంక్షేమం కోసం ఆప్కో ఇచ్చిందన్నారు. ఆప్కో వస్త్రాలకు ఆన్‌లైన్ ద్వారా అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యం కల్పించి నేతన్నల ఆదాయం పెంచేందుకు ప్రముఖ ఈ- కామర్స్ సంస్థలతో తమ ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుందన్నారు. ఆమెజాన్,మైన్‌త్రా,ఫిల్ప్‌కార్ట్,గోకోప్,లూమ్ ఫ్లోక్స్, మీరావ్,పేటీఎం వంటి వ్యాపార దిగ్గజాలతో ఒప్పందాలు చేసుకున్నట్లు వివరించారు. కులమతాలకు,వర్గాలకు,పార్టీలకతీతంగా లంచాలు.వివక్ష.ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా సొంత మగ్గం ఉన్న అర్హులందరికి సంతృప్త స్థాయిలో మేలు జరుగుతుందన్నారు.అర్హులై ఉండి ఒక వేళ ఏ కారణం చేతనైనా వివిధ సంక్షేమ పథకాల లబ్ది అందని వారికి మరో అవకాశాన్ని కుడా ఇస్తూ, ప్రతిఏటా జూన్,డిసెంబర్ లబ్దిని అందజేస్తున్నట్లు తెలిపారు. పొరపాటున మిగిలిపోయి ఉంటే మీగ్రామ/వార్డు సచివాలయాల్లో మరలా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకు వార్డు వాలంటీర్‌ల సహాయం తీసుకోవాలన్నారు.మీ అప్లికేషన్ మళ్ళీ పరిశీలించుకోవాలన్నారు. అర్హులైన వారికి తమ ప్రభుత్వం ఎలా ఇవ్వాలా అని ఆరాటపడే ప్రభుత్వం తమదన్నారు.బీసీల కోసం తన ప్రబుత్వం శాశ్వత బీసీ కమీషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు.బీసీ కులాలకు 56 ఆర్థిక సంస్థలు ఏర్పాటు చేసామన్నారు.బీసీలను బాక్‌బోన్ క్లాసులుగాఆ అంటే వెన్నుముడ కులాలుగా మారుస్తున్నామన్నారు. నామినేటేడ్ పదవులో 50శాతం ఎస్సీ,ఎస్టీ ,బీసీ,మైనార్టీ వర్గాలకు ఇవ్వాలని చట్టం చేసిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు.అంతేకాకుండా ఇందులోను 50శాతానికిపైగా రిజర్వేషను అక్కచెల్లెమ్మలకు కల్పించామన్నారు.తమ ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ వర్గాల కీలక స్థానం కల్పిస్తోందన్నారు.మూడేళ్ళ నలుగురు బీసీలను రాజ్యసభకు పంపిందన్నారు.ఎస్సీ,ఎస్టీ ,బీసీ,మైనార్టీ వర్గాలకు చెందిన 18మందిని శాసనమండలికి పంపించామన్నారు.తమ ప్రభుత్వం ప్రజలకు మంచిచేస్తుంటే ఓర్వలేక పోతున్నారన్నారు. పనిగట్టుకుని విషం కుక్కుతున్నారన్నారు. వారి పన్నాగాలను ప్రజలు గమనిస్తునే ఉన్నారన్నారు.ఈ సభ వేదికపై ఉండగానే కోర్టు నుంచి ఒక శుభవార్త వచ్చిందన్నారు.మచిలీపట్టణం పోర్టు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించిందన్నారు.ముఖ్యమం త్రి జగన్ ఈ విషయం చెబుతుండగా ఆయనకు మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య స్వీట్ తిన్పించారు.పెడన నియోజకవర్గానికి సంబంధించి అన్ని రకాల అభివృద్ధి పనులకు రూ.102కోట్లు నిధులు కేటాయించాలని కోరారన్నారు.ఆ నిధులన్నింటిని విడుదల చేస్తామని ప్రకటించారు. మంచి జరుగుతుంటే జీర్ణించుకోలేని స్థితిలోతన వ్యతిరేక కుట్రదారులు ఉన్నారన్నారు. కోట్ల మందికి మంచి చేయడానికి దేవుడు తనకు ఈ ముఖ్యమంత్రి పదవిని ఇచ్చాడనుకుంటే, అప్పుడు ఆ నమ్మకాన్ని ప్రజలపై పెట్టుకుని పాలన చేస్తారన్నారు.తాను ఇవ్వాళ చేస్తున్నది అదేనన్నారు,దేవుడు తన ఇచ్చిన పదవిని ఆయనపై నమ్మకం పెట్టుకుని మంచి చేయడానికి ఉపయోగిస్తునా న్ననన్నారు.గతంలో రాష్ట్ర ప్రభుత్వ వార్షిక అప్పుశాతం పెరుగుదల 19శాతం ఉంటే,తమ ప్రభుత్వ హయంలో 15శాతం మాత్రమే ఉందన్నారు.వివిధ పథకాల రూపేణ అన్ని వర్గాల ప్రజలకు పేదరికం అర్హత గత మూడేళ్ళలో రూ.1.65లక్షల కోట్లు ఆర్థిక చేయూతను అందించామన్నారు.దేవుడి దయతోను, ప్రజల దీవెనలతోనే తాము మంచి పనులు చేయగలుగుతున్నామనా న్నరు.గృహ నిర్మాణశాఖా మంత్రి జోగి రమేష్, పర్యాటకశాఖా మంత్రి ఆర్కే రోజా,పరిశ్రమలశాఖా మంత్రి గుడివాడ అమర్నాద్,మాజీ మంత్రులు పేర్ని వెంకట్రామయ్య(నాని),కొడాలి వెంకటేశ్వరరావు(నాని), ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను,పామర్రు ఎంఎల్ఎ కైలే అనిల్‌కుమార్,ఎంఎల్‌సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసిన 2020 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారులు

# ధర్మపోరాటం

≫ దాడికి దిగుతున్నారని ఇది కుప్పం చరిత్రలో చీకటి రోజు అని పేర్కొన్నారు. కుప్పంలో ఇంత జరిగినా ఎస్పీ ఎక్కడున్నారని ప్రశ్నించారు. పోలీసులు చట్టాన్ని కాపాడాలన్నారు. సిఎం జగన్‌రెడ్డి పోలీసులను కీలుబొమ్మలు చేసి ఆడిస్తున్నారన్నారు. పోలీసులతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. కోర్టులంటే లెక్కలేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఉందా అని ప్రశ్నించారు. తన పాలనలో శాంతిభద్రతలకు ప్రాధాన్యత ఇచ్చానన్నారు. మగవారు సైతం నడిరోడ్డుపై నడిచే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. పోలీసులు తమ ఆత్మసాక్షిని అడగాలన్నారు. సిఎం జగన్‌రెడ్డి ప్రతిపక్షం లేకుండా చేయాలని చూస్తున్నారని జగన్‌రెడ్డికి సిగ్గుందా అని విమర్శించారు. రాష్ట్రమంతా తిరుగుబాటు వస్తుందన్నారు. వైఎస్సార్సీ కంటే బ్రిటీష్‌వారే నయమని పేర్కొన్నారు. తాను 24 క్లైమోర్‌మైన్లకే భయపడలేదన్నారు. తమ మంచి తనాన్ని వైఎస్సార్సీ నేతలు అలుసుగా చూడొద్దని టిడిపి కార్యకర్తలను ఎవరైనా కొడితే నేరుగా వాళ్లింటికే వెళ్తానని పేర్కొన్నారు. వైఎస్సార్సీ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మాజీ గంగమ్మ గుడి ఛైర్మన్ పార్థసారథి వద్ద 30లక్షలు తీసుకుని మరో వ్యక్తి 40లక్షలు ఇస్తే అతనికి పదవి ఇచ్చారని దీంతో పార్థసారథి రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. అనంతరం అతని కుటుంబానికి పెద్దిరెడ్డి, ఎమ్మెల్సీలు ఐదైదు లక్షలు ఇస్తారా అని ప్రశ్నించారు. ఈ సంఘటనపై తాను ప్రైవేట్ కేసు వేస్తానని పోలీసులు కూడా విచారించాలన్నారు. వైఎస్సార్సీవి చిల్లర రాజకీయాలు అని విమర్శించారు. తనకు ప్రజలే బలమని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేతలు గోపీనాథ్, గాజుల ఖాదర్‌బాషా, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ తదితర నేతలు పాల్గొన్నారు.

# భారత్ అభివృద్ధి

≫ యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన వంటి కార్మికులకు భద్రత కల్పించిన ప్రభుత్వ వివిధ ప్రయత్నాలను ప్రధాని పునరుద్ఘాటించారు. ఈ పథకాలు వారి కష్టానికి, సహకారానికి గుర్తింపునిచ్చాయని తెలిపారు. దేశ అభివృద్ధిలో కార్మికుల శ్రమ, భాగస్వామ్యం ఎనలేనిదని కొనియాడారు. 29 కార్మిక చట్టాలు నాలుగు సాధారణ లేబర్ కోడ్‌లుగా మార్పు చెందాయని, ఇది కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఆరోగ్య భద్రత ద్వారా సాధికారతను నిర్ధారిస్తుందన్నారు. మారుతున్న పరిస్థితులను అనుగుణంగా మనమంతా మారాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. త్వరిత గతిన నిర్ణయాలు తీసుకుని వాటిని వేగంగా అమలు చేయడం ద్వారా నాలుగో పారిశ్రామిక విప్లవాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఈ రంగంలో సరైన విధానాలు, ప్రయత్నాలు భారత దేశాన్ని ప్రపంచ నాయకత్వం వహించడానికి సహాయపడతాయన్నారు. దేశ కార్మిక మంత్రిత్వ శాఖ 2047 సంవత్సరానికి సంబంధించిన దూరదృష్టి ప్రణాళికను అమృత్ కాల్ సమయంలో సిద్ధం చేస్తోందన్నారు. భారత దేశ జనబలాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ 21వ శతాబ్దంలో దేశం విజయం దానిని ఎంత మేరకు సద్వినియోగం చేసుకుంటుందనే దానిపై ఆధారపడి ఉంటుందన్నారు. అత్యున్నత–నాణ్యత కలిగిన నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని సృష్టించడం ద్వారా మనం ప్రపంచ అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చునన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలతో భారత దేశం వలస, చలనశీలర, భాగస్వామ్యాలపై ఒప్పందాలు కుదుర్చుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. కార్మికుల సంక్షేమ కోసం పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మరింత సమన్వయాన్ని సృష్టించేందుకు ఈ జాతీయ సదస్సు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

# ఉపరాష్ట్రపతిని కలిసిన ఎంపీ విజయసాయిరెడ్డి

## 193.31 కోట్లు వైఎస్సార్ నేతన్న నేస్తం నిధులు విడుదల

**విశాఖపట్నం, ఆగస్టు 25, ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్సీ పార్లమెంటరీ నాయకుడు వి.విజయసాయిరెడ్డి గురువారం ఢిల్లీలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఉపరాష్ట్రపతి నివాస్‌లో కలిసినట్టు తన ట్విట్టర్‌లో పేర్కొన్నారు. వరుసగా నాలుగో ఏడాది నేతన్న కుటుంబాలకు వైఎస్సార్ నేతన్న నేస్తం పథకాన్ని జగన్ ప్రభుత్వం అమలుచేస్తోందని ఆయన తెలిపారు. అర్హులైన సొంత మగ్గం కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి ఏడాదికి 24వేల వంతున ఆర్థికసాయాన్ని అందజేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 80,546 మంది నేతన్నలకు నాలుగవ విడత 193.31 కోట్ల రూపాయలను సీఎం జగన్ గురువారం నేరుగా లబ్ధిదార్ల ఖాతాల్లో జమ చేశారన్నారు.

# సిఎం జగన్ కలిసిన అంతర్జాతీయ క్రీడాకారులు



**విజయవాడ.ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** భారత్ స్టార్ షట్లర్.కామన్‌వెల్త్ క్రీడల్లో బంగారు పతక విజేత పీవీ సింధు.అంతర్జాతీయ విజేత పీవీ సింధు,అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి రజనీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి జగన్ వ్యక్తిగత కార్యాలయంలో ఆయనను సింధు కలుసుకున్నారు. బర్మింగ్‌హామ్‌లో జరిగిన కామన్‌వెల్త్ గేమ్స్-2022లో తాను గెలిచిన బంగారు పతకాన్ని సీఎం జగన్‌కు పీవీ సింధు చూపించారు.ఆమెను సీఎం అభినందించారు.మరిన్ని అంతరా ్జతీయ క్రీడా పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు.అంతర్జాతీయ స్థాయిలో హాకీలో ప్రతిభ కన్పర్చిన రజనీ తాను సాధించిన ఘనతలను సీఎం జగన్‌కు వివరించారు. ఆమెను సీఎం జగన్ అభినందించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో క్రీడలు,పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి ఆర్కే రోజా,శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఉన్నారు.

# రాయదుర్గం నుంచి ప్రారంభం

≫ తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. దేశంలో ప్రజలను కులాలు, మతాలుగా విభజిస్తూ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు బిజెపి యత్నిస్తోందని, బడా పారిశ్రామిక వేత్తలకు దేశాన్ని అమ్మివేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. బిజెపి చేస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను నిరసిస్తూ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ నేతృత్వంలో భారత్‌జోడో పాదయాత్రను నిర్వహిస్తోందని కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా మద్యం మాఫియా, విచ్చిన్నకర శక్తులకు వంతపాడుతోందని ఆయన విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు కడుతున్నారని, ప్రభుత్వ చర్యలను, ప్రభుత్వ తప్పులను ఎదుర్కొనేందుకు సిద్దంగాఉండాలని ఆయన కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్రమోదీ, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నదమ్ముల వలే వ్యవహ రిస్తున్నారని, ఇద్దరూ అప్పులఊబిలోకి దేశాన్నిరాష్ట్రాన్ని తీసుకుపోతున్నారని ఆయన విమర్శించారు. బిజెపి, వైఎస్సార్సీ పార్టీలు రాష్ట్రానికి, దేశానికి రాహువు, కేతువుల్లా దాపురించా యని, బిజెపి 8 ఏళ్ల పాలనలో దేశం అప్పుల ఊబిలోకి కూరుకుపోయిందని ఏఐసిసి కార్యనిర్వహక అధ్యక్షులు తులిసిరెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వ ఆస్తులను అమిత్‌షా, ప్రధాని మోదీ అమ్ముతుండగా పారిశ్రామిక వేత్తలు అంబాని, అదానీలు కొనుగోలు చేస్తున్నారని దేశాన్ని ముక్కలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు.

# డాక్టర్ ఉమాశంకర్

≫ సమాచారం. ఈ నేపథ్యంలో అతని సెల్ ఫోన్ సంభాషణలపై నిఘా పెట్టినట్లు వినికిడి. అలాగే వైద్యశాల వద్ద పోలీసులు సాధారణ దుస్తుల్లో నిఘాలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. వాస్తవంగా ఏలూరు పోలీసులు హాస్పటల్ వద్దకు వచ్చిన సమయంలో అతను లోపల ఉన్నాడు. పోలీసులు వచ్చినట్లు తెలియడంతో అతను క్షణకాలంలో అదృశ్యమైనట్లు తెలిసింది. గురువారం కూడా పోలీసులు హాస్పటల్ వద్ద కాపుకాసి ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై ఈస్ట్ డీఎస్పీ సీతారామయ్యను ప్రభాతవార్త వివరణ కోరగా... హాస్పటల్ వద్దకు ఏలూరు నుంచి పోలీసులు వచ్చిన మాట వాస్తవమే అన్నారు. గుంటూరు కొత్తపేట స్టేషన్ పరిధి కావడంతో మమ్మల్ని సాయం కోరడంతో సిబ్బందిని పంపించామన్నారు. కేసు మా పరిధిలో లేక పోవడంతో వివరాలు తనకేమి తెలియవని ఆయన వివరించారు.

# కేంద్ర ఆర్థికశాఖతో చర్చలు సానుకూలం

**విజయవాడ.ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఆర్థిక సమస్యల పరిష్కారంపై కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి సోమనాధనన్‌తో ఏపీ ప్రతినిధుల బృందం గురువారం సాయంత్రం నిర్వహించిన చర్చలు సానుకూల వాతావరణంలో ముగిసాయి. సిఎం జగన్ ఇటీవల ప్రధాని నరేం ద్రమోడీని కలుసుకున్నారు. విభజన హామీలు, రాష్ట్రానికి రావాల్సిన నిధులు,పోలవరం ప్రాజెక్ట్‌కు సవరించిన అంచనాలకు అను గుణంగా నిధులు కేటాయింపు, ప్రత్యేక హోదా అంశాలు ప్రసావించారు.దీని మీద ప్రధాని నరేంద్రమోడీ ఏపీ విభజన చట్టం వాగ్దానాల అమలు,రాష్ట్ర ఆర్థిక సమస్యలు పరిష్కారంపై కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి సోమనాధన్‌ను ఆధ్వర్యంలోని బృందానికి బాధ్యతలు అప్పగించారు.ఈ బృందంతో ఏపీ ప్రతినిధి బృందం నేడు చర్చలు సాయంత్రం మూడు గంటల నుంచి ఇంచుమించి సాయం త్రం ఏడుగంటల వరకు జరిగాయి.ఏపీ తరపున ఎంపీ విజయసాయిరెడ్డి,ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి,ఆర్థికశాఖ అధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు.బేటీ అనంతర విజయసాయిరెడ్డి,బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిడ మీడియాతో మాట్లాడుతూ బేట తమ ప్రతిపాదనలపై కేంద్ర ఆర్థికశాఖ చాలా సానుకూలరీతిలో స్పందించిందన్నారు.

## వారం - వర్జ్యం

**26-8-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె మఖ

చతుర్దశి ఉ.11-11; ఆశ్లేష సా.6-39

వర్జ్యం ఉ.6-22 ల 8-07

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** అన్ని వ్యవహారాల్లో మీదే పైచేయిగా ఉంటుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. వాక్చాతుర్యంతో పనులు పూర్తి.

**కర్కాటకం:** ప్రముఖులతో పరిచయం. తీర్థ యాత్రలు చేస్తారు. గృహ యోగం.

**సింహం:** స్త్రీలకు బాగుంటుంది. రోజంతా ఉత్సాహంగా గడుస్తుంది.చర్చలు వాయిదా.

**కన్య:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి కళాకారులకు ఆర్థిక ప్రోత్సాహం.

**తుల:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. కుటుంబంలో మనస్పర్థలు.

**వృశ్చికం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం.

**ధనుస్సు:** అకారణంగా మనోవేదనకు లోనవుతారు. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. చిరు వ్యాపారులకు బ్యాంకు రుణాలు మంజూరు.

**కుంభం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. విద్యార్థులకు శుభ యోగం.

**మీనం:** స్త్రీలు స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఉద్యోగులకు పనిఒత్తిడి పెరుగుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:25/08/22

DAY - SINGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 857106
2nd Prize Rs.7000/- 21333
3rd Prize Rs.3500/-
15037 20400 27228 27360 28326
43327 43517 45324 51830 61140
4th Prize Rs.200/-
0377 2970 3288 3896 4551 6811 7550
8033 8287 9900
5th Prize Rs.100/-
1020 1190 1353 1678 2231 3864 4476
7901 8542 9636
6th Prize Rs.50/-
0068 1314 2769 4550 6428 7435 8938
0099 1425 2774 4556 6446 7501 9089
0187 1469 2803 4714 6579 7572 9224
0299 1492 2860 4857 6635 7598 9327
0392 2069 2866 4916 6698 7806 9524
0393 2150 2908 5189 6863 7871 9597
0411 2174 2942 5198 6870 7991 9690
0563 2320 3180 5389 6900 7993 9713
0569 2433 3406 5435 6907 8229 9716
0707 2448 3709 5710 7015 8332 9784
0786 2490 3870 5904 7108 8528
1019 2573 4067 5953 7112 8634
1031 2592 4095 6003 7202 8689
1088 2628 4132 6030 7222 8714
1231 2768 4348 6423 7276 8822

DAY - KUIL SERIES Dr No:149
1st Prize Rs.100000/- 551789
2nd Prize Rs.7000/- 33210
3rd Prize Rs.3500/-
01136 07014 14953 25165 32271
38912 58144 71031 93096 98433
4th Prize Rs.200/-
0149 1600 4935 5567 6543 6746 6785
7405 9803 9967
5th Prize Rs.100/-
2040 3406 4651 5388 5512 6568 7224
7695 8713 9047
6th Prize Rs.50/-
0016 0831 2386 3360 4851 7240 8885
0137 0951 2396 3494 5010 7311 8938
0222 0983 2525 3585 5144 7489 8960
0272 1157 2551 3637 5234 7507 8988
0451 1216 2553 3651 5336 7573 9066
0464 1261 2692 3835 5783 7578 9102
0546 1287 2832 3852 5940 7705 9234
0554 1607 2900 3854 6044 7851 9565
0594 1666 2904 3935 6122 8003 9719
0621 1750 3007 4171 6137 8192 9825
0662 2085 3019 4387 6143 8275
0668 2204 3070 4506 6188 8412
0689 2207 3227 4623 6862 8467
0755 2313 3266 4743 6914 8613
0787 2356 3317 4843 6957 8818

### ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:25/08/22

DAY - ROSA SERIES Dr No:149
1st Prize Rs.100000/- 789935
2nd Prize Rs.7000/- 88402
3rd Prize Rs.3500/-
09404 13296 22571 28153 31537
36097 41240 45496 74142 78999
4th Prize Rs.200/-
0103 2608 4489 5334 5590 7019 8054
8172 8635 9349
5th Prize Rs.100/-
0595 0700 4340 5908 6345 6408 8211
8299 9193 9820
6th Prize Rs.50/-
0102 1690 3284 4680 5607 6940 8482
0229 1790 3374 4795 5637 6996 8548
0272 1798 3502 4855 5724 7127 8733
0346 1922 3762 4891 5766 7129 8743
0580 2297 3858 4902 5777 7139 8988
0800 2470 3899 4909 5868 7168 9049
0957 2477 4043 4992 5897 7303 9571
0981 2549 4097 5009 5927 7312 9573
1057 2656 4236 5020 6104 7375 9842
1171 2778 4237 5028 6137 7624 9980
1216 2830 4326 5121 6198 7761
1383 2934 4411 5345 6610 7859
1438 3066 4534 5350 6611 7945
1542 3197 4536 5450 6668 8087
1579 3225 4632 5559 6684 8279

DAY - DEER SERIES Dr No:149
1st Prize Rs.100000/- 369371
2nd Prize Rs.7000/- 35485
3rd Prize Rs.3500/-
01389 08294 22254 26011 31684
40413 42471 51793 81115 97436
4th Prize Rs.200/-
0275 0498 2193 4105 6047 6065 7879
8109 8763 9064
5th Prize Rs.100/-
0308 0826 3995 4911 5498 5994 6148
7249 7896 9938
6th Prize Rs.50/-
0017 1030 2783 4394 5729 7373 8226
0053 1116 3024 4498 5804 7425 8227
0095 1187 3029 4522 6004 7452 8830
0144 1438 3059 4570 6067 7499 9187
0157 1549 3082 4841 6186 7567 9269
0172 1581 3096 4876 6295 7643 9289
0214 1600 3439 4898 6329 7722 9368
0312 1720 3456 4949 6368 7749 9650
0315 1849 3524 4982 6432 7751 9889
0531 1876 3603 4997 6990 7858 9890
0598 1899 3712 5127 6998 7894
0661 2369 3719 5263 7066 7902
0888 2382 3955 5322 7130 7936
0957 2393 4140 5598 7191 8010
0970 2519 4361 5600 7276 8073

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:25/08/22

DAY - THANGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 435763
2nd Prize Rs.7000/- 60818
3rd Prize Rs.3500/-
07026 22887 24554 32394 32627
43394 65544 76021 83119 96767
4th Prize Rs.200/-
0167 0357 0781 1368 1699 4569 4766
6272 6853 9302
5th Prize Rs.100/-
1273 4021 5375 6184 6579 7802 8006
9155 9500 9603
6th Prize Rs.50/-
0398 1833 3202 4618 5899 7355 8857
0504 1844 3271 4683 5969 7445 9001
0664 1918 3416 4722 5996 7467 9087
0732 2014 3456 4774 6053 7782 9093
0840 2041 3800 4846 6066 8093 9232
1008 2226 3816 4876 6074 8187 9335
1139 2330 3898 4974 6130 8362 9406
1188 2334 3917 5140 6327 8380 9663
1196 2552 3924 5256 6330 8479 9704
1335 2601 4066 5361 6372 8496 9898
1353 2652 4267 5519 6408 8550
1393 2664 4274 5538 6473 8644
1489 2950 4362 5658 6803 8650
1589 3093 4565 5748 7156 8811
1725 3181 4581 5863 7208 8840

DAY - VAIRAM SERIES Dr No:8
1st Prize Rs.50000/- 349852
2nd Prize Rs.7000/- 10089
3rd Prize Rs.3500/-
20489 32554 37716 40847 50582
50756 58480 76329 83458 89360
4th Prize Rs.200/-
2476 4338 4573 4785 5655 6026 7887
8238 9186 9245
5th Prize Rs.100/-
0891 2919 3422 3995 4780 4795 7079
7856 7983 9534
6th Prize Rs.50/-
0083 1471 2820 4852 6087 6881 8346
0096 1472 2936 4954 6117 6923 8556
0143 1505 3122 4988 6231 6955 8632
0172 1523 3142 5000 6234 6961 8837
0243 1604 3190 5030 6262 7128 9069
0246 1620 3248 5161 6336 7131 9175
0300 1841 3283 5182 6465 7655 9458
0572 1842 3814 5186 6485 7682 9844
0637 2080 3920 5421 6503 7802 9942
0645 2154 3961 5485 6542 7943 9959
0752 2292 4041 5666 6548 8033
1058 2369 4056 5929 6640 8042
1149 2454 4254 5931 6826 8059
1409 2659 4648 5951 6851 8305
1415 2748 4652 6068 6854 8320

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:25/08/22

DAY - NALLANERAM SERIES Dr No:149
1st Prize Rs.50000/- 271298
2nd Prize Rs.7000/- 37457
3rd Prize Rs.3500/-
04144 07386 08096 08747 14003
26106 30716 40783 60935 79039
4th Prize Rs.200/-
0283 1875 3905 4073 4375 4756 5656
6403 8870 9207
5th Prize Rs.100/-
0684 1048 3480 3852 4736 5502 5709
6150 6887 9497
6th Prize Rs.50/-
0093 1971 3043 5469 6556 7704 8833
0225 1986 3085 5603 6647 7828 8994
0270 2110 3167 5674 6708 7942 9262
0639 2220 3184 5756 6749 7963 9273
0772 2268 3711 5901 6753 8022 9299
0851 2332 3827 5932 7042 8089 9443
0892 2381 3960 5953 7152 8106 9544
0983 2391 4331 6030 7169 8171 9795
1155 2479 4340 6033 7198 8355 9810
1182 2547 4439 6146 7278 8398 9957
1198 2597 4856 6173 7309 8478
1781 2728 4911 6428 7366 8513
1782 2746 5166 6442 7407 8516
1897 2752 5211 6455 7431 8536
1904 2866 5341 6501 7625 8710

DAY - MANI SERIES Dr No:8
1st Prize Rs.50000/- 489634
2nd Prize Rs.7000/- 40709
3rd Prize Rs.3500/-
11128 12196 33910 37654 49252
65227 66993 70486 86638 87110
4th Prize Rs.200/-
0198 1784 2830 4418 5146 5975 6231
7431 8034 8667
5th Prize Rs.100/-
0942 1365 2611 3301 3984 4005 4072
5800 8070 9507
6th Prize Rs.50/-
0037 1410 2938 4389 6393 7767 9304
0099 1549 3047 4499 6435 7803 9317
0303 1574 3087 4694 6538 8068 9359
0309 1718 3095 4810 6602 8116 9419
0356 1864 3272 5338 6646 8211 9481
0407 1882 3408 5362 6672 8336 9552
0526 2138 3476 5497 6678 8398 9567
0528 2259 3729 5672 6729 8694 9613
0667 2404 3783 5833 6757 8709 9703
0713 2475 3844 5872 6847 8892 9981
0743 2710 3992 5888 7117 8917
0915 2719 4058 6097 7184 8943
0997 2795 4104 6134 7272 9155
1149 2805 4156 6208 7738 9195
1242 2831 4345 6318 7747 9302

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:25/08/22

DAY - KUMARAN SERIES Dr No:149
1st Prize Rs.50000/- 823629
2nd Prize Rs.7000/- 74994
3rd Prize Rs.3500/-
06227 18902 36159 45558 46665
55511 63843 82838 84041 88374
4th Prize Rs.200/-
0132 0891 3878 4333 4596 6866 7606
8299 8398 9396
5th Prize Rs.100/-
0937 1366 1626 1911 4035 4589 7404
8376 9976 9980
6th Prize Rs.50/-
0117 1964 3663 4811 6096 7467 9353
0252 1976 3704 5185 6177 7871 9449
0269 2140 3750 5316 6208 7918 9470
0559 2394 3772 5410 6376 8279 9804
0724 2444 4007 5424 6403 8352 9811
0736 2498 4038 5429 6536 8424 9847
0833 2778 4123 5593 6776 8469 9854
0838 2782 4298 5643 7030 8555 9866
0841 3008 4349 5663 7067 8641 9891
0876 3150 4479 5690 7084 8714 9974
1146 3258 4628 5693 7130 8779
1432 3412 4676 5768 7269 8895
1478 3430 4755 5893 7351 8989
1859 3570 4766 5983 7365 9057
1943 3659 4772 6019 7440 9179

DAY - VISHNU SERIES Dr No:149
1st Prize Rs.50000/- 657511
2nd Prize Rs.7000/- 37848
3rd Prize Rs.3500/-
04082 12801 12901 32539 36285
40119 45071 63665 75844 95387
4th Prize Rs.200/-
2507 2602 2683 2950 3411 4365 5301
5367 6420 7735
5th Prize Rs.100/-
1412 3002 4988 5681 7552 7923 8103
8939 8986 9764
6th Prize Rs.50/-
0090 1603 2632 3812 5737 7754 9092
0151 1644 2704 3861 6007 7900 9123
0498 1863 2776 3945 6023 8082 9274
0543 1949 2830 4010 6069 8168 9324
0645 2035 3019 4106 6473 8169 9340
0699 2065 3168 4166 6474 8369 9447
0703 2131 3311 4278 6483 8406 9580
0724 2169 3398 4402 6485 8467 9683
0797 2202 3408 4725 6495 8499 9690
0899 2228 3454 4920 6547 8542 9974
1010 2298 3482 4933 6790 8815
1123 2314 3490 5080 6907 8856
1189 2497 3610 5083 7177 8933
1527 2509 3637 5319 7497 8956
1591 2605 3750 5409 7635 9039

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:25/08/22

SWARNALAXMI SERIES Dr No:149
1st Prize Rs.50000/- 742200
2nd Prize Rs.7000/- 86268
3rd Prize Rs.3500/-
18909 29227 31495 42514 53147
53505 64403 75413 86813 97980
4th Prize Rs.200/-
1310 2303 2942 3114 3670 3807 3939
5227 5748 9052
5th Prize Rs.100/-
0458 0970 2897 3431 5564 7636 7701
7868 8037 9813
6th Prize Rs.50/-
0164 1853 2962 4736 6519 8098 9350
0222 1868 3288 4747 6537 8122 9382
0291 1990 3402 4869 6675 8144 9409
0354 1997 3466 5028 6767 8348 9592
0540 2007 3496 5174 6779 8385 9598
0669 2021 3846 5251 6780 8428 9612
0679 2126 3865 5270 6880 8433 9627
0949 2131 4172 5482 6906 8691 9754
1137 2132 4190 5609 6909 8772 9790
1138 2409 4216 5657 7063 8779 9947
1190 2484 4229 5798 7123 8935
1313 2510 4498 5874 7194 9023
1334 2744 4574 5902 7230 9101
1703 2805 4588 6329 7476 9225
1806 2812 4605 6459 7681 9258

DAY - LION SERIES Dr No:8
1st Prize Rs.50000/- 574418
2nd Prize Rs.7000/- 96980
3rd Prize Rs.3500/-
17688 28559 39306 41475 52823
63621 74887 85380 85874 96612
4th Prize Rs.200/-
2440 3102 3709 4136 4605 5054 7127
8618 9231 9467
5th Prize Rs.100/-
1516 2644 2974 4110 4562 6416 6494
7008 8776 9667
6th Prize Rs.50/-
0073 1790 3643 4621 5806 7335 8514
0313 2145 3736 4716 5859 7339 8537
0327 2153 3823 4800 6076 7371 8564
0481 2467 3903 4894 6124 7381 8700
0487 2487 3986 4968 6238 7441 8728
0623 2543 3989 5088 6261 7518 8785
0634 2761 4087 5119 6314 7521 8804
0698 2957 4129 5196 6482 7527 9339
0721 3060 4183 5230 6745 7541 9479
0763 3088 4235 5360 6835 7741 9480
0844 3142 4262 5372 6878 8300
0893 3321 4305 5454 6923 8356
0921 3491 4322 5631 6951 8476
1457 3579 4467 5673 6989 8488
1769 3629 4614 5782 7062 8494

26-08Pg3exHMNWJQET:Layout 1 26/08/22 10:25 PM Page 1



# మళ్లీ మొదటికొచ్చిన వివాదం

## అక్సోరా పరిశ్రమ లారీల నిలిపివేత

## పోలీసుల సాయంతో లారీల విడుదల

## గ్రామస్తుల గోడు పట్టించుకునేదెవరు?




రౌతుసూరమాల సమీపంలో ఉన్న అక్సోరా పరిశ్రమ ఇదే

**శ్రీకాళహస్తితొట్టంబేడు, ఆగస్టు 25 ప్రభాతవార్త:** తొట్టంబేడు మండలంపరిశ్రమల కేంద్రంగా మారింది. అయితే కొన్ని పరిశ్రమలు మానవ మనుగడకే కాకుండా పశువులకు కూడా ప్రకృతికి కూడా హానిచేసే విధంగా ఏర్పాటుచేయడం శోచనీయం. రౌతుసూరమాల గ్రామం సమీపంలోని శాస్త్రి గిరిజన కాలనీ ముందు వెలసిన అక్సోరా పరిశ్రమను రౌతుసూరమాల సర్వేనంబర్ 151లో 1,2,3,4లోసుమారు 18.04 ఎకరాల్లో ఏర్పాటు చేశారు. అయితే ఈ గ్రామస్తులగోడు పట్టించుకునే నాధుడు కరువయ్యారు. పరిశ్రమలు వస్తే ఎంతో మందికి ఉపాధి కలుగుతుందని సంబరపడిన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతకు కేవలం నిరుత్సాహాన్ని మాత్రమే మిగిల్చారు. ఈపరిశ్రమలో బ్యాటరీలనుంచి వచ్చే రసాయినాలను విడిగా తీసి తిరిగి మళ్ళీ రూపొందించి ఈవ్యర్థాలను లారీలో తరలించి ఖాళీ ఉన్న ప్రదేశాల్లో పడేస్తున్నారు. ఈనేపథ్యంలో గతంలో ఈ వ్యర్థాలలో పాడి పశువులు, గొర్రెలు ఉండడంతో వాటికి చెప్పరాని వ్యాధులు అంటుకుని మృతిచెందిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. అయినా కంపెనీ యాజమాన్యం ఒక్కరికీ కూడా ఒక్కపైసా కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని గ్రామస్తులు ఆరోపించారు. పది రోజుల క్రితం రాత్రి మూడు లారీలు వ్యర్థాలను తీసుకెళ్ళడం గమనించిన గ్రామస్తులు లారీలను అడ్డుకుని సచివాలయానికి తరలించారు.

అయితే ఈ లారీను పరిశ్రమ యాజమాన్యం పోలీసుల సహకారంతో విడిపించి తీసుకెళ్లారు. లారీలను అడ్డుకునే అధికారం సచివాలయ అధికారులకు లేదంటూ పోలీసులు చెప్పినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ కాలుష్యాన్ని వెదజల్లి, ప్రజలు, మూగ జీవాల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆక్సోరా పరిశ్రమను వెంటనే మూసివేయాలని పేర్కొన్నారు. ఈపరిశ్రమ నుంచి వచ్చే పొగ వల్ల చిన్నారులకు జ్వరాలు, తలనొప్పి వస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఈకాలనీలోసుమారు 60కుపైగా కుటుంబాలుతో పాటు అంగన్‌వాడీ పాఠశాల, మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ఉంది. పరిశ్రమ నిర్మిస్తే ఇక్కడి కాలనీ వాసులకు గ్రామ సమీపంలో ఉన్న ప్రాంతంలో పక్కాఇండ్లు నిర్మించి ఇస్తామన్న హామీని సైతం యాజామన్యం మరచినట్లు ఆవేదన వ్యక్తంచేశారు. ఈపరిశ్రమపై గత ఏడాది సెప్టెంబర్ 28వ తేదీన కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తనిఖీలు చేశారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి చెంచయ్య, సిబ్బందితో అక్కడకు చేరుకుని పరిశ్రమ యాజమాన్యానికి నోటీసులు జారీచేశారు. అక్సోరా పరిశ్రమను మూసివేయాలని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తోందని కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు తాము సచివాలయం ద్వారా పిర్యాదుచేశామని రౌతుసూరమాల గ్రామానికి కార్యదర్శి పేర్కొన్నారు.



# రామనామంతోనే సకలశుభాలు

## భక్తిభావంతో సాగిన బాలకాండ అఖండపారాయణం

**తిరుమల,ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** యావత్ ప్రపంచం రాముని ఆశ్రయించి, రామనామం పలికితే సకలశుభాలు సిద్ధిస్తాయని పండితులు వివరించారు. ప్రపంచంలోని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఏడుకొండల వేంకటేశ్వరుని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై గురువారం ఉదయం 7గంటల నుంచి 9వరకు జరిగిన బాలకాండ అఖండపారాయణం భక్తజన రంజకంగా సాగింది. బాలకాండలోని 50వ సర్గ నుంచి 55సర్గల వరకు ఉన్న 153శ్లోకాలను వేదపండితుల అఖండపారాయణంతో తిరుమలగిరులు మార్మోగాయి. మనపూర్వీకులు మనకు అందించిన దివ్యశక్తి మంత్రోచ్చరణ అని,దీంతో సమస్తరోగాలను నయం చేయవచ్చని పండితులు తెలిపారు. కొన్ని వందల సంవత్సరాలుగా మానవులు రామాయణం విన్న, పారాయణం చేయడంవల్లబాధలు తొలగి సుఖసంతోషాలతో ఉన్నట్లు పురాణాల ద్వారా నిరూపితమైందన్నారు. బాలకాండలోని శ్లోకాలను, విషూచికా మహమ్మారి నివారణ మంత్రమును ఎస్వీబిసి ప్రత్యక్ష ప్రసారంలో కోట్లాదిమందిభక్తులు ఒక్కసారి పారాయణం చేస్తే ఫలితం అనంతంగా వుంటుందని పండితులు పేర్కొన్నారు. అఖండ పారాయణంలో ఎస్వీవేదవిశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఎస్వీ ఉన్నత వేదఅధ్యయన సంస్థకు చెందిన వేదపారాయణదారులు, పండితులు,భక్తులు పాల్గొన్నారు.

# లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూముల బదలాయింపును ఆపాలి: సిపిఎం రాష్ట్ర కమిటీ

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరుతో రైతుల నుంచి సేకరించిన రూ.వేల కోట్లు విలువైన 8,8411 ఎకరాల భూమిని కారుచవకగా ఎర్తిన్ ప్రాజెక్ట్స్‌కు అప్పగించడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా వ్యతిరేకించింది.ఈ భూముల బదలాయింపులను నిలిపివేయాలని డిమాండ చేసింది.సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసారు.అభివృద్ధి పేరుతో వేల ఎకరాల భూమిని తక్కువ ధరలకు సేకరించిందన్నారు.ఆ భూములను బ్యాంకులో తాకట్టు పెట్టి అప్పులు తీసుకొని దివాళా తీసినట్లు ప్రకటించుకోవడం సహించరాని నేరమని సీపీఎం రాష్ట్ర కమిటీ వా ్యఖ్యానించింది. సెజ్ చట్ట ప్రకారం నిర్దిష్ట పనికి కేటాయించిన భూమిలో రెండు ఏళ్ళలోపు పనులు ప్రారంభించాలన్నది,అలా కాని పక్షంలో కేటాయింపులు రద్దు చేయాలని వున్నందున ఆ భూములను వాటిని కోల్పోయిన రైతులకు ఇవ్వాలని సీపీఎం డిమాండ చేసింది.10లక్షల కోట్లు పెట్టుబడులతో లక్షన్నర ఉద్యోగాలు లక్ష్యంగా ఇందూ ప్రాజెక్ట్ లేపాక్షి నాలెడ్జ్ హబ్ కోసం 2009లో భూములు తీసుకుందని,ఈ భూముల్లో 4,191 ఎకరాల భూములు వివిధ బ్యాంకుల్లో తాకట్టు పెట్టి అప్పులు తీసుకుందని సీపీఎం వివరించింది.ఇందు సంస్థ 2019 నాటికి దివాళా తీసిందన్నారు. అప్పటికి 4,191 ఎకరాలు భూములను వివిధ బ్యాంకుల్లో తాకట్టు పెట్టి అప్పుతీసుకుందని సిపిఎం తెలిపింది.ఈ కంపెనీకి సంబంధించిన దివాళా పరిష్కారాన్ని హైదారాబాద్‌కు చెందిన జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ చేపట్టిందని తెలిపింది. ఎర్తిన్ ప్రాజెక్ట్స్ అనే కంపెనీ నుంచి రూ.500కోట్లును చెల్లించగలమని ఈ ట్రిబ్యునల్ ప్రతిపాదించినట్లు,దీనికి రుణదాతల కమిటీ అంగీకరించినట్లు వార్తలు వస్తున్నాయని సీపీఎం వెల్లడించింది.ఇందులో లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములున్నాయని సీపీఎం వివరించింది.ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ భూములను ఎర్తిన్ కంపెనీకి బదిలీ కాకుండా చర్యలు తీపుకోవాలని సీపీఎం డిమాండ్ చేసింది.

# మద్దతు ధర ఇచ్చి కొనుగోలుచేస్తాం

## మీ పంటలన్నీ కొంటామని రైతులకు ఛైర్మన్ భరోసా

**తిరుమల, ఆగస్టు 25ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకృతి వ్యవసాయంతో గో ఆధారిత పంటలు వ్యవసాయం సాగించే రైతులనుంచి పంటలను గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలుచేస్తామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి భరోసానిచ్చారు. మీ పంటలకు మద్దతు ధర టిటిడి ఇస్తుందన్నారు. తిరుపతిలో రెండు రోజులు పాటు జరిగే ప్రకృతి వ్యవసాయం, గో ఆధారిత రైతులతో మొదలైన సమావేశంలో తొలి రోజు గురువారం గోశాలల నిర్వాహకులు, ప్రకృతి వ్యవసాయ దారుల రైతులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని పలువురు రైతులు పూర్తిగా గోఆధారిత వ్యవసాయంతో, ప్రకృతి సిద్ధంగా పండించిన పంటల ఉత్పత్తులను సదస్సుకు తీసుకువచ్చారు. ఇక్కడ రైతులు ఆకుకూరలు, కూరగాయలను ప్రదర్శన చేపట్టారు. తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం పూడిగ్రామానికి చెందిన రైతు జలగం శ్యామ్ గోఆధారిత వ్యవసాయంతో పండించిన బియ్యం, కొన్ని రకాల కూరగాయాలను పండిస్తున్నానని చెప్పారు. ఖర్చు ఎక్కువవుతోందని, మార్కెటింగ్ ఇబ్బందిగా ఉందని తెలిపారు. టిటిడి అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో నోడల్‌గోశాలల నిర్వాహకులు శశిధర్ (నంద గోకులంగోశాల నెల్లూరు), శ్రీహరిప్రభు (ఇస్కాన్ గోశాల చిన్నగొట్టిగల్లు), హరికృష్ణస్వామి (ముక్తిధామం గోశాల దువ్వూరు, వైఎస్ఆర్ జిల్లా), వెంకటరాఘవులు(ఉంగుటూరు పశ్చిమ గోదావరి జిల్లా)కు ఛైర్మన్ సుబ్బారెడ్డి పంచగవ్య మెడికల్ కిట్ అందించారు.

# పేదలకు అన్నం పెట్టే కేంద్రాన్ని ధ్వంసం చేస్తారా?

## చంద్రబాబును అడ్డుకున్న వారంతా మూల్యంచెల్లించుకుంటారు

## మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌లు

**అనంతపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త బ్యూరో:** పేదలకు అన్నం పెట్టాలనుకున్న అన్నా క్యాంటీన్లను ధ్వంసం చేస్తారా.. వైసీపీ నేతలు కొంచెం కూడా మనుషుల్లా వ్యవహారించడం లేదని మాజీ మంత్రి పరిటాలసునీత, పరిటాల శ్రీరామ్‌లు ఆగ్రహంవ్యక్తం చేశారు. కుప్పంలో చంద్రబాబు పర్యటనను అడుగడుగునా అడ్డుకోవడం అన్నా క్యాంటీన్‌లపై దాడి సంఘటన మీద మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్‌లు అనంతపురంలోని వారి కార్యాలయంలో మాట్లాడుతూ.. వైసీపీ అధిష్టానం డైరెక్షన్‌లో ఇది జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రి 10 ఏళ్లు ప్రతిపక్షనేతగా పని చేసిన వ్యక్తి పర్యటిస్తుంటే పోలీసులు కనీస భద్రతా చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇది కావాలనే చంద్రబాబుకు సొంత నియోజకవర్గంలో భంగం కలిగించాలనే ఇలా చేశారన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఇలానే చేస్తే జగన్ పాదయాత్ర చేసేవారా అని ప్రశ్నించారు. తమ అధినేత కుప్పానికి రాజకీయ పర్యటన కోసం రాలేదని, తన సొంత నియోజకవర్గంలో పేదలకు అన్నం పెట్టాలన్న ఉద్దేశ్యంతో అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించేందుకు వస్తే ఇలా అడ్డుకుంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో పోలీసు ప్రేక్షక పాత్ర వహజంచడమే కాకుండా వైసీపీ నేతలకు సహకరించాలని ఆరోపించారు.

**పోలీసుల ఓవర్ యాక్షన్ :**

కుప్పంలో జరిగిన ఘటనను నిరసిస్తూ రాప్తాడు నియోజకవర్గంలోని పాపంపేటలో టీడీపీ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. కళ్యాణదుర్గం బైపాస్ వద్ద ఆందోళనలు చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. టిడిపి, టీఎన్ఎస్ఎఫ్ నేతలపై సీఐ భాస్కర్‌గౌడ్ బూతులతో విరుచుకుపడ్డారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరుశురామ్‌ను కాలర్ పట్టుకుని ఈడ్చుకెళ్లారు. మీరు నిరసన చేయాలంటే మీ ఇంట్లో చేసుకోండి లేదా డిఎస్పీ అనుమతి తీసుకోవాలంటూ హుకుం జారీ చేశారు.

ఇటు ధర్మవరం నియోజకవర్గంలో పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు బత్తలపల్లి, ముదిగుబ్బలో టీడీపీ నేతలు నిరసనకు దిగారు. కుప్పం ఘటనలో అన్నా క్యాంటీన్‌ను ధ్వంసం చేయాలని చూసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై శుక్రవారం చెన్నేకొత్తపల్లిలో జరిగే నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరంలో జరిగే నిరసనల్లో శ్రీరామ్ పాల్గొననున్నారు.


**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

'e' Procurement Tender Notice No.35/2022-23/SE(W-III)/ EE-V(A)/DB, Dt:24-08-2022

| | | |
|---|---|---|
| Number of works | : | 1 No |
| Value of works | : | Rs.129.65 Lakhs |
| Tender Downloading Date | : | 25-08-2022 |
| Closing Date | : | 09-09-2022 |

Note: Further details at http://www.tender.apeprocurement.gov.in

O/o the EE-VA Cell No.9948882588 SE(Works)-III




## శిధిలమైన ఆలయాలు

# పునర్నిర్మించడం శ్రీవాణి ట్రస్ట్ లక్ష్యం

## టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల, ఆగస్టు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** పురాతన హిందు దేవాయాలు, శిధిలమైపోతున్న దేవాలయాలను పున:నిర్మించడం, ఆధునీకరించడం కోసం శ్రీవాణి ట్రస్ట్‌ను టిటిడి 2019వ సంవత్సరం ఏర్పాటుచేసినట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇప్పటివరకు శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 500 కోట్లరూపాయలకుపైగా విరాళాలు అందాయన్నారు. శ్రీవాణి ట్రస్టు విరాళాల ద్వారా ఆలయాల్లో అవసరమైన మరమ్మతులు, ధూపదీప నైవేద్యాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 3న జరిగే శ్రీవాణి ట్రస్ట్ సమావేశంలో ఆలయాల నిర్మాణంపై విధివిధానాల రూపొందిస్తున్నామన్నారు. శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా సనాతన హైందవ ధర్మవ్యాప్తి, మత మార్పిడులను అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా 1342 ఆలయాలు నిర్మించేందుకు రాష్ట్రదేవాదాయశాఖద్వారా సమరసత సేవా ఫౌండేషన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఇఒ తెలిపారు. సమరసత ఫౌండేషన్‌తో గురువారం సాయంత్రం ఇఒ ధర్మారెడ్డి ఎంఒయు చేసుకున్నారు. సమరసత ఫౌండేషన్ ఛైర్మన్ తాళ్ళూరు విష్ణు, ప్రతినిధి త్రినాథ్, జెఇఒ వీరబ్రహ్మం పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్

# కుంభకోణంలో కీలక నిందితుల అరెస్ట్

విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి: స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో కీలక నిందితులను ఢిల్లీలో సీఐడీ అధికారులు అరెస్ట్ చేసారు. నిందితులను ట్రాన్సిస్ట్ వారెంటుపై విజయవాడ సీఐడీ కోర్టుకు హాజరుపర్చారు. కోర్టు వారికి సెప్టెంబరు 7 వరకు జ్యూడిషియల్ కస్టడీకి కోర్టు ఆదేశించింది,నిందితులు సీఏ విపిన్‌కుమార్ శర్మ, అతని భార్య నీలం శర్మలు ఏపీలో గత ప్రభుత్వ హయంలో జరిగిన సీమెన్స్ కుంభకోణంలో ప్రధాన నిందితులుగా వున్నారు.ఈ కుంభకోణంలో రూ.వేల కోట్లు గల్లంతయినట్లు అభియోగాలున్నాయి.

# కార్మికుల సంక్షేమానికి ప్రధాని పలు పథకాలు

## కేంద్రమంత్రి భూపేందర్‌యాదవ్

**తిరుమల,ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత నిచ్చి, అనేక పథకాలు అమలుచేసి లబ్ధిచేకూరుస్తోందని కేంద్రకార్మికశాఖామంత్రి భూపేందర్ యాదవ్ తెలిపారు. కార్మికుల సంక్షేమంలో భాగంగా తిరుపతిలో జరిగే జాతీయ కార్మిక సదస్సులో పలు అంశాలపై చర్చించి మరింత కీలకనిర్ణయం తీసుకునే దిశగా కృషి జరుగుతుందన్నారు.

తిరుపతి-తిరుచానూరు బైపాస్‌లోని ఓ హోటల్‌లో రెండురోజుల జాతీయ కార్మిక సదస్సులో హాజరవ్వడానికి ముందు గురువారం ఉదయం కుటుంబ సభ్యులతో కలసి తిరుమలకు చేరుకున్న కేంద్రమంత్రి భూపేందర్‌యాదవ్ ఆలయంలోనికి చేరుకున్నారు. వీరికి మహద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికి దర్శనం చేయించారు. వెంకన్నను దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. అనంతరం టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే మనసు ఎంతో ఉల్లాసంగా ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# వామపక్షాల నిరసనలతో తిరుపతిలో ఉద్రిక్తత



## ముందస్తుగా గృహనిర్బంధాలు, అరెస్టులు

**తిరుపతి,ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో తొలిసారిగా జాతీయ కార్మిక సదస్సు గురువారం మొదలైంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా కేంద్రకార్మికశాఖ ఈ సదస్సును నిర్వహించడంతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన కార్మికశాఖ మంత్రులు, సీనియర్ విభాగం ఐఏఎస్ అధికారులు, కార్యదర్శులు, ఇతర అధికారులు భారీగా విచ్చేశారు. రెండురోజుల జాతీయ కార్మికసదస్సు ఆరంభానికి ముందే తిరుపతి నగరం అట్టుడికింది. వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాలు కార్మిక చట్టాల కోడ్‌లను నిరసిస్తూ జాతీయ సదస్సును అడ్డుకునేందుకు సిద్ధమయ్యారు. గురువారం ఉదయం నుంచి తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం ఈ సదస్సును విజయవంతంగా నిర్వహించేందుకు బుధవారం రాత్రి కఠినమైన ఆంక్షలు విధించింది, అయినా వామపక్షాలు ఈ సదస్సును వ్యతిరేకిస్తూ నిరసనకు తీవ్ర ప్రయత్నం చేశారు. ఓ దశలో సిపిఎం మాజీ ఎంపి మధు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్, సిఐటియు రాష్ట్రనాయకుడు కందారపు మురళి, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రనాథ్ సహా కార్యకర్తలను ఎక్కడికక్కడ ముందుగా గృహనిర్బంధాలు, అరెస్టులు చేశారు.

తిరుపతిలోని కృష్ణాపురంఠాణా వద్ద నుంచి కొందరు నేతలు ప్రదర్శనగా సదస్సు జరిగే తిరుచానూరు బైపాస్‌లోని హోటల్ వద్దకు చేరుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయం అందుకున్న పోలీసులు భారీగా మొహరించి ఆందోళనకారులను ఎక్కడికక్కడ అరెస్టుచేసి పోలీసు స్టేషన్‌లకు తరలించారు. ఓ వైపు కార్మికసంఘాల ఆందోళన మరోవైపు భారీగా చేరుకున్న మంత్రులు, ప్రముఖులతో నగరం ఉద్రిక్తతగా మారింది. మాజీ ఎంపి పెనుమల్లి మధు, సిఐటియు రాష్ట్ర నేత గఫూర్, ఏఐటియుసి నేతల ప్రసాద్ ఆధ్వర్యంలో వందమంది కార్యకర్తలను, నాయకులను పోలీసులు అరెస్టు చేసి తరలించారు. పోలీసులకు, నాయకులకు మధ్య పెనుగులాట జరిగింది.

కేంద్రంలోని ప్రధాని మోదీ నిరంకుశ ధోరణి నశించాలని, కార్మికుల హక్కులను కాలరాసేలా ఉన్నటువంటి చట్టాలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను హరిస్తూ చేపట్టిన సదస్సుకు తిరుపతిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆతిధ్యమివ్వడం తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. తిరుపతిలో కార్మికసంఘాల నేతల అరెస్టులను నిరసిస్తూ శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు తిరుపతిజిల్లాకు చెందిన కార్మికసంఘాల నాయకులను నిర్బంధించగా, ప్రతిఘటించిన నేతలను ఎక్కడకక్కడ అరెస్టులతో నగరం అట్టుడికింది. ఈ నిరసనల్లో సిఐటియు,ఏఐటియుసి నాయకులు కందారపు మురళి, సుబ్రమణ్యం, జయచంద్ర, సాయిలక్ష్మి, లక్ష్మి, జయంతి, వేణు,మురళి, బుజ్జి, రవి, వెంకటరత్నం, హరికృష్ణ, విజయకుమార్, గంగాభవానీ తదితరులు అరెస్టుఅయ్యారు.

# తిరుపతిలో ప్రారంభమైన జాతీయ కార్మిక సదస్సు

## వర్చ్యువల్ విధానం ద్వారా ప్రారంభోసన్యాసం చేసిన ప్రధాన మంత్రి

తిరుపతి కలెక్టరేట్, ఆగష్టు 25 ప్రభాతవార్త : భారత దేశ కార్మిక సమస్యల పరిష్కారం దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయాన్ని సాధించే సంకల్పంతో కేంద్ర కార్మిక ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ తిరుపతిలో నిర్వహించ తలపెట్టిన రెండు రోజుల జాతీయ కార్మిక సదస్సు ఘనంగా ప్రారంభమైంది. కార్మిక, ఉపాధి కల్పన, పర్యావరణ, అటవీశాఖాల కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ ఈ సదస్సును లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమ ప్రారంభంలో సదస్సును ఉద్దేశించి అంతర్జాతీయ వేదిక ద్వారా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. కార్మిక, ఉపాధి కల్పన, పర్యావరణం, అటవీశాఖల కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్, కార్మిక, ఉపాధి కల్పన, పెట్రోలియం, సహజ వాయుశాఖల కేంద్ర సహాయ మంత్రి రామేశ్వర్ తేలి అధ్యక్షతన ప్రారంభమైన ఈ సమావేశంలో దేశంలోని 25 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన కార్మిక శాఖా మంత్రులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ పరిధిలోని వివిధ విభాగాలలో ఉన్న ఆధునాతన సాంకేతికతల వివరాలతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ ప్రారంభించారు. కార్మికులకు



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి భూపేందర్ యాదవ్

సార్వత్రిక సామాజిక రక్షణ, అందరికీ మెరుగైన ఉపాధి అవకాశాలే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలద్వారా ప్రస్తుతం అమలులో ఉన్న సామాజిక భద్రతా పథకాల సమన్వయం కోసం ఈ శ్రమ్ పోర్టల్ ఏకీకరణ ఇతివృత్తంతో తొలి సమావేశం జరిగింది.

# గోఆధారిత వ్యవసాయంతో మానవాళికి రక్షణ



## ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి శిక్షణ

## రెండురోజుల సదస్సులో టిటిడి ఛైర్మన్ వైవి

**తిరుమల,ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** రసాయన ఎరువులు,క్రిమిసంహారక మందులనుంచి నేలతల్లిని కాపాడటమే ధ్యేయంగా, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం అడుగులేస్తోందని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా గోఆధారిత వ్యవసాయం ప్రోత్సాహంతో మానవాళిని కాపాడుకునే అవసరం ఉందన్నారు. టిటిడి కూడా గో సంరక్షణ, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోందని ఆయన తెలిపారు. తిరుపతిలోని శ్వేత భవనంలో ప్రకృతి వ్యవసాయ రైతులకు, రాష్ట్రంలోని నోడల్ గోశాలల నిర్వాహకులకు రెండురోజుల అవగాహన, శిక్షణ కార్యక్రమం గురువారం మొదలైంది. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధ్యక్షతన తొలిరోజు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఛైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించడానికి ప్రతి జిల్లాలో పెద్ద ఎత్తున రైతు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయ విభాగాన్ని ఏర్పాటుచేసి ,రైతులను ఈ దిశగా అడుగులేయిస్తున్నారన్నారు. ఇందులో బాగంగానే ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్యనైవేద్యాలను గోఆధారిత వ్యవసాయంతో పండించిన పంటల నుంచి సేకరించిన ఆహారపదార్థాలతోనే తయారుచేసి నివేదిస్తున్నామన్నారు. ఈ విధానాన్ని శాశ్వతంగా అమలుచేస్తామన్నారు. ప్రకృతి వ్యవసాయంద్వారా పండించిన పంటలకు టిటిడి గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలుచేస్తుందన్నారు. నోడల్ గోశాలలు తమపరిధిలో ఉన్న గోశాలలను సమన్వయం చేసుకుంటూ, వాటి నిర్వాహకులకు ప్రకృతి వ్యవసాయం గురించి అవగాహన కల్పించాలని సుబ్బారెడ్డి కోరారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు టిటిడి ఆవులు ,ఎద్దులు ఉచితంగా ఇస్తోందన్నారు. రెండురోజుల శిక్షణా కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ఎలా చేయాలని, ఆ ఉత్పత్తులను టిటిడి ఎలా సేకరిస్తుందనే అంశాలపై నిపుణులతో అవగాహన కల్పిస్తామన్నారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రైతులందరూ తమ పరిధిలోని మిగిలిన రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించి వారిని ప్రోత్సహించాలని సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. గో పోషణకు ఇబ్బంది ఉన్న గోశాలలను ఆదుకునే ఆలోచన చేస్తున్నామన్నారు. ఇస్కాన్ సంస్థ జాతీయ ఉపాధ్యక్షుడు రేవతి రమణదాస్, టిటిడి గోసంరక్షణ కమిటీ సభ్యుడు శ్రీరామ్‌సునీల్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎస్వీగోశాల డైరెక్టర్ డాక్టర్ హరినాథరెడ్డి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గో ఆధారిత వ్యవసాయం సాగుచేస్తున్న తిరుపతి జిల్లా డివి సత్రంకు చెందిన రైతులకు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి 8గోవులను ఉచితంగా అందించారు.

వార్త

*నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.*

**-రామకృష్ణ పరమహంస**

# 'ధరణి' తిప్పలు తప్పించరా?

భూముల రికార్డు పక్కాగా నిర్వహించడంతోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులు చేసి భూయజమానులకు హక్కుపత్రం ఇవ్వడానికి భరోసా కల్పించడాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కొత్త రెవెన్యూచట్టం ఇంకా బాలారిష్టాల నుంచి బయటపడలేక పోతున్నది. ఫలితంగా తెలంగాణవ్యాప్తంగా ఎంతోమంది భూయజమానులు పడ్డ ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. కార్యాలయాల చుట్టూ నెలలకొద్దీ తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో? ఎవరు పరిష్కరిస్తారో? తెలియని మీమాంసంలో కొట్టుకమిట్టాడుతున్నారు. దీనిని ఆసరాగా తీసుకొని కొందరు దళారులు, మరికొందరు అవినీతి అధికారులు వేలాది రూపాయలు లంచాలు వసూలు చేసుకుంటున్నారు. వాస్తవంగా రెవెన్యూ శాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పూర్తిపారదర్శకంతో కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ధరణిపోర్టల్ సమస్యల వలయంగా మారుతున్నది. దీని విషయంలో ప్రభుత్వానికి ఎన్నో విజ్ఞప్తులు అందాయి. ప్రజాప్రతినిధుల దగ్గరకు కూడా ఎందరో రైతులు తమగోడును వెల్లబోసుకున్నారు. ప్రజాప్రతినిధులు నిస్సహాయస్థితిలో ఉన్నారు. అయితే ఈ సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి తీసుకోవాల్సిన చర్యల గూర్చి సూచనలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం కమిటీని నియమించింది. జూన్ 14వ తేదీన మెదక్‌జిల్లా ములుగు గ్రామంలో రాష్ట్ర ఆర్థికమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు పలువురు ఉన్నతాధికారులు రైతులతో సమావేశం అయ్యారు. సమస్యలపై సమగ్రంగా చర్చించి దరఖాస్తు తీసుకున్నారు. మొత్తం గ్రామం నుండి ఆ ఒక్క రోజులో 270వరకు దరఖాస్తులు వచ్చాయి. వాటిని సమగ్రంగా పరిశీలించి ఉన్నతస్థాయిలో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆతర్వాత కొన్ని సమస్యలు మాత్రమే పరిష్కరించినట్లు గ్రామస్తులు చెప్తున్నారు. సంస్కరణలు, చట్టాలు ఎన్ని తెచ్చినా అవి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. కష్టనష్టాలు సమగ్రంగా అధ్యయనం చేసి ఆచరణకు సాధ్యమవుతుందా?అందుకు తగిన సిబ్బంది ఉందా? వారికి ఆ నైపుణ్యం ఉందా? తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని చట్టాలుచేయాలి. అంతేకాదు వీటివల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలున్నాయా? అయితే వాటిని ఎవరు, ఎలా పరిష్కరించాలి? తదితర కోణాల్లో కూడా ఆలోచించాలి. కానీ చట్టం తెచ్చేముందు రాబోయే సమస్యల గురించి అంతగా పట్టించుకున్నట్లు కన్పించదు. రెవెన్యూ రికార్డుల విషయంలో ఆదినుంచి భూ యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇప్పుడే కాదు గత పాలకులు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో సవరణలకు శ్రీకారం చుట్టారు. కానీ సమస్యలు పెరుగుతున్నాయేతప్ప తగ్గలేదని చెప్పొచ్చు. దశాబ్దాల తరబడి వేలాది కేసులు న్యాయస్థానాల్లో కొనసాగుతున్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన ధరణిపోర్టల్ చట్టం రికార్డుపరంగా ఎంతో ఉపయోగకరంగా కన్పిస్తున్నా ఆచరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాస్తవంగా భూముల విషయంలో నిజాంకాలం నుండి పటిష్టమైన చట్టాలు లేవనే చెప్పొచ్చు. తెలంగాణ ప్రాంతంలో 1936 నుంచి రికార్డ్స్ ఆఫ్ రైట్స్ నిర్వహించడం ప్రారంభించారు. నైజాం పరిపాలనలో హక్కుల రికార్డుల నిర్వహణ కోసం భూమి హక్కుల రికార్డు చట్టం, 1346 ఫస్లీ రూపొందించారు. ఆ తర్వాత హైదరాబాద్ రాష్ట్రంలో భూహక్కుల రికార్డు రెగ్యులేషన్, 1358 ఫస్లీ పేరుతో మరోచట్టాన్ని తెచ్చారు. ఇలా ఎన్నో మార్పులు చేర్పులు చేస్తూ 1971లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భూమి హక్కులు, పట్టాదారు పాసుపుస్త కాలు చేశారు. ఇన్ని చేసినా ఖచ్చితమైన రికార్డులు తయారు చేయలేకపోయారనే చెప్పొచ్చు. అందుకే ఇప్పటికీ దేవుళ్ల భూములతోసహా వేలాది ఎకరాలు ఆక్రమణలకు గురైనా ఏమీచేయలేని నిస్సహాయకస్థితి. శాసనసభలో కూడా ఎన్నోసార్లు ఈ విషయం చర్చకువచ్చింది. అధికారంలో పార్టీలు మారినప్పుడు వారి ఆలోచనాధోరణి మారినప్పు డల్లా చట్టాల్లో మార్పులు చేసుకుంటూపోతున్నారే తప్పకానీ ఇప్పటికీ ఏకేటగిరిలో ఎంత భూమిఉంది? ప్రభుత్వ భూమి ఎంత? అటవీ భూములు ఎన్ని?అవి ఎవరి ఆధీనంలో ఉన్నాయి? తదితర స్పష్టమైన లెక్కలు ప్రభుత్వం వద్ద లేవనే చెప్పొచ్చు. పోడు భూముల సమస్య రావణ కాష్టంలాగా రగులుతూనే ఉన్నది. ఘర్షణలు జరుగుతున్నాయి. ఆందోళనలకు దిగుతున్నారు. కానీ అతీగతీ లేకుండాపోతున్నది. మొత్తానికి అస్తవ్యస్తంగా ఉన్న భూరికార్డుల హక్కులను పటిష్టం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త రెవెన్యూ చట్టం ఆహ్వానించదగిందే. భూరికార్డు నిర్వహణలో అధునాతనమైన పరిజ్ఞానాన్ని వినియోగించి పట్టాదారు పాసుపుస్తకాల జారీలో జాప్యాన్ని నివారించడం, భూ పరిపాలనలో అవినీతిని నిర్మూలించడమే లక్ష్యంగా ఈ చట్టాన్ని తీసుకువచ్చిన మాట వాస్తవమే కావచ్చు. ఏకగవాక్ష విధానం ద్వారా భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ పట్టాల జారీ అన్నీ ఒకేరోజు, ఒకే కార్యాలయంలో జరిగేలా నిబంధనలు, చట్టంలో రూపొందించారు. ఇవి తప్పులు లేకుండా పొరపాట్లు జరగకుండా అమలైతే రైతులకు ఎంతోమేలు జరుగుతుంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అలా లేదు. చిన్న పొరపాటుకు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సివస్తుంది. కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం పట్ల గ్రామాల్లో ఉన్న రైతులకు అంతగా అవగాహన లేకపోవడం కూడా దళారులకు కల్పతరువుగా మారింది. ఇప్పటికైనా పాలకులు ఈవిషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను తెప్పించుకోగలిగితే నిజాలు తెలుస్తాయి.



కోరకుండానే పరులను కష్టాల్లో ఆదుకోవడం ఉత్తముల స్వభావం.

సిసి కోల్టన్



డబ్బుతో ఏమైనా చేయగలం అనుకునేవాళ్లు డబ్బుకోసం ఏమైనా చేస్తారు.

మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### అవినీతికి కళ్లెం వేయాలి

**సార్వత్రిక** ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు తెలిపే చిర,చర ఆస్తుల వివరాలకు,వాస్తవ వివరాలకు అసలు పొంతన ఉండటంలేదు. రెండు,మూడు సార్లు ఎమ్మెల్యే ఎంపిగా గెలిచిన నాయకులు వేలకోట్ల ఆస్తులు వ్యాపారాలు ఉన్న నామపత్రాల్లో మాత్రం కేవలం లక్షల్లో మాత్రమే ఆస్తులు ఉన్నాయి అని చూపిస్తున్నారు. అధికారులువీటినిగుడ్డిగా నమోదు చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ ప్రజలను మోసం చేయడమే. ఎన్నికల నామినేషన్ సమయంలో వెల్లడించని ఆస్తులను ఆదాయ పన్ను అధికారుల ద్వారా ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తర్వాత అభ్యర్థిత్వం ఖరారు చేయాలి. ప్రతీఅభ్యర్థి ఇంటికి వెళ్లి క్షేత్రస్థాయిలో ఆస్తులవివరాలు పరిశీలించాలి. గెలిచిన ప్రతీ నాయకుని ఆస్తులు వివరాలు నమోదు చేసి పదవీ కాలం తరువాత ఎంతమేరకు ఆస్తులు పెరిగాయి అన్నది కూడా ప్రభుత్వ పరిశీలనలోఉండాలి. ఎన్నికల్లో గెలిచి అవినీతి ద్వారా కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్న నాయకులను శాశ్వతంగా ఎన్నికలకు అనర్హులుగా ప్రకటించాలి.

**-సాలీనా రామారావు, హైదరాబాద్**

### ధూమపానానికి దూరంగా ఉండాలి

**భూమిలో** పండే పొగాకుభూమిని కలుషితం చేయడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తుంది. మనదేశంలో ఊపిరితిత్తుల కేన్సర్‌కి ప్రధాన కారణం పొగాకు ఉత్పత్తులవినియోగమేనని వైద్య ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. 90శాతం ఊపిరితిత్తుల కేన్సర్‌కు కారణం సిగరేట్ తాగడమే. ఇటీవల ఎక్కడ చూసినా పొగతాగరాదు అనే నోటీసు బోర్డు కన్పిస్తుంది. సినిమా హాళ్లల్లో కూడా ఇదేరకపు బోర్డులు కన్పిస్తున్నాయి. అలాగే బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడకూడదు. ఇవి కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యాయి. అమలు మాత్రం ఎక్కడా జరగడం లేదు. కరోనా వైరస్ ప్రధానంగా ఊపిరితిత్తులపైనే తన ప్రతాపాన్ని చూపిస్తుంది.

**-యం.రాంప్రదీప్, తిరువూరు**

### నేతలు ఆదర్శంగా ఉండాలి

**ఇటీవలి** కాలంలో ప్రజాజీవనంలో ఉన్న కొంత మంది నేతల వ్యవహారశైలి చాలావిబ్బెట్టుగా ఉంటోంది. నాకు కోడిపందాలు ఆడటం అలవాటు, నాకు క్యాసినో అలవాటు ఉందని, నాకు పేకాట ఇష్టం అని క్రికెట్ బెట్టింగ్‌లు వ్యసనం అంటూ నిర్మొహమాటంగా చెబుతున్నారు. ఈ క్రీడలు, పదాలు చట్టవిరుద్ధం. మనం వీటికి దూరంగా ఉండాలి అన్న స్పృహ కూడా లేకపోవడం విచారకరం.

**-జి.రామకృష్ణ, ముస్తాబాద్, కృష్ణాజిల్లా**

### నాగరికత లేని నగర జీవితాలు

**చరిత్రలో** నాగరికత మారుపేరు భారతదేశం అని చరిత్రకారులు చెప్పేవారు. ఇందుకుఉదాహరణహారప్ప,మజుందారోలో దొరికిన కట్టడాలు, భారతదేశం మంచి నాగరికత కూడుకున్నది. కానీ నేడునగరాల్లో నివసిస్తున్న వారుకేవలం ఆదాయమే పరమావధిగా ఆలోచించడంజరుగుతుంది. విలాసవంతమైన జీవితాలకు అలవాటుపడి కుటుంబ బంధం మరిచి నగర ప్రజలు తమ ఉనికిని మరచి ప్రవర్తించడం చూస్తే దేశం ఎటువైపు పోతుందో తెలియని పరిస్థితి. పిల్లలు ఇంగ్లీష్‌లో మాట్లాడితే గొప్ప, మాతృభాషలోమాట్లాడితే నామోషీగా ప్రవరిస్తున్నారు. డబ్బు, హోదాను చూసిమాత్రమే స్నేహ,బంధుసంబంధాలు పెరుగుతున్నాయి. మానవ సంబంధాలను ప్రాధాన్యత ఇవ్వడం మరచిపోతున్నారు. కార్పొరేట్ స్కూల్, కాలేజ్‌లలో చదివిన పిల్లలు నాగరికులుఅని భ్రమించే తల్లిదండ్రులు కూడా ఉన్నారు. ప్రభుత్వాలు ఆర్థిక అసమానతలు లేని వ్యవస్థ కోసం ప్రయత్నించాలి.

**-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్**

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి!

**ఇటీవలి** కాలంలో రాజకీయనేతలు అయిన దానికి కాని దానికి కులాల ప్రస్తావన తీసుకువస్తున్నారు. ఈ కులాల కుంపట్లు ఎంతవరకు వచ్చాయంటే సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఖాతాలు సృష్టించి పరస్పర కుల దూషణలతో సందేశాలను పంపడం, ఇందుకు కొంతమంది సినిమాహీరోల అభిమానులుగా నటిస్తూ కులభావజాలంతో రెచ్చగొట్టే సందేశాలు పంపించడం ఓ వికృత క్రీడగా మార్చారు. ఈ కులజాడ్యాన్ని రాజకీయ పార్టీలకు ఆపాదించి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. వారిని కొన్ని రాజకీయ పార్టీలు కాంట్రాక్టు పద్ధతిపై నియమించుకుని సేవలు పొందుతున్నాయి. ఈ పరంపరలో నేతలు అభివృద్ధి అంశాన్ని అటకెక్కించి కులాల అంశాన్ని ఎగదోస్తున్నారు. ఇలాంటి పోకడలు సమాజానికి చాలా హానికరం.

**-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా**

### చిట్‌ఫండ్స్ మోసాలు అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ చిట్‌ఫండ్స్ మోసాలు శృతిమించిపోతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్ని చిట్‌ఫండ్స్ సంస్థలు ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుండి చిట్టీలు వేయించుకుని ప్రతి నెల చిట్టీ డబ్బులు పాడిన వారికి పూర్తి ఆయిన తర్వాత కూడా చిట్టీల డబ్బులు ఇవ్వకపోవడంతో వారుపడుతున్న ఇబ్బందులు ఆయా చిట్‌ఫండ్స్ సంస్థల ముందు ధర్నాలు,గొడవ చేస్తున్న సందర్భాలు ఎక్కువగా ఉంటున్నాయి.

**-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా**

# ప్రగతి ఫలాలు దక్కేదెవరికి?

*మన పాలకులకు అనాదిగా సంపన్నుల పట్ల గల మమకారానికి నిలువెత్తు నిదర్శనం. అదే సమయంలో సామాన్యుల పట్ల వారికి గల చిత్తశుద్ధికి కొలబద్ధ.దేశ పారిశ్రామిక ప్రగతికి పునాదులు అయిన ప్రభుత్వరంగ సంస్థలు నిస్సంకోచంగా ఏ కొందరిపాలో గావించడం సంపద కేంద్రీకృతం కావడం కాదా? పాలకుండ లాంటి వాటిని పరులపాలు గావించడం కాదా? జనవాళి ఎప్పటికప్పుడు పాలకులపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయడం కాదా? ఇది అత్యంత బాధతారాహిత్యంగా మిగలదా? జవాబుదారీతనం లోపించడం తెలుపదా? అంతపెద్ద ప్రభుత్వం, భారీ యంత్రాంగం వగైరాలు సమిష్టిగా చేయలేని దాన్ని కొందరు వ్యక్తులు చేయగల రనుకోవడం స్వీయ అసమర్థతను ప్రదర్శించటం కాదా? సంపద సృష్టి సమస్త వనరుల సద్వినియోగం,సమిష్టి కృషి వల్లనేసాధ్యం. వనరులన్నీ అందరికీ చెందినవి. వాటి వినియోగ ఫలాలుఅందరికీ దక్కాలి.*

**బి. లలితానంద ప్రసాద్**

ఆజాదీకా అమృతోత్సవం సంబరాలు ఘనంగా జరిగాయి. ఇవి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. ఈప్రత్యేక సందర్భంగా పుంఖానుపుంఖాలుగా వ్యాసాలు, వ్యాఖ్యలు, విశ్లేషణలు వచ్చాయి. అన్నింటా గత వైభవం ప్రస్తావన ఉన్నంతగా వాస్తవ ప్రస్తావనలు లేకుండటం గమనార్హం. అన్నింటికీ మించి రాజకీయ ప్రస్తావనలు ఉన్నట్లుగా ఆర్థిక అంశాలు లేకపోవడం విచారకరం. నిజానికి ఆర్థిక స్వతంత్ర్యం లేనిదే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదని మహాత్ముడి లాంటి వారుచెప్పింది అక్షరాలా నిజం. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటే మనం మరీ మురిసిపోవలసిందంతగా ఏమీ లేదు. గత శతాబ్దం చివరి వరకూ ఎదుర్కొన్న విదేశీ మారక నిల్వల సమస్యలు, లండన్లో బంగారం తాకట్టుపెట్టి విడిపించడం,ఆహారపదార్థాలపై అరవయ్యో దశకంలో అమెరికాపై ఆధారపడటం లాంటివి నుండి కోవిడ్-19 సంక్షోభం, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా సరఫరా గొలుసుల అడ్డంకులధిగమించే ప్రయత్నం లాంటివి సామాన్యమైనవి ఏమీ కావు. అదే సమయంలో ప్రస్తుతం మనదేశం అంతర్జాతీయ ప్రామాణిక సూచికల్లో అట్టడుగున తలసరి ఆదాయంలో 130గా జీవన ప్రమాణంలో 133గా, పిల్లలు పాఠశాలలో గడిపే సంవత్సరాల్లో 137గా ఉండటం మనదేశం వాస్తవస్థాయికి, స్థితికి అద్దం పడుతుంది. ఇతరేతర సూచికల్లోనూ అట్టడుగునుండడం శోచనీయం. స్వాతంత్ర్యానంతరం నుండి ఏడున్నర దశాబ్దాలలో గణనీయంగా వివిధ రంగాల్లో ప్రగతి సాధించినట్లుగా ఆయా గణాంకా వివరాలు నిరూపిస్తున్నవి. ఆ స్ఫూర్తితో ముందుకు సాగాలి. అయితే ఈ సాధించిన ప్రగతి ఫలాలు ఎవరి చేతుల్లో చేరాయి? అవి ఎవరికీ ఎంతవరకు అందాయి? అని ఆత్మపరిశీలన చేసుకుంటే ఈ సమస్తం ఏ కొందరికో అత్యధికంగా దక్కాయి. సాధించిన ప్రగతి ఫలాలన్నీ ఎంతగా కేంద్రీకృతమయ్యాయో తెలుపుతాయి. 1961లో మనదేశంలో ఒక శాతం సంపన్నుల వద్ద 11.9 శాతం దేశ సంపద పోగుపడగా 2020 నాటికల్లా అది 42.5 శాతానికి పెరిగిపోయింది. నైట్‌ఫ్రాస్ట్ వెల్త్ రిపోర్టుప్రకారం 2021లో మనదేశం ప్రపంచ బిలియనీర్లలో చైనా, అమెరికాల తర్వాత మూడోస్థానంలో ఉంది. ఈ కరోనా కాలంలోనే ఈ కుబేరులు 145 మంది సంపద 11 శాతం పెరిగింది. ఇది ఆసియా పసిఫిక్ ప్రాంతంలో అత్యధికం. ఆక్స్ఫామ్ 2022 రిపోర్టు ప్రకారం మన బిలియనీర్ల సంపద కోవిడ్-19 కాలంలో రెట్టింపయింది. వీరిలో తొలిపదిమంది సంపద దేశంలో పిల్లలందరికీ ఇరవైఐదు సంవత్సరాల పాటు పాఠశాల, ఉన్నత విద్య అవసరాలను తీర్చగలదు. ఇవేకాక బ్రిటిష్ కాలం నాటికీ ఇప్పటికీ సంపద పెరుగుదల అసమానతలు ఎంతగా ఉన్నాయో 1922-2014కు సంబంధించి ఫ్రెంచ్ ఆర్థికవేత్తలు థామస్ పీకేటి, లూకాస్ ఛాన్సు, 2017లో సంయుక్తంగా ప్రచురించిన పరిశోధన పత్రంలో వెల్లడించారు. నానాటికీ తీసికట్టు నాగంబొట్లుఅన్నట్లు ఇప్పుడు పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. ఆక్స్‌ఫామ్ ఇండియా 2022 ప్రకారం దేశంలో మహాసంపన్న 98మంది కుబేరుల ఆస్తుల విలువ 65వేలఏడు వందల కోట్ల డాలర్లు. ఇది దేశ జనాభాలో 40 శాతం అంటే 55 కోట్లమంది ప్రజల సమస్త ఆస్తుల విలువతో సమానం. 2021లో భారతీయ బిలియనీర్లసంఖ్య 39శాతం పెరిగింది. కరోనా మహమ్మారి ప్రారంభదశలోనే మనదేశంలో 80శాతం కుటుంబాల ఆదాయం తగ్గిపోయింది. పది శాతం శ్రీమంతుల చేతుల్లో 54 శాతం సంపద ఉండేది. అది ఇప్పుడు 80 శాతానికి పెరిగింది. అట్టడుగు నుండి పైవారి మధ్య అంతరం అంతకంతకు మరింత పెరిగింది. పేదలు, నిరుపేదలు, దిగువ, ఎగువ మధ్యతరగతి అందరి ఉమ్మడి సంపద ప్రస్తుతం 14శాతం మాత్రమే. పొట్టకూటి కోసం రెక్కలు అమ్ముకుంటున్న వారిసంఖ్య 90కోట్లు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ రంగాల్లో పనిచేయువారు రెండు కోట్లు మాత్రమే. రైతులు, గ్రామీణ కార్మికులు నానాటికీ వ్యవసాయరంగాన్ని వదిలి పట్టణాల దారిపడుతున్నారు. మన పాలకులకు సంపన్నుల పట్ల అపారమైన ప్రేమ, అంతులేని అనురాగం, ఎడతెగని ఆత్మీయ అనుబంధం. దాన్నిఎప్పుడూ దాచుకోరు. ఇందుకు దాఖలాలనేకం. మచ్చుకి ఇక్కడి పన్నులను పరిశీలిస్తే మనదేశంలో వ్యక్తిగత ఆదాయంపై 30 శాతం పన్ను కాగా ఇతర సంపన్న దేశాలలో ఇది 45 నుండి 64 శాతం వరకు ఉంది. కార్పొరేట్ ఆదాయంపై మనం వసూలు చేసేది 22 శాతం. కాగా సంపన్నదేశాల్లో 19 నుండి 30 శాతం మేరకు. వారసత్వ ఆస్తులపై పన్ను మన దేశంలో అసలే లేదు. సంపన్న దేశాల్లో 15 శాతం నుంచి 55 శాతం మేరకు విధిస్తున్నారు. ఇదంతా మన జీడీపిలో ప్రతిబింబిస్తోంది. పన్నుల రూపంలోని మన స్థూల దేశీయోత్పత్తిలో వాటా 17.87 శాతం కాగా సంపన్నదేశాల్లో వారి జిడిపిలో ఇదే 24 నుండి 47 శాతం మేరకు ఉంది. ఈ వివరాలు మన పాలకులకు అనాదిగా సంపన్నుల పట్ల గల మమకారానికి నిలువెత్తు నిదర్శనం. అదే సమయంలో సామాన్యుల పట్ల వారికి గల చిత్తశుద్ధికి కొలబద్ధ.దేశ పారిశ్రామిక ప్రగతికి పునాదులు అయిన ప్రభుత్వరంగ సంస్థలు నిస్సంకోచంగా ఏ కొందరిపాలో గావించడం సంపద కేంద్రీకృతం కావడం కాదా? పాలకుండ లాంటి వాటిని పరులపాలు గావించడం కాదా? జనవాళి ఎప్పటికప్పుడు పాలకులపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయడం కాదా? ఇది అత్యంత బాధతారాహిత్యంగా మిగలదా? జవాబుదారీతనం లోపించడం తెలుపదా? అంతపెద్ద ప్రభుత్వం, భారీ యంత్రాంగం వగైరాలు సమిష్టిగా చేయలేని దాన్ని కొందరు వ్యక్తులు చేయగల రనుకోవడం స్వీయ అసమర్థతను ప్రదర్శించటం కాదా? సంపద సృష్టి సమస్త వనరుల సద్వినియోగం,సమిష్టి కృషి వల్లనేసాధ్యం. వనరులన్నీ అందరికీ చెందినవి. వాటి వినియోగ ఫలాలుఅందరికీ దక్కాలి. సమంగా పూర్తిగాకాకున్నా వీలైనంతగా అసమానతలు తొలగించేటట్లుగా ఉండాలి. మన రాజ్యాంగం ఇదే హామీ ఇస్తోంది. అధికరణ 39 సి ద్వారా సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా. అలాగే వ్యక్తుల మధ్య ఆదాయ అసమానతలు తగ్గించాలని అధికరణ 38-2 చెబుతోంది. కానీ ఇంతకాలం జరిగింది. ఇంకా జరుగుతోంది, ఇకముందు జరగబోయేది అందుకు పూర్తిగా భిన్నం. సేద్యం సంపద జీవనాధారం. దానికి వేదన మిగిల్చరాదు. పైన పేర్కొన్న ఆయా గణాంక వివరాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నవి. వీటిలో మార్పురాకుంటే, తేకుంటే ఇలాంటివి, ఇంకా ఎలాంటి ఉత్సవాలయినా నిరర్థకం. అవి పరవంచనతోపాటు ఆత్మవంచన కూడా అవుతుంది. మనది లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య రాజ్యాంగం. సౌభ్రాతృత్వం, చట్టబద్ధపాలన, అస్పృశ్యతా నివారణ, సకల పౌరులకు సమాన అవకాశాలు, దేశసిరిసంపదల్లో ప్రతిఒక్కరికి భాగస్వామ్యం లాంటివి దీనిలో సమున్నత లక్ష్యాలు. ఇవి ఎంతవరకు నెరవేరుతున్నాయో? ఏదిశగా పయనిస్తున్నాయో పై వివరాల్లో ప్రస్ఫుటమవుతుంది. కనీసం ఈ స్వాతంత్ర్య వజ్రోత్సవ సందర్భంగా వాటిని ప్రాతిపదికగా తీసుకుని సమస్త అపసవ్య, అధ్వాన్న స్థితిగతులను సరిదిద్దుకుని ప్రగతి ఫలాలు అందరికీ దక్కునట్లు, రాజ్యాంగ ఆకాంక్షలు నెరవేరేలా రాజ్యాంగం సాక్షిగా ప్రమాణం చేసిన, దాన్ని అన్ని విధాలా కాపాడాల్సిన బాధ్యులంతా నిరంతరం నిజాయితీగా తగు చర్యలు, సత్వరం చేపట్టాలని ప్రజలంతా ఆశతో ఎప్పటిలా నిరీక్షిస్తున్నారు. ●

# మహిళా సాధికారతకు కృషి చేయాలి

**కామిడి సతీష్‌రెడ్డి**

మహిళలకు ఓటు హక్కు ఇచ్చే ప్రకటనపై యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా 1920వ సంవత్సరంలో రాజ్యాంగంలోని 19వ సవరణ ద్వారా తీర్మానం చేసింది. సంవత్సరంలో అప్పటి అమెరికా విదేశాంగ కార్యదర్శి అయిన బైస్ట్రిడ్జ్ కోల్టి అమెరికా మహిళలకు రాజ్యాంగపరమైన ఓటుహక్కును ఇచ్చే ప్రకటనలపై సంతకం చేసిన రోజు జ్ఞాపకార్థంగా ఆగస్టు 26తేదీని మహిళా సమానత్వం దినోత్సవంగా తీసుకున్నారు. ఈ సంవత్సరంలో దేశవ్యాప్తంగా సమ్మె చేశారు. 1971లో సమానత్వం కోసం పోరాటాలు చేశారు. 1973లో మహిళల సమాన హక్కులు, సమస్యలపై పోరాటాలు కొనసాగుతున్న సందర్భంలో న్యూయార్క్‌కు చెందిన కాంగ్రెస్ మహిళ బెల్లా అబ్జుగ్ ఆగస్టు 26 మహిళ సమానత్వ దినం జరుపుకొనుటకు తీర్మానం ప్రవేశపెట్టగా అప్పటిఅమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ ప్రకటన విడుదల చేశాడు. అలా 1973లో అమెరికా కాంగ్రెస్ ఆమోదం తెలిపిన తర్వాత మొట్టమొదటిసారిగా సమానత్వ దినాన్ని జరుపుకున్నారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా మద్రాస్ రాష్ట్రం మహిళలకు ఎన్నికల్లో ఓటుహక్కును మంజూరు చేసింది. స్వాతంత్ర్యానంతరం మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 326లో ప్రస్తావించబడిన విధంగా 1950లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మహిళలకు ఓటు హక్కు కల్పించబడింది. ప్రపంచంలో జరిగిన కొన్ని సర్వేల ఆధారంగా రాజకీయాల్లో మహిళల ప్రాధాన్యత తక్కువగానే ఉంది. పార్లమెంట్‌లో మహిళా ప్రాతినిధ్యం విషయంలో భారతదేశం ప్రపంచంలో 20వస్థానంలో ఉంది. మహిళా అధ్యక్షులుగా ఎన్నుకొన్న దేశాలను గమనిస్తే గ్రేట్‌బిటన్, జర్మనీ, ఇజ్రాయిల్, భారత్, డెన్మార్క్ వంటి మరికొన్ని దేశాలు మహిళా అధ్యక్షులను ఎన్నుకున్నాయి. కానీ అమెరికా ఇప్పటివరకు మహిళలను అధ్యక్షులుగా ఎన్నుకోలేదు. మహిళల హక్కుల సాధన కోసం రోసా పార్క్స్, ఎలియనోర్ రూజ్వెల్ట్, మేరీక్యూరీ, జేన్‌గుడాల్ ఇలాంటి మహిళలు సమాజంలో పురుషులు, మహిళలు సమానమని పోరాటం చేశారు. మహిళల ఓటు హక్కు కోసం కాకుండా, విద్య, ఉపాధి అవకాశాల కోసం, రాజకీయాల్లో నిర్వహించడం కోసం పోరాటం చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేసే మహిళలు కోరుకుంటున్న సమస్యలు, అణచివేత, హింసకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందనిఅన్నారు. ఎందుకోసం ఆగస్టు 26 మహిళా దినోత్సవం సందర్భంగా సెమినార్లు, వర్క్ షాపులు, సదస్సులు నిర్వహిస్తారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళలను గుర్తించడం కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం, బాలికా దినోత్సవం, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశిష్టసేవలు అందించిన మార్గరెట్ థాచర్,




మాక్సిన్‌కింగ్, మలాల యూసఫ్‌జాయ్ లాంటి నేతలు చరిత్రను, ఝాన్సీలక్ష్మీబాయి లాంటి వీర వనితలు, సావిత్రిబాయి పూలే వంటి సంఘసంస్కర్తలు, పి.టి ఉష లాంటి క్రీడాకారులు, ఇందిరాగాంధీ లాంటి రాజకీయ నేతల చరిత్ర గురించి నేటితరం మహిళలకు ఆయా వేదికల ద్వారా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయాలతోపాటు మహిళలకు అన్నిరంగాల్లో అవకాశం కల్పిస్తే దేశం పురోగమిస్తుంది అని చెప్పవచ్చును. వివక్షత లేని సమాజాన్ని నిర్మించాలి. చట్టసభల్లో మహిళలకు తగిన రిజర్వేషన్లు కల్పించాలనే ఆలోచన ప్రతిపాదనపై అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళా రిజర్వేషన్‌కు సంబంధించిన బిల్లును 2014లోనే రాజ్యసభ ఆమోదం తెలిపినా, ఆ వెంటనే 15వ లోక్‌సభ రద్దుకావడంతో బిల్లు ఆమోదం పొందలేదు. దేశ జనాభాలో 50 శాతం ఉన్న మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వేదకాలం నుండి ఇక మహిళలను సమానంగా చూసే సంస్కృతి మన దేశానిది. అలాంటిది స్వతంత్రం వచ్చి 74 సంవత్సరాలు గడిచినా మహిళలు ఇంకా వెనుకబడే ఉన్నారు. సమాజంలో కుమార్తె కన్నా, కుమారునికి ప్రాధాన్యం ఇచ్చే పద్ధతులు మార్చుకోవాల్సిన అవసరం ఉంది. శిశుహత్యలు, భ్రూణహత్యలు, అత్యాచారాలు, వరకట్న వేధింపులు లాంటి దురాచారాలు రూపుమాపినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని చెప్పవచ్చు. అలాగే ఈ మధ్య హిందూ కుటుంబం ఆస్తిలో కొడుకులతోపాటు, కూతళ్లకు సమాన హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం హర్షించదగ్గ విషయం. హిందూ వారసత్వ సవరణ చట్టం 2005కు ముందు తండ్రి మరణించిన కూడా కూతురికి ఆ హక్కులు దక్కుతాయని స్పష్టం చేసింది. పాకిస్థాన్‌లో విద్యకోసం పోరాటం చేసిన గొప్పవ్యక్తి నోబెల్ బహుమతి గ్రహీత న్యాయవాది, మలాల యూసఫ్‌జాయ్ మాటల్లో ప్రపంచం మొత్తం నిశ్శబ్దంగా ఉన్నప్పుడు ఒక స్వరంకూడా శక్తివంతమవుతుందని అన్నారు. అందుకే సమాజం నుండి స్త్రీ, పురుషుల వివక్షత లేకుండా చూసినప్పుడే మహిళా సాధికారత సాధ్యం అవుతుందని ఆ దిశగా ప్రభుత్వాలు వారికి అవకాశాలు ఇవ్వాలని పలువురు శాస్త్రవేత్తలు, తత్వవేత్తలు వివిధ సందర్భాల్లో అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. మహిళలను చైతన్యవంతం చేయడానికి ఈ మధ్య తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో అధికారంలో ఉన్న మహిళల స్థానంలో భర్తల పెత్తనం, వారి బంధుగనం కూడా ప్రత్యక్షంగా సమావేశాల్లో పాల్గొనకూడదని పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీచేయడం హర్షించదగ్గ విషయం అని చెప్పవచ్చు. అయితే నేను ఏరంగంలో తీసిపోననే విధంగా అవకాశాలు కల్పించాలి. వారిని అన్ని రంగాల్లో భాగస్వాములను చేసినప్పుడే మహిళా సమానత్వం దినోత్సవ సార్థకత అవుతుంది. ●

# సుస్థిర అభివృద్ధిపై దృష్టిసారించాలి!

**డాక్టర్ యం. సురేష్‌బాబు**

ఐక్యరాజ్యసమితికి చెందిన ఆర్థికసామాజిక మండలి ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి రాజకీయ వేదిక ప్రతి సంవత్సరం జులై నెలలో ఎనిమిది రోజులపాటు సమావేశమవుతుంది. ఈ సమావేశాల్లో సభ్యదేశాలు సమర్పించే స్వచ్ఛంద జాతీయసమీక్ష నివేదికలు కీలకపాత్ర పోషిస్తాయి. ప్రగతిపై సమీక్ష, 2030 అజెండా, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను అమలు చేయడానికి ఈ సమీక్షా నివేదికలు ఎంతో దోహదపడతాయి. ఆయా దేశాల ఆధ్వర్యంలో సమర్పించే ఈ సమీక్షలన్నీ స్వచ్ఛందమైనవే. వివిధ దేశాలు తమ అనుభవాలను, విజయాలను, తాము ఎదుర్కొన్న సవాళ్లను, నేర్చుకున్న పాఠాలను పరస్పరం పంచుకునేందుకు ఈ సమీక్షలు రూపొందిస్తారు. ఏదైనా ఒక దేశానికి సంబంధించిన స్వచ్ఛంద జాతీయసమీక్షా నివేదిక తయారీ ప్రక్రియ వివిధ వర్గాల భాగస్వామి వేదికగా ఉపయోగపడుతుంది. భారతదేశం తన తొలి నివేదిక 2017లో సమర్పించింది. సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ రిపోర్టు 2022 లేదా సస్టయినబుల్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ 2022లో భారతదేశం 121వస్థానంలో నిలిచింది. ఈ ఇండెక్స్‌లో దేశాలు 100కి స్కోర్‌తో ర్యాంక్ చేయబడ్డాయి. భారతదేశం స్కోర్ 60.03 గత సంవత్సరం భారతదేశం ర్యాంక్ 117. ఇండెక్స్ 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించే దిశగా దేశం మొత్తం పురోగతిని కొలుస్తుంది. ఇండెక్స్‌లో ఫిన్‌లాండ్ అగ్రస్థానంలో ఉంది. దక్షిణాసియా దేశాలలో పూర్తి దిగువన భారత్ చేరింది. పొరుగు దేశం పాకిస్తాన్ మనకంటే ఒక్క ర్యాంకు ముందు ఉన్నది. ఈ ర్యాంకింగ్‌లో మొదటి ఐదు దేశాలు ఫిన్లాండ్,స్వీడన్, డెన్మార్క్, జర్మనీ, బెల్జియం. ఈ 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను 2030 ఎజెండాలో భాగంగా సెప్టెంబర్ 2015లో యుఎన్ జనరల్ అసెంబ్లీ ఆమోదించింది. ప్రపంచాన్ని మార్చడానికి 17 స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు పేదరికం వద్దు, శూన్య ఆకలి, మంచిఆరోగ్యం, శ్రేయస్సు, నాణ్యమైన విద్య, స్త్రీపురుష సమానత్వం, పరిశుభ్రమైన నీరు,పారిశుద్ధ్యం, సరసమైన, స్వచ్ఛమైన శక్తి, ఆర్థికవృద్ధి, పరిశ్రమ ఆవిష్కరణ,మౌలిక సదుపాయాలు, తగ్గిన అసమానతలు, స్థిరమైన నగరాలు, సంఘాలు, బాధ్యతాయుతమైన వినియోగం, ఉత్పత్తి, వాతావరణ చర్య, నీటికింద జీవితం భూమిపై జీవితం, శాంతి, న్యాయం, బలమైన సంస్థలు, లక్ష్యాన్ని సాధించడానికి భాగస్వామ్యాలు. సుస్థిర అభివృద్ధిపై భారతదేశానికి సంబంధించిన స్వచ్ఛంద జాతీయ సమీక్షను నీతిఆయోగ్ సమర్పించింది. 2022 వ సంవత్సరానికి సంబంధించిన ఈ సమీక్షను ఐక్యరాజ్యసమితికి చెందిన ఉన్నతస్థాయి జాతీయ వేదికపై నీతి ఆయోగ్ సమర్పించింది. సుస్థిర అభివృద్ధికి సంబంధించిన 17లక్ష్యాల సాధనకు తీసుకోవలసిన తదుపరి చర్యలు, సమీక్ష కోసం ఈ సమీక్షను ఆవిష్కరించారు. 2022 జులై 10న మొదలైన ఈ సమావేశం జులై 16వరకూ జరిగింది. ఈ సమావేశంలో 47 సభ్యదేశాలు పాల్గొని తమ సమీక్షా నివేదికలను సమర్పించారు. భారతదేశం రెండవసారి 2020వ సంవత్సరంలో స్వచ్ఛంద జాతీయ సమీక్షా నివేదికను సమర్పించింది. భారత్‌తోపాటు రెండవసారి పాల్గొంటున్న బంగ్లాదేశ్, జార్జియా, కెన్యా, మొరాకో, నేపాల్, నైగర్, నైజీరియా,ఉగాండా వంటి దేశాలతో కలసి తన సమీక్షా నివేదికను సమర్పించింది. ఈ నివేదిక సమర్పణలో భాగంగా ఒక లఘు చలన చిత్రాన్ని కూడా ప్రదర్శించారు. రెండవ స్వచ్ఛంద జాతీయ సమీక్ష నివేదికలో పొందుపరిచే అంశాలతో ఈ లఘుచిత్రాన్ని రూపొందించారు. సమావేశం ప్రారంభంలో నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ కొవిడ్ వైరస్ సవాళ్లను ఎదుర్కొనేందుకు పోరాటం సాగిస్తున్న అన్నిదేశాలకు తాము సంఘీభావం ప్రకటిస్తున్నట్లు చెప్పారు. కోవిడ్ మహమ్మారి విసిరిన సవాలును ఎదుర్కొనేందుకు ఆత్మనిర్భర్ భారత్ పథకం కింద భారత్ చేపట్టిన కార్యక్రమంలో కీలక అంశాలను ఆయన ప్రధానంగా ప్రస్తావించారు.



ఈ నివేదిక రూపకల్పనలో స్థానిక పరిపాలన సంస్థలు, నీతి ఆయోగ్ ప్రమేయం కల్పించింది. పౌర సమాజ సంఘాలు, స్థానిక సంఘాలు, ప్రైవేట్‌రంగం ప్రతినిధులు, దయనీయమైన స్థితిలో ఉన్న పేదవర్గాలకు కూడా ప్రమేయం కల్పించారు. ఈ ప్రక్రియలో భాగంగా భారత్‌లోని ఐక్యరాజ్యసమితి సంస్థ ప్రతినిధులకు, పౌరసమాజ సంస్థలకు నీతి ఆయోగ్ భాగస్వామ్యం కల్పించింది. మన నేతల మాటల్లో అభివృద్ధి ఎప్పుడూ ఆకాశానికి పరుగులు తీస్తూనే ఉంటుంది. కానీ సగానికిపైగా దేశం అర్ధాకలితో అలమటిస్తూ ఉంటుంది. మన వార్షికాదాయం పెరుగుదల ప్రపంచ దేశాలను అబ్బురపరుస్తూ ఉంటుంది. అయినా దేశంలోయువతకు ఉపాధి అవకాశాలు అందని ద్రాక్షల ఊరిస్తూనే ఉంటాయి. మన జిడిపి, సెన్సెక్స్ వృద్ధిరేట్లు అంతకంతకూ పెరుగుతూనే ఉంటాయి. అంతకుమించిన వేగంతో అసమానతలూ, ఆకలిచావులూ వృద్ధి చెందుతుంటాయి. వాపును చూసి బలమనుకునే పరిస్థితికి తెచ్చారు. మన ప్రభుత్వాలు ప్రజాసంక్షేమానికి లెక్కకు మించిన కొత్త కొత్త పథకాలెన్నో ప్రకటిస్తూనే ఉంటాయి. కానీ అవన్నీ ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో వికటిస్తూనే ఉన్నాయి. ప్రజల భద్రతకు కట్టుదిట్టమైన చట్టాలెన్నోఉంటాయి. అయినా దేశం నిండా హత్యలు, లైంగిక దాడులు నిత్యం జరుగుతూనే ఉంటాయి. పాలకులంతా అవినీతినిర్మూలనకు నిరంతరం దీక్ష బూనుతూనే ఉంటారు. కానీ వారే రోజుకొకరు అవినీతి ఊబిలో కంపుగొడుతుంటారు. ఇటువంటి స్థితిలో అభివృద్ధి అంటే ఏమిటో అర్థంగాక 75ఏళ్లుగా సామాన్య భారతమంతా సతమతమవుతూనే ఉంది. ●

07ATP27.qxd:07ATP27.qxd 01/01/01 6:23 AM Page 1



# 28న ఉరవకొండలో జిల్లాస్థాయి సెపక్‌తక్రా టోర్నమెంట్, జిల్లా జట్ల ఎంపిక

**-సెపక్ తక్రా జిల్లా సంఘం ఛైర్మెన్ సప్తగిరి మల్లికార్జున**

**ఉరవకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త**

ఈనెల 28న ఆదివారం సెపక్ తక్రా సబ్ జూనియర్ జిల్లాస్థాయి టోర్నమెంట్, జిల్లా జట్ల ఎంపిక కార్యక్రమం ఉరవకొండ పట్టణంలోని పోలీస్ మైదానం నిర్వహించడం జరుగుతుందని సెపక్ తక్రా జిల్లా సంఘం ఛైర్మెన్ సప్తగిరి మల్లికార్జున, ఉప ఛైర్మెన్ రామిదొడ్డి గోపాల్, గౌరవాధ్యక్షుడు విజయభాస్కర్, అధ్యక్షులు యం.ఎస్.షాహీన్, కార్యదర్శి డి.ఎర్రిస్వామి, కోశాధికారి వన్నూరుస్వామి తెలిపారు. శుక్రవారం వారు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ మహేశ్వరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల సౌజన్యంతో నిర్వహిస్తున్న టోర్నమెంట్‌కు హాజరయ్యే క్రీడాకారులు డేట్ ఆఫ్ బర్త్, ఆధార్ కార్డు ధృవపత్రాలతో ఉదయం 9.30 గంటలకు క్రీడామైదానంలో రిపోర్టు చేసుకోవాలన్నారు. జిల్లా జట్లకు ఎంపికైన జట్లు పశ్చిమ గోదావరి జిల్లా రాజమండ్రిలో వచ్చేనెల 10, 11 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనే సెపక్‌తక్రా క్లబ్బులు ఎంట్రీ ఫారమ్‌లు, క్రీడాకారుల ఫోటోలతో రావాలని సూచించారు.

# ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి చొరవతో జెబిసితో ముళ్ల కంపలు తొలగింపు



జెబితో ముళ్ల పొదలను తొలగిస్తున్న దృశ్యం

**విడపనకల్లు, ఆగస్టు 26 ప్రభాతవార్త**

మండల పరిధిలోఒని గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ 9వ డిస్ట్రిబ్యూటర్ ఎన్. తిమ్మాపురం గడేకల్లు, కడదరబెంచి గ్రామాల వ్యవసాయ సాగు భూములకు కెనాల్ నీరు రైతులకు అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈసమస్యను గడేకల్లు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త పంపావతి, వివిధ గ్రామాల రైతులతో కలిసి ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి రైతుల పంట పొలాలకు నీరు అందేలా కెనాల్ లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని ఎమ్మెల్సీకి తెలిపారు. వెంటనే ఆయన స్పందించి ఇటాచిను ఏర్పాటు చేయించి పిచ్చి మొక్కలను ముళ్ల కంపలను తొలగింపజేసి నీరు ప్రవహించేందుకు కృషి కృషి చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ కు రైతులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# సహాయ వ్యవసాయ సంచాలకులుగా ఎం.రవి బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.రవి

**కణేకల్లు, ఆగస్టు 26 ప్రభాతవార్త**

కణేకల్లులోని విత్తనోత్పత్తి క్షేత్రం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.రవి బాధ్యతలు చేపట్టారు. ఈయన శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం ఎడిఎగా బాధ్యతలు నిర్వర్తిస్తూ సాధారణ బదిలీల్లో బాగంగా ఇక్కడ చార్జ్‌తీసుకోవడం జరిగింది. ఎడిఎ మాట్లాడుతూ.. వ్యవసాయ విత్తనోత్పత్తి ఔనత్యాన్ని పెంపొందించే విధంగా కృషజ చేస్తానని తెలియజేశారు. నూతన ఎడిఎకి కార్యాలయ సిబ్బంది, స్థానిక వ్యవసాధికారి శుభాకాంక్షలు తెలిపారు.

# పంట కోత ప్రయోగాలు నిర్వహించిన వ్యవసాయ అధికారులు



పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్న దృశ్యం

**కణేకల్లు, ఆగస్టు 26 ప్రభాతవార్త**

స్థానిక మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో మండలంలోని 21 రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి పంట కోత ప్రయోగాల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహజంచారు. ఉరవకొండ మండలం ఎఎస్‌ఓ హేమావతి (కణేకల్లు ఎఫ్ఎసి) శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి రాయదుర్గం ఎడిఎ ఎల్.లక్ష్మినారాయణ హాజరై మాట్లాడుతూ.. సూచించిన సమయంలోపు పంట కోత ప్రయోగాలు సమర్ధవంతంగా పూర్తి చేయాలని, ఇందులో గ్రామ సర్పంచులను, ఎంపిటిసిలను, ఇతర ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. అలాగే ఈ క్రాప్ బుకింగ్ ఏ ఒక్క రైతును వదలకుండా అందరినీ తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే పిఎం కిసాన్ లబ్దిదారులను ఇకెవైసి వేలి మ ఉద్రలు వేయించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి చివరి తేది ఆగస్టు 31గా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యయసాయాధికారి, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కణేకల్లు గ్రామంలో జరుగుతున్న ఈ క్రాప్ బుకింగ్‌ను పరిశీలించి రైతు వేసిన పంటలను సరిగా నమోదు చేయాలని సూచించారు.

# పంట నమోదు చేయిస్తున్న ఏఓ అహ్మద్ బాషా

**బొమ్మనహాళ్, ఆగస్టు 26 ప్రభాతవార్త**

మండల పరిధిలోని దర్గాహొన్నూరు, గోవిందవాడ, రెవెన్యూ గ్రామాలలో పంట సాగు చేసిన భూములలో పంట నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి అహ్మద్ బాషా పంట నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో 16రెవెన్యూ గ్రామాలలో పంట సాగు చేసే ప్రతి రైతు ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని మండల రైతులకు విజ్ఞప్తి చేశారు. మండలంలో 18వేల ఎకరాలు ఉన్నాయని, అందులో ప్రస్తుతం 8వేల ఎకరాలు ఈ క్రాప్ నమోదు చేసినట్లు తెలిపారు. సెప్టెంబర్ 15 వరకు రైతులు ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవచ్చని తెలిపారు. ఈ క్రాప్ బుకింగ్ వల్ల పంట నష్టపోయిన రైతులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నా తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



ఈ క్రాప్ నమోదు చేస్తున్న దృశ్యం

# ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న డిగ్రీ విద్యార్థిని



ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని

**గోరంట్ల, ఆగస్టు 26 ప్రభాతవార్త**

పట్టణంలోని రెండవ వార్డు వడ్డివారివీధి ప్రాంతానికి చెందిన డిగ్రీ మొదటి సంవత్సరం చదివే విద్యార్థిని సంధ్య (19) శుక్రవారం ఉదయం తన నివాసంలో దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. పట్టణానికి చెందిన లింగమయ్య, లక్ష్మీదేవిల రెండవ కుమార్తె సంధ్య. ఈమెకు అక్క సింధూతో పాటు 10వ తరగతి చదివే అమర్ వున్నాడు. అయితే లింగమయ్య పది సంవత్సరాల క్రితం తమ కుటుంబాన్ని వదిలి ఇతర ప్రాంతంలో స్థిరపడ్డాడు. తమ అమ్మమ్మ రామక్క వద్ద చిన్నతమ్ముడు, తన తల్లి లక్ష్మీదేవి కలిసి వుంటున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం తన తల్లి లక్ష్మీదేవి కుటుంబజీవనం కోసం రోజువారి విధుల్లో భాగంగా గార్మెంట్స్ ఫ్యాక్టరీకి వెళ్లడం తమ అమ్మమ్మ రామక్క అంగన్‌వాడి సెంటర్‌లో పనిచేసేందుకు వెళ్లిన నేపథ్యంలో ఇంటిలో ఒంటరిగా వున్న సంధ్య తన చున్నీతో పాటు తన తల్లి చీరను జత చేసుకుని ఇంటి దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇది గమనించిన చుట్టుపక్కల వారు ఆమెను రక్షించేందుకు కిందకు దింపి అనంతరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తాం -సిఐటియు



రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులు, సిఐటియు నాయకులు దృశ్యం

**పుట్టపర్తిటౌన్, ఆగస్టు 26, ప్రభాతవార్త**

స్వచ్ఛభారత్ పంచాయతీ, మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్ గ్రామ పంచాయతీ వర్కర్ల జిల్లా యూనియన్ కార్యదర్శి రమేష్‌లు హెచ్చరించారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగ ఆగ్రామ పంచాయతీ కార్మికులు, స్వచ్ఛభారత్ కార్మికులు, సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడికి ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకొని గేట్లు మూసి వేయడంతో రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 20 రోజుల క్రితం జిల్లాలోని కార్మికులందరూ కలసి వచ్చి ఆందోళన చేస్తే కలెక్టర్ వారం రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, అయినా నేటికి అమలుకు నోచుకోలేదన్నారు. కార్మికులకు మూడు నెలల నుండి 18 నెలల వరకు బకాయిలు చెల్లించవలసి ఉందన్నారు. కనీస వేతనం అమలు చేయాలని, ప్రస్తుతం కేవలం మూడు నుండి నాలుగు వేలకే వెట్టి చాకిరీకి పని చేస్తున్నారన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో 132 ప్రకారం గుర్తింపుకారిడ్డులు ఇవ్వాలని, 10 వేలు తగ్గకుండా ప్రతి నెల 5న ఇవ్వాలని కోరారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే కార్మికుల సమస్యలను ప్రభుత్వం కానీ, అధికారులు కానీ పట్టించుకోక పోవడం అన్యాయమన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే వచ్చే నెల 1వ తేది నుండి సమ్మెలోకి వెళతామని హెచ్చరించారు. కార్మికులు ఒక్కసారిగా కలెక్టరేట్‌లోకి చొచ్చుకొని వెళ్లారు. కలెక్టర్ రావాలి అంటూ నినాదాలు చేశారు. డిఆర్‌ఓ కొండయ్య, జిల్లా పంచాయతీ అధికారి విజయ్‌కుమార్ రెడ్డి అక్కడకు వచ్చి ఈ నెల 30 లోపు సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గౌస్‌లాజం, వెంకటేశు, కళాకారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, కార్మిక నాయకులు బాషా, ఆది, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఐవిపై అవగాహనసదస్సు



చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కొత్తచెరువు, ఆగస్టు 26, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఆర్‌డిటి కార్యాలయంలో శుక్రవారం శ్రీఝాన్సీ లక్ష్మి కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హెచ్‌ఐవి పాజిటివ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఐవి కలిగిన వారికి చీరలు, వస్త్రాలు ఆర్గనైజేషన్ వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎస్ఐ కె.ఎం.లింగన్న, పిహెచ్‌సి డాక్టర్ కిరణ్‌లు హాజరయ్యారు. అనంతరం ఎస్ఐ లింగన్న మాట్లాడుతూ, శ్రీఝాన్సీలక్ష్మి కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ వారు చేస్తున్న సేవలను కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. హెచ్‌ఐవి నివారణకు ఎటువంటి మందులు లేవు కావున అందరూ సురక్షిత మార్గాలని పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విహాన్ సిబ్బంది, పిడి నాగమణి, నాగభూషణ్, సతీష్, జలక్ష్మి, పద్మావతి, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పంట కోత ప్రయోగాలపై అవగాహన

**బుక్కపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త :** మండల వ్యవసాయాధికారి కార్యాలయం నందు పంట కోత ప్రయోగాలపై ఆర్‌బికె సిబ్బందికి మండల వ్యవసాయాధికారి సతీష్‌బాబు, మండల గణాంక అధికారి హార్షవర్ధన్ రెడ్డిలు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ ప్రయోగాలకు సంబంధించి ప్లాట్ ఎంపిక, దిగుబడి అంచనా గురించి రైతుభరోసా కేంద్రాల సిబ్బందికి తెలుపడం జరిగింది. అలాగే బుక్కపట్నంలోని పంట పొలాల్లో నిర్వహిస్తున్న ఈ క్రాప్ బుకింగ్‌ను పరిశీలించి, దాని యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. అలాగే రైతులందరూ తప్పనిసరిగా పిఎం కిసాన్ ఇకెవైసి చేయించుకోవాలని, అలా చేయించుకున్న రైతులకు మాత్రమే రైతుభరోసా, పిఎం కిసాన్ నగదు జమచేయడం జరుగుతుందన్నారు. రైతులు తాము వేసిన పంటలను ఖచ్చితంగా నమోదుచేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుభరోసా ఛైర్మన్ బుల్లెఆదినారాయణ, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.




ఈ క్రాఫ్ బుకింగ్ నమోదు చేస్తున్న వ్యవసాయాధికారులు

# ఆంధ్రాళ్ పాఠశాల తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యేచే భూమిపూజ



ఆంధ్రాళ్‌లోని ప్రాథమిక పాఠశాల నూతన తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

**బళ్లారి, ఆగస్టు26, ప్రభాతవార్త ;** స్థానిక 8వ వార్డు ఆంధ్రాళ్ ప్రాంతంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతన తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి భూమిపూజ చేశారు. కేకేఆర్‌డీబీ నిధుల కింద రూ.53 లక్షల వ్యయంతో ఆరు నూతన తరగతి గదుల నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, శక్తివంచన లేకుండా అభివృద్ధి పనులకు తానెప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు. ఈ సందర్భంలో స్థానిక కార్పొరేటర్ రామాంజనేయులు, స్థానిక బీజేపీ నాయకులు వై.బి.సీతారామ్, కార్పొరేటర్ శ్రీనివాస్‌మోత్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కిల్ విస్తరణ చేయకుండా టవర్ క్లాక్ నిర్మాణం సరికాదు

**- ఆమ్ ఆద్మి పార్టీ జిల్లా అధ్యక్షుడు వి.బి.మల్లప్ప**



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న ఆమ్ ఆద్మి పార్టీ జిల్లా అధ్యక్షుడు వి.బి.మల్లప్ప

**బళ్లారి, ఆగస్టు26, ప్రభాతవార్త ;** నగరంలో రాయలసర్కిల్ ప్రాంతాన్ని విస్తరణ చేయకుండా టవర్ క్లాక్ నిర్మిస్తుండడం అవైజ్ఞానిక చర్య అని, సార్వజనికుల సంచారానికి, వాహనాల రాకపోకలకు ఇబ్బంది సృష్టిస్తుందని ఆమ్ ఆద్మి పార్టీ జిల్లా అధ్యక్షుడు వి.బి.మల్లప్ప ఆరోపించారు. నగరంలోని పత్రికాభవన్‌లో గురువారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన స్థానిక రాయలసర్కిల్‌లో రూ.7 కోట్ల వ్యయంతో నూతన గడియార గోపురాన్ని జిల్లా యంత్రాంగం నిర్మిస్తున్న విషయమై జిల్లా యంత్రాంగంతో పాటు అధికారులు ఆలోచన చేయాలని, ఉన్న టవర్ క్లాక్‌ను కూల్చివేసి, ఆ స్థానంలో బృహత్ క్లాక్ టవర్ నిర్మాణం ప్రస్తుత పరిస్థితుల్లో చేపడుతుండడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. నగరంలో అనేక రోడ్లు గుంతలు పడి ప్రజల సంచారానికి కంటకప్రాయంగా ఉన్నా రాయలసర్కిల్‌లో రూ.7 కోట్లు వెచ్చించి టవర్ క్లాక్‌ను నిర్మిస్తుండడం ప్రభుత్వపు అనాలోచిత చర్య అని, 40 శాతం పర్సంటేజీ ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ టవర్ క్లాక్ నిర్మాణం విషయంలోనూ అదే జరిగి ఉండవచ్చునని సందేహం వ్యక్తం చేశారు. జిల్లా మంత్రి బి.శ్రీరాములు, నగర ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి నగర సుందరీకరణ కోసం టవర్ క్లాక్‌ను నిర్మిస్తున్నట్లు చెప్పారని, అయితే వారు మొదట నగరంలో పేరుకుపోయిన సమస్యలు ఎన్నో ఉన్నాయని, వాటిని పరిష్కరించకుండా టవర్ క్లాక్ నిర్మాణం చేపట్టడం వెనక మతలబు ఏమిటని పేర్కొన్నారు. దీనిని తమ 'ఆప్' పార్టీ ఖండిస్తుందన్నారు. నగరంలో పేరుకుపోయిన సమస్యలు ఎన్నో ఉన్నాయని, వాటిని పరిష్కరించే దిశలో అడుగులు వేయకుండా ఉన్నఫలంగా హఠాత్తుగా ఈ టవర్ క్లాక్ నిర్మాణం ఎందుకు చేపడుతున్నారో అర్థంకావడం లేదని చెప్పారు. దీనిపై తాము జిల్లాధికారికి వినతి పత్రం అందజేస్తామని, తొలుత రాయలసర్కిల్ విస్తరణ పనులు చేపట్టి, అనంతపురం రోడ్డును విస్తరించి టవర్ క్లాక్ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు వి.బి.మల్లప్ప చెప్పారు. ఈ సందర్భంలో పార్టీ నాయకులు కిరణ్‌కుమార్, ఖలందర్, మహ్మద్‌హాసీమ్, అమీర్, సయ్యద్‌ఖాద్రి, పద్మావతి, గౌస్, శేఖర్‌యాదవ్, ఖాదర్, సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో భారీ వాహనాల సంచారం నిషేధించాలి

**- ఎస్‌యూసీఐ కార్యకర్తల ప్రతిఘటన**




ప్రతిఘటన చేస్తున్న ఎస్‌యూసీఐ కార్యకర్తలు

**బళ్లారి, ఆగస్టు26, ప్రభాతవార్త ;** నగరంలో రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరిగిపోతుండడంతో సార్వజనికుల ప్రాణాలకు రక్షణ లేకుండాపోయిందని, తక్షణమే జిల్లా యంత్రాంగం నగరంలో పగటిపూట భారీ వాహనాల సంచారాన్ని నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఎస్‌యూసీఐ కార్యకర్తలు ప్రతిఘటన చేపట్టారు. ఈ సందర్భంలో మాట్లాడిన జిల్లా సమితి సభ్యుడు డా.ప్రమోద్ కౌల్‌బజార్ ఫ్లై ఓవర్‌పై టిప్పర్ దూసుకెళ్లి మోటార్‌బైకును ఢీకొనగా ఓ కుటుంబం దుర్మరణం చెందిందని, పగటిపూట భారీ వాహనాలకు నగరంలో సంచరించేందుకు అవకాశం కల్పించడం వల్లే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో ఆర్టీఓ అధికారులు, జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యంపై బలిష్టమైన పోరాటం చేపట్టేందుకు సార్వజనికులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎస్‌యూసీఐ నాయకుడు సోమశేఖరగౌడ మాట్లాడుతూ బళ్లారి చుట్టుపక్కల స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీలు, ఇతర పరిశ్రమల సంఖ్య పెరిగిపోతుండడంతో భారీ వాహనాల సంచారం పెరిగిపోయిందని, పొరుగున గల ఆంధ్రప్రదేశ్ నుంచి బళ్లారికి దిననిత్యం వాణిజ్య, వ్యవసాయ రంగాలకు సంబంధించి రవాణా అవసరాలు పెరగడంతో భారీ వాహనాల రాకపోకల సంఖ్య కూడా పెరిగిపోయిందని, పరిస్థితి ఇలాగే ఉంటే ప్రజల ప్రాణాలకు ముప్పుతప్పదని, దీనిని గమనించి జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉన్నదని తెలిపారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు అనేక సంవత్సరాలుగా రింగు రోడ్డు రెండోదశ యోజన పనులు పూర్తి చేయలేదని, ఇది పూర్తి అయితే సగంకి పైగా ట్రాఫిక్ నియంత్రణలోకి వస్తుందని, ముఖ్యంగా సుధాక్రాస్ రైల్వే ఫ్లై ఓవర్ వంతెన నిర్మించాలని, కౌల్‌బజార్ ఫ్లై ఓవర్‌పై వాహనాల సంచారం వన్ వే చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిఘటనకు ఎ.శాంత అధ్యక్షత వహించారు. గోవిందు, హనుమంతు, విఠల్, జగదీష , విజయలక్ష్మి, రాజా, మహ్మద్‌జాఫర్ పాల్గొన్నారు.

# మాంసాహారం భుజించి దేవాలయాలకు వెళ్లకూడదన్న నిబంధన బీజేపీ వారి సృష్టి

**- మాజీ ఎంపీ వి.ఎస్.ఉగ్రప్ప**

**బళ్లారి, ఆగస్టు26, ప్రభాతవార్త ;**

మాంసాహారం భుజించి దేవాలయాలకు వెళ్లకూడదన్న నిబంధన ఎక్కడాలేదని, అది బీజేపీవారి సృష్టి మాత్రమేనని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, బళ్లారి మాజీ ఎంపీ వి.ఎస్.ఉగ్రప్ప తెలిపారు. నగరంలో శుక్రవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన మాజీ సీఎం సిద్దరామయ్య మడికేరి పర్యటనలో మాంసాహారం భుజించి సాయంత్రం దేవాలయాలను సందర్శించారని బీజేపీకి చెందిన మంత్రులు, నాయకులు ఆరోపణలు చేస్తున్నారని, అసలు ఆరోజు సిద్దరామయ్య మాంసాహారం భుజించలేదని, అనవసర చర్చకు తెరలేపి బీజేపీ వారు తమపై ఉన్న అనేక కుంభకోణాలు మరుగున పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. పురాణేతిహాసాల్లో భక్త కన్నప్ప సాక్షాత్తు శివడికి మాంసాహారం పెట్టలేదా? శ్రీరాముడు క్షత్రియ వంశస్థుడని, క్షత్రియులు మాంసాహారులు కారా అని ప్రశ్నించారు. దేవుడి పట్ల నిజమైన భక్తి ఉండాలి, ఏ వస్త్రాలు, ఏ ఆహారం అనేది ముఖ్యం కాదని, రాష్ట్రంలో పీఎస్ఐ పోస్టుల భారీ కుంభకోణం, అభివృద్ధి పనుల కాంట్రాక్ట్‌లో 40 శాతం కమిషన్ లాంటి కుంభకోణాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆరోపణలకు సమాధానం ఇవ్వకుండా అనవసర వ్యాఖ్యలు చేస్తూ తమ కాంగ్రెస్‌కు చెందిన సీనియర్ నాయకులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, సిద్దరామయ్యపై కోడిగుడ్ల దాడి చేయడం, మాంసాహారం భుజించారని ఆరోపణలు చేయడం బీజేపీ వారి అవివేకతనమని చెప్పారు. ఇటీవల రాష్ట్ర క్లాస్1 కాంట్రాక్టర్‌ల సంఘం వారు రాష్ట్ర ప్రభుత్వం తాము చేపట్టే పనులకు 40 శాతం కమిషన్ అడుగుతున్నారని బహిరంగంగా పత్రికా ప్రకటన చేశారని, దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎటువంటి సమాధానం ఇస్తారో వేచి చూస్తున్నామని చెప్పారు. ఒకవైపు పంటల నష్టానికి రైతులకు ఇంతవరకు పరిహారం ఇవ్వలేదని, పాఠశాలల పిల్లలకు విద్యార్థి వేతనాలు చెల్లించలేదని, అనేక పనులకు కాంట్రాక్టర్‌లకు బిల్లులు చెల్లించలేదని, ఇన్ని సమస్యలు తాండవిస్తుండగా అభివృద్ధి పట్ల ఏ మాత్రం శ్రద్ధలేని ఈ సర్కారుకు ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని ఉగ్రప్ప పేర్కొన్నారు. నగరంలో రాయలసర్కిల్‌లో ఉన్న టవర్ క్లాక్‌ను రెండోసారి కూల్చివేశారని, నిజంగా ఆ టవర్ క్లాక్ రాయలసర్కిల్‌కు ఎంతో చూడముచ్చటగా ఉండేదని, ఇప్పుడు జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే ఆసక్తితో ఉన్న టవర్ క్లాక్‌ను కూల్చివేసి ఆ స్థానంలో రూ.7 కోట్లతో కొత్త గడియార గోపురాన్ని నిర్మించడం సరికాదని చెప్పారు. ఈ సందర్భంలో పార్టీ నాయకులు వెంకటేష్‌హెగడే, హనుమకిషోర్, కుమారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ కార్యకలాపాలు తెలుసుకునేందుకే వచ్చా

**ప్రొభిషనరి డిప్యూటి కలెక్టర్**




తహాశీల్దార్‌ను కలసిన ప్రొభిషనరి డిప్యూటి కలెక్టర్

**బత్తలపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త**

మండలంలో రెవెన్యూ, మండలపరిషత్ కార్యాలయాలలో నిర్వహిస్తున్న కార్యకలాపాలు తెలుసుకునేందుకే మండలానికి విచ్చేసినట్లు ప్రొభిషనరి డిప్యూటి కలెక్టర్ యమ్మనూరి భవాని శంకరి పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ యుగేశ్వరిదేవిని కలసిన ఆమె ప్రభుత్వ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రైనింగ్ పీరియడ్‌లో మండలాలలో రెవెన్యూ, మండలపరిషత్ కార్యాలయాలలో వస్తున్న సమస్యలు, వాటి పరిష్కారాలు, ప్రజలకు అందుతున్న సేవలు, సచివాలయ వ్యవస్థ పనితీరు క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ పరిశీలనలో తెలుసుకున్న అనుభవాలు తాను చేపట్టబోయే చోట ఉపయోగకరంగా వుంటాయన్నారు. ఈ సందర్భంగా ఆమెకు తహాశీల్దార్, కార్యాలయ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

# కుప్పం ఘటనపై టీడీపీ నేతల భారీ నిరసన

**- రోడ్డుపై బైటాయించిన పరిటాల సునీత, శ్రీరామ్, బికెలు**



నిరసన తెలియజేస్తున్న పరిటాల సునీత, శ్రీరామ్, బికె.సార్ధసారధి, టీడీపీ నేతలు



**చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త**

కుప్పం ఘటనపై రాప్తాడు నియోజకవర్గంలోని ఎన్ఎస్‌గేట్ వద్ద టీడీపీ నేతలు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్, బికెపార్ధసారధిలు ఈ నిరసనలో పాల్గొన్నారు. కుప్పంలో వైసీపీ నేతలు చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం.. అన్నా క్యాంటీన్‌ను ధ్వంసం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈ ఆందోళన చేపట్టారు. వైసీపీ నేతలు అధికారం ఉందని, ఇష్టమొచ్చినట్లు వ్యవహారిస్తున్నారని, 14 ఏళ్ల సీఎంగా ఉన్న వ్యక్తికి సరైన భద్రత కల్పించలేదంటూ మాజీ మంత్రి పరిటాల సునీత మ ండి పడ్డారు. తాము అధికారంలో ఉన్నప్పుడు మీపై ఎప్పుడైనా ఇలా ప్రవర్తించామా అంటూ మండి పడ్డారు. ఇటు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. వైసీపీ నేతలు చేస్తున్న దౌర్జన్యాలకు తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. టీడీపీ అధినేత కానీ, టీడీపీ కార్యకర్త కానీ మీ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

# అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే చర్యలు

**పెనుకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త**



మట్టిని తరలిస్తున్న వారితో మాట్లాడుతున్న ఎస్సై రమేష్‌బాబు

అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే చర్యలుకఠినంగా ఉంటాయని ఎస్సై రమేష్‌బాబు హెచ్చరించారు. శుక్రవారం గొర్రెల పెంపకం క్షేత్రం సమీపంలోని అటవీ ప్రాంతం వద్ద విచ్చల విడిగా జెసిబి ట్రాక్టర్లతో మట్టి తవ్వుతున్నారన్న సమాచారం అందుకున్న ఎస్ఐ సిబ్బందితో అక్కడికి వెళ్లి మట్టి తరలింపుపై ఆరాతీశారు. అనుమతులు లేవని తేలడంతో ఒక జెసిబి, ఐదు ట్రాక్టర్లను సీజ్ చేసి స్టేన్‌కు తరలించారు. ఈ సందర్భంగాఎస్సై మాట్లాడుతూ.. ఎక్కడ నుంచి అయినా మట్టి తరలిస్తే సంబంధిత శాఖ అధిఆకరుల నుంచి అనుమతులు తీసుకుని తరలించాలన్నారు. లేని పక్షంలో కేసులు నమోదు చేస్తామనిహెచ్చరించారు.

# చేయూత డబ్బు రావాలంటే.. సచివాలయం నుంచి తీసుకున్న కుల ఆదాయ ధృవీకరణ పత్రాలు కావాలి

**అగళి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** ప్రభుత్వం మహిళలకు ఆర్థికంగా చేయూతనివ్వాలన్న ఉద్దేశ్యంతో చేయూత పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఆ పథకంలో అర్హత సాధించాలంటే 45 ఏళ్లు పైబడిన 60 ఏళ్లు లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలకు ఈ పథకం వర్తిస్తుంది. సంఘం లో ఉన్నా లేకున్నా ఈ పథకం ద్వారా సంవత్సరానికి ప్రభుత్వం 18750 రూపాయలను మహిళల ఖాతాల్లోకి జమా చేస్తుంది. అర్హత కలిగిన వారు కొత్తగా ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నా, రెన్యూవల్ చేసుకోవాలన్నా సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ , డిజిటల్ అసిస్టెంట్, కార్యదర్శిలను సప్రదించాలి, వారికి సంబంధించిన కుల, ఆదాయ, ధృవీకరణ పత్రాలను తప్పనిసరిగా సచివాలయంలో దరఖాస్తు చేసుకుని అక్కడి నుంచి తీసుకున్న పత్రాలు ఉన్న వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని అధికారులు చెబుతున్నారు. రెన్యూవల్‌కైనా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలన్నా తప్పనిసరిగా ఆధార్ హిస్టరీ, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్‌కం సర్టిఫికెట్, రేషన్‌కార్డులను నకళ్లను జతపర్చాల్సి ఉంటుంది. మీ సేవాలో తీసుకున్న ఆధాయ, కుల ధృవీకరణ పత్రాలకు ఇది వర్తించదు. జాగ్రత్త సుమా ఈ విషయాన్ని ఈ పథకానికి అర్హులైన మహిళలందరూ గుర్తించాలి.

04ATP27.qxd:04ATP27.qxd 01/01/01 6:18 AM Page 1



## పంట కోత ప్రయోగాలపై శిక్షణా తరగతులు



పంట కోత ప్రయోగాల గురించి వివరిస్తున్న ఏఓ, సహాయ గణాంక అధికారి

**ధర్మవరం క్రైం, ఆగస్టు 26 ప్రభాతవార్త**

డావైఎస్ఆర్ పంటల భీమా కింద ఎంపికైన పంటలను పంట కోత ప్రయోగాల శిక్షణా తరగతిని ఆర్‌బికె సిబ్బందికి మండల వ్యవసాయ అధికారి చెన్నవీరస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల సహాయ గణాంక అధికారి, పంట కోత ప్రయోగాల ఆవస్యకత, నిర్వహణ పద్ధతిని వీఎఎ, వీఎస్ఎ, వీహెచ్ఎ, ఎంపిఇఓలకు తెలియజేశారు. పంట కోత ప్రయోగాలు, వరి, కంది, వేరుశనగ, పత్తిపంటలకు ఖరీఫ్-2022 కాలంలో చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని వీఎఎ, వీఎస్ఎ, వీహెచ్ఎ, ఎంపిఇఓలు పాల్గొనడం జరిగింది.

## లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో మోకాళ్లపై నిరసన



మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నాయకులు

**ధర్మవరం క్రైం, ఆగస్టు 26 ప్రభాతవార్త**

రాజ్యాంగ బద్ధంగా 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా కుదించడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుందని రాష్ట్ర ప్రభుత్వం దానికి వత్తాసు పలుకుతోందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జెవి రమణ విమర్శించారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని కార్మికులకు నష్టం కలిగించే4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, అలా కాని పక్షంలో భవిష్యత్తులో కార్మికులను, వివిధ ప్రజా సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.ఆయూబ్‌ఖాన్, ఎస్.రఫి, చంద్రకళ, సరస్వతి, వాణి, నాగలక్ష్మి గంగరత్న, మాంచాల దేవి, అంగన్‌వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పిటిసి చాంబర్ ప్రారంభం



నూతన చాంబర్ పూజా కార్యక్రమాలలో పాల్గొన్న నాయకులు, అధికారులు

**బత్తలపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో జెడ్పిటిసి చాంబర్‌ను ఏపి కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, జెడ్పిటిసి సభ్యురాలు కోటి సుధలు ప్రారంభించారు. శుక్రవారం చాంబర్‌ను ప్రారంభించిన అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ జెడ్పిచైర్మన్ ఆదేశాల మేరకు ఎంపిడిఓ కార్యాలయంలో చాంబర్‌ను ప్రారంభించామన్నారు. పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుర్రం వనజ శ్రీనివాసరెడ్డి, ఇంచార్జ్ ఎంపిడిఓ శ్రీదేవి, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, కమతం ఈశ్వరయ్య, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు మల్లికార్జున, ప్రభాకర్, మండల ఇంజనీర్ రమణయ్య, హౌసింగ్ ఏఈ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్న వైకాపా ప్రభుత్వం

### ఏపి కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి



భూమిపూజ చేస్తున్న ఏపి కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి

**బత్తలపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త**

రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇస్తోందని ఏపి కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో సౌత్ ప్రాధమిక పాఠశాలకు జెడ్పిటిసి మెంబరు కోటి సుధతో కలసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విధ్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇంగ్లీషు చదువులు, నాడు, నేడు కింద పాఠశాలల మరమ్మతులు, ఇంటర్‌నెట్ సౌకర్యం, నాణ్యమైన భోజనం, జగన్న అమ్మఒడి, విద్యాదీవెన, విద్యాకానుక, వసతి దీవెన తదితర పధకాలు ప్రవేశపెట్టారన్నారు. విద్యార్థులు ప్రభుత్వ ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకుని సమాజంలో గౌరవమైన స్థానంలో నిలిచి ప్రభుత్వ, తల్లిదండ్రుల లక్ష్యాన్ని నెరవేర్చాలన్నారు. మండలకేంద్రంలోని ధర్మవరం రోడ్డులో వున్న ఆర్అండ్‌బి స్థలంలో 15 సెంట్లలో రూ. 71లక్షలు వెచ్చించి నాలుగు రూములు, ప్రహారీ గోడ, బాత్‌రూంలు, వంటగది నిర్మించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరిత గదిని నిర్మాణాలు పూర్తీచేయాలన్నారు. అనంతరం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఓ శ్రీదేవి, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున, మండల ఇంజనీర్ రమణయ్య, ప్రదానోపాధ్యాయులు నరసింహామూర్తి, వైకాపా నేతలు కరీంసాబ్, ఈడిగ కాశప్ప తదితరులు పాల్గొన్నారు.

## సాగులో వున్న పంటనే ఈ క్రాప్ చేయించుకోండి

### ఏడిఏ క్రిష్ణయ్య



ఈ క్రాప్‌బుకింగ్‌ను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ ఏడి

**బత్తలపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త**

గ్రామాలలో రైతులు తమ భూములలో ఏ పంటనైతే సాగు చేశారో అదేపంటను ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని వ్యవసాయశాఖ ఏడి క్రిష్ణయ్య రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని రామాపురం, గరిశనపల్లి గ్రామాలలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు చేపట్టిన ఈ క్రాప్ బుకింగ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సంద్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పంటనమోదును పారదర్శకంగా చేపట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఈ క్రాప్ బుకింగ్ చేయించుకున్న రైతులు పంట నష్టపోతే ప్రభుత్వం నుండి నష్టపరిహారం, పంటలభీమా వచ్చే అవకాశాలు వున్నాయన్నారు. ఏ పంటనైతే సాగు చేశారో అదే పంటను రైతులు ఈ క్రాప్‌బుకింగ్ చేయించుకోవాలన్నారు. మండలంలో ఈ క్రాప్ బుకింగ్‌ను త్వరితగతిన పూర్తీచేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఓబిరెడ్డి, రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## 28న ఆర్య, వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిభిరం

**ధర్మవరం క్రైం, ఆగస్టు 26 ప్రభాతవార్త**

కిమ్స్ సవేరా, ఆర్యవైశ్య సంఘం సంయుక్తంగా ఆదివారం ఉచిత గుండె వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పలవల మురళీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మద్యాహ్నం 2 గంటల వరకు స్థానిక ఆర్యవైశ్య కొత్త సత్రంలో ఉచితంగా బిఆర్‌బిఎస్, బిసి, ఇసిజి, టుడిఎకో వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహజంచనున్నట్లు తెలిపారు. ప్రధానంగా గుండె నొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ల తిరగడం, కాలువాపు రావడం, చెమటలు పట్టడం వంటి సమస్యలు ఉన్న వారు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి భీమశెట్టి కృష్ణమూర్తి, కోశాధికారి ఓబి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌మోహన్‌రెడ్డి అన్నా క్యాంటీన్ విలువను తెలుసుకో

- పక్క రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీల పథకాలను అమలు తీరు చూడు
- పేదల నోటికాడు ముద్ద తీయొద్దు
- తేదేపా సీనియర్ నాయకులు కురుబ కృష్ణమూర్తి

**పెనుకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమూర్తి

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నా క్యాంటీన్ల విలువను తెలుసుకో.. అంటూ పెనుకొండ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కురుబ కృష్ణమూర్తి ముఖ్యమంత్రిపై మండి పడ్డారు. పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల ఆకలి తీర్చుడానికి నాణ్యమైన భోజనం అందించే మహత్తర పథకం అన్న క్యాంటీన్ అన్నారు. తెలుగుదేశం హయాంలో ఈ పథనం చేశారని వైకాపా అధికారం చేపట్టాక వాటిని నామరూపం లేకుండా చేశారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం మారితే గత ప్రభుత్వం అమలు చేసిన మంచి పథకాలను అలాగే కొనసాగించే సంస్కృతి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలను చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. ప్రశాంత వాతావరణానికి మారుపేరైన కుప్పంలో వై0కాపా గూండాలు చెలరేగిపోతున్నారని, మాజీ ముఖ్యమంత్రిని అడ్డుకోవడం సిగ్గు చేటన్నారు. నీకు దమ్ము ధైర్యం ఉంటే ప్రజలకు మంచి చేయాలని ఉంటే అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక్కఛాన్స్ అని అడిగి అధికారం చేపట్టిన తమరు ఇదే మీకు చివరి అవకాశం అని గుర్తించలేకపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అశ్వర్థరెడ్డి, హరి, శివానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 5లోపు పంట నమోదు పూర్తి చేయండి

### -పంటనమోదు ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయాధికారి



సూచనలు ఇస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

**హిందూపురం టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త**

పంట నమోదు ప్రక్రియ సెప్టెంబర్ 5లోపు పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి వైవి సుబ్బారావు అధికారులను ఆదేశించారు. హిందూపురం మండలం కిరికెర గ్రామంలో జరుగుతున్న పంట నమోదును శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ సాగుచేసిన ప్రతి రైతుకు నిష్పక్షపాతంగా ఈ క్రాప్ బుకింగ్ చేయాలన్నారు. సాగుచేసిన పొలంలో ఫోటోతో నమోదు ప్రక్రియ జరపాలన్నారు. ప్రకృతి వ్యవసాయం వల్ల వాతావరణ సమతుల్యత ఏర్పడుతుందని తక్కువగా పురుగుమందులు వాడకం జరపాలన్నారు. దానిబదులుగా జీవన రసాయనాలను రైతులు వాడాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎడిఎ అల్తాఫ్ అలిఖాన్, మండల వ్యవసాయాధికారి చందన, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

**చిలమత్తూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త**

జాతీయ ఆటల దినోత్సవం సందర్భంగా ఎంఎల్‌సి ఇక్బాల్ సహకారంతో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, సాధికారత సంస్థ మరియు పాత్రికేయులు సంయుక్తంగా ఈ నెల 28వతేదీన శ్రీసత్యసాయి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను మండల కేంద్రంలోని శ్రీపొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్‌సి ఇక్బాల్ హాజరుకానున్నారు. ఓపెన్ కాంపిటీషన్‌లో నాకౌట్ పద్దతిలో జరిగే టోర్నీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా నగదును అందచేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టోర్నీలో పాల్గొనేవారు 9032119630, 9985239416, 9492000442కు సంప్రదించాలన్నారు. శనివారం సాయంత్రం 5 గంటలలోపు నమోదు చేసుకోవాలని, శ్రీసత్యసాయి జిల్లా వారికి మాత్రమే పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఆసుపత్రి అభివృద్ధి కమిటి ఏర్పాటు



మాట్లాడుతున్న దృశ్యం

**అమరాపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త**

అమరాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కమిటి చైర్మన్ కెంకర ఈరన్న కన్వీనర్‌గా డాక్టర్ గోపాల్, మెంబరులుగా ఎంపీడీవో మునిస్వామి, తహశీల్దార్ సురేష్‌కుమార్, అమరాపురం సర్పంచ్ వాగేష్, తమ్మిడేపల్లి సర్పంచ్ గిరిజమ్మ, హాలుకూరు సర్పంచ్ హనుమక్కలను ఎంపిక చేశారు. ఈ కమిటీ సమావేశం స్థానిక ప్రాథమకి ఆరోగ్య కేంద్రం నిర్వహించారు. ఇందులో వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, జెడ్పిటిసి స్వారక్క నరసింహామూర్తి, మెడికల్ ఆఫీసర్ మనోహర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కె. శివరం చెరువు నుంచి నీరు వృథా



వృథా అవుతున్న నీరు

**అమరాపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కె. శివరం చెరువు నుంచి సాగునీరు వృథాగా వెళ్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం చెరువు నందు దాదాపు ఐదురారు నెలలకు సాగుకు సరిపడు నీరు చెరువులో ఉన్న నీరు వృథా గా వెళ్లున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఇరిగేషన్ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి నీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రజలు కోరారు.

## జటాయువు ఘాట్ స్థలం అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తాం

### -టిటిడి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ మల్లికార్జునప్రసాద్



జటాయువు ఘాట్‌ను పరిశీలిస్తున్న టిటిడి అధికారులు

**లేపాక్షి, ఆగస్టు 26 ప్రభాతవార్త**

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లేపాక్షికి దక్షిణ వైపున వున్న జటాయువు ఘాట్ స్థలంలో త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని టిటిడి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ మల్లికార్జునప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన బింగిపల్లి సమీపంలో జటాయువు ఘాట్ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. జటాయువు ఘాట్‌లో నిర్మిస్తున్న గుప్త కామేశ్వరి ఆలయ నిర్మాణం సంబంధిత గుత్తేదారు మరణంతో అర్ధాంతరంగా ఆగిపోయింది. ఈ ప్రాంతంలో ఆలయ సముదాయ నిర్మాణానికి టిటిడి 60 లక్షల రూపాయలు మంజూరు చేసింది. ఈ పనులు రెండేళ్ల క్రితం నిలిచిపోయినా ఇంత వరకు ఆ నిర్మాణాలను ఎవరూ పటి ్టంచుకోలేదు. అయితే టిటిడి ఈఈ మల్లికార్జునప్రసాద్ ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఇంతవరకు జరిగిన పనులకు నివేదికలను తయారు చేయించి ప్రస్తుతం జరగాల్సిన నిర్మాణం పనులను మరికొంత మేర నిధులను అదనంగా విడుదల చేసి టెండర్ల ద్వారా మరో గుత్తేదారుకు పనులను అప్పగించడం జరుగుతుందన్నారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేసేందుకే ఈ ప్రాంతాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా జటాయువు పక్షి పార్కుకు తూర్పు దిశన టిటిడి సత్రం నిర్మాణానికి గలంలో స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. అయితే ఇప్పటి వరకు ఆ స్థలాన్ని టిటిడికి అప్పగించలేదన్నారు. ఆ స్థలం టిటిడికి అప్పగిసే ్త గతంలో కేటాయించిన మూలధనం కంటే మరి కొంతమేర అదనపు నిధులు మంజూరు చేసేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతామన్నారు. లేపాక్షిలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు టిటిడి సుముఖంగా వున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎఇ దివాకర్, జెఎసి సభ్యులు రాంప్రసాద్, వేణు, తదితరులు వున్నారు.

## వెకిలి పాటలతో వినాయకున్ని అప్రతిష్టపాలు చేయకండి

**బత్తలపల్లి, ఆగష్టు 26 ప్రభాతవార్త**

మండలంలో నెలకొల్పనున్న వినాయక విగ్రహాల పందిళ్ల వద్ద వెకిళి పాటలు, వెకిళి డాన్సులు వేయించడం వలన వినాయకున్ని అప్రతిష్ట పాలు చేసినట్లవుతుందని, అటువంటివి చేయవద్దని ఎస్ఐ శ్రీహర్ష వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వినాయకచవితిని అందరూ ఎంతోభక్తి, శ్రద్దలతో జరుపుకుంటారన్నారు వీధులలో పెద్ద, పెద్ద వినాయయక విగ్రహాలను ఏర్పాటు చేసి అక్కడ సినిమా పాటలు పెట్టి దేవునితో పాటు భక్తులకు అసౌకర్యం కల్పించవద్దన్నారు. పందిళ్లు ఏర్పాటు చేసిన చోట దేవుళ్లపాటలు, భజనపాటలు, శ్రోత్రాలు, లలితా విష్ణు సహస్ర నామాలు, అన్నమయ్య కీర్తనలు, త్యాగరాజ కీర్తనలు, కొత్తగా వచ్చిన దేవుని పాటలు వినిఇంచడం, పిల్లలతో గోవింద నామాలు మైకులో చెప్పించడం లాంటివి చేస్తే భక్తి పారవశ్యం కలుగుతుందన్నారు. ఈ విషయాన్ని అందరూ గ్రహిస్తే బాగుంటుందన్నారు.

## ఈ క్రాప్ బుకింగ్ పరిశీలించిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మధులత



ఈ క్రాప్ బుకింగ్ పరిశీలిస్తున్న ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మధులత

**కనగానపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో శుక్రవారం ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కె.మధులత ట్రైనింగ్ కోసం మండలానికి రావడం జరిగింది. ఆమెకు తహశీల్దారు జి.వి.ప్రసాద్, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆమె పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. అలాగే ఈ క్రాప్ చేసే విధానాన్ని వారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే విఆర్‌ఓలతో వారు చేసే విధులను క్షేత్రస్థాయిలో వెళ్లి తెలుసుకున్నారు. అనంతరం ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కె.మధులత విలేకర్లతో మాట్లాడుతూ.. ట్రైనింగ్ కోసం మండాలన్ని ఎంపిక చేసుకున్నాని అక్కడే కొన్ని నెలలపాటు ట్రైనింగ్ తీసుకోనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓ మారుతి, విఎస్ఏ నాగేంద్ర పాల్గొన్నారు.

## సర్పంచుల యూనియన్ ఏర్పాటు



సర్పంచుల నూతన యూనియన్‌నేతలు

**గుడిబండ, ఆగస్టు 26 ప్రభాతవార్త**

గుడిబండ స్థానిక సర్పంచు కరుణాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచులు యూనియన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడిగా కారుణాకర్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా జయమ్మ, నరేంద్ర, ప్రధాన కార్యదర్శిగా తిప్పేస్వామి, ట్రెజరర్‌గా జగదాంబ కృష్ణప్ప, కార్యవర్గ సభ్యులుగా శివ, రుద్రమ్మ, హనుమంతరాయప్ప, నారాయణప్ప, అశ్వత్, రాధమ్మ, నరసమ్మ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సర్పంచు కరుణాకర్‌గౌడ్‌మాట్లాడుతూ.. సర్పంచులు అందరూ ఐక్యమత్యంతో మెలగాలని బాధ్యతలు తెలుసుకోవాలని తెలిపారు.

## వాటర్‌మాన్ మృతి..తక్షణ సాయం కింద 10వేల అందజేత



తక్షణ సాయం అందజేస్తున్న దృశ్యం

**గుడిబండ, ఆగస్టు 26 ప్రభాతవార్త**

గుడిబండ మండల పరిధిలోని ఎస్ఆర్ హట్టి గ్రామంలో వాటర్ మ్యాన్‌గా విధులు నిర్వహిస్తున్న ఈరన్న (53) ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచు కరుణకర్ గౌడ్ మృతుని భార్యజయమ్మకు పది వేల రూపాయలు అందజేశారు. తదనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంచెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి నాగరాజునాయక్, గిరి, ముత్తుకూరు సర్పంచు జగదాంబ కిష్టప్ప, మోదుబాగిల్ సర్పంచు తిప్పేస్వామి, వైకాపా నాయకులు కుమార్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ఉండి రీచ్‌లను గుర్తించి ఇవ్వండి

**అగళి, ఆగస్టు 26 ప్రభాతవార్త**

గతంలో సువర్ణముఖి నదిలో, ఇతర ప్రాంతాల్లో ఇసుక ఉండి రీచ్‌లను గుర్తించి ఇసుక తోలుకోవడానికి ఇండెంట్ల రూపంలో అనుమతించారు కానీ ప్రస్తుతం రెండు నెలలుగా ఇసుకను తోలడానికి ఇండెంట్లు లేకపోవడంతో గృహాలు నిర్మించుకునే వారు మరుగుదొడ్లు, ప్రభుత్వ భవనాలు, సిమెంట్ రోడ్లు, ఇలాంటి వాటి నిర్మాణాలకు ఇసుక అనుమతి లేక పోవడంతో కూలీలకు, కార్మికులకు, మేస్త్రీలకు గృహ అవసరాలకు సంబంధించిన ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్ వర్క్, సెంట్రింగ్ వర్క్ ఇలా అన్ని వర్గా లప్రజలకు ఇసుక లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురవడంతో ఎగువ ప్రాంతంలోని చెరువులు, కుంటలు నిండటంతోపాటు సువర్ణముఖి ఏరు పారింది. ఏరు పారడం మూలంగా పై నుంచి సువర్ణముఖి నదిలో నాణ్యమైన ఇసుక ప్రస్తుతం సంవృద్ధిగా ఉందని సంబంధిత అధికారులు రీచ్‌లను గుర్తించి ఇసుకకు అనుమతి ఇవ్వాలని కార్మికులు, కూలీలు కోరుతున్నారు. ఇసుక అక్రమ రవాణా దారులకు దొంగగా ఇసుకను అమ్ముకునే వారికి, ఇతర ప్రాంతాలకు తోలే వారికి దీన్నే అక్రమ మార్గంలో సంపాదించే వారికి కాక నిజమైన ఇల్లు నిర్మించుకునే లబ్దిదారులకు, మరుగుదొడ్లు నిర్మించుకునే వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఇసుక రీచ్‌లను గుర్తించి తోలుకోవడానికి ఇండెంట్లకు అనుమతి ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందలేదు.

### -ఎంపీడీవో కు ఆశా వర్కర్లు వినతి



ఆశా వర్కర్లు వినతి అందిస్తున్న దృశ్యం

**అమరాపురం, ఆగస్టు 26 ( ప్రభాతవార్త)**

మండలంలోని అర్హులైన ఆశా వర్కర్లకు ప్రభుత ్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత ఉన్న వారికి అందే విధంగా చొరవ తీసుకోవాలని ఎంపీడీవో మునిస్వామికి ఆశా వర్కర్ల సంఘం నాయకులు శుక్రవారం వినతి సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొందరూ అర్హత కలిగిన ఆశా వర్కర్లకు జగనన్న చేయూత, తోడు వంటి కార్యక్రమాల్లో లబ్ది చేకూరలేదనిఅర్హత కలిగిన ఆశా వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలే కృషి చేస్తామని ఎంపీడీవో మునిస్వామి హామి ఇచ్చారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు - ఎమ్మెల్యే పి.వి.సిద్దారెడ్డి

తలుపుల, ఆగస్టు 26 ,ప్రభాతవార

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఎమ్మెల్యే పి.వి. సిద్దారెడ్డి పేర్కొన్నారు.గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా తలుపుల మండల పంచాయితీ సచివాలయం-2 పరిదిలో గల ఉబ్బరవాండ్లపల్లి,నంగివాండ్లపల్లి,తూపల్లి గ్రామాలలో స్థానిక ఉప సర్పంచ్ ఆద్వర్యంలో ఎమ్మెల్యే పి.వి.సిద్దారెడ్డికి మహిళలు పూలమాలలతో స్వాగతం పలికారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటి గడపకు వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందు తున్నాయా లేదా అని అడిగి తెలుసుకుంటూ,ప్రజలు పొందుతున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందచేసి ప్రజలకు నిజమైన,అభివృద్ధి, సంక్షేమాన్ని చూస్తు న్నారని, అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు.మన ముఖ్యమంత్రి తన సుదీర్ఘమైన పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు 95శాతం హామీలను నేరవేర్చారన్నారు.తాము చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విదంగా లబ్ది చేకూరుతున్నాయో తెలుసుకునేందుకే గడప గడప కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఇంకా ఏమైనా సమస్యలుంటే అక్కడిక్కడే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారన్నారు. కొంతమంది ప్రజలు కొన్ని సమస్యలు ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్ళగా వెంటనే అప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు, ప్రభుత్వానికి సంభందాలు నెల కొల్పి జనరంజక పాలన మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా వాలంటీర్ల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నామన్నారు. ముఖ్యంగా పేదరికా న్ని దూరం చేసేందుకే ముఖ్య మంత్రి కంకణం కట్టుకున్నారని తెలిపారు.ప్రజలు 2019 ఎన్నికల్లో ఇచ్చిన తీర్పే 2024లో ఇస్తారని మళ్ళీ ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డిని ఎన్నుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి రఫినాయక్,సర్ప ంచులు శ్రీరామిరెడ్డి,షేక్షావలి,మాజీ సర్పంచులు పురుషో త్తంరెడ్డి. సూర్యనారాయణరె డ్డి, ఫయాజ్‌అహమ్మద్,మాజీ జడ్‌పి వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి,కుర్లి శివారెడ్డి,గిరిదర్‌రెడ్డి,టీచర్ టోపి రమణ ,ప్రభు,గోపాల్‌రెడ్డి మౌళా,వివేకానందరెడ్డి క్రిష్ణారెడ్డి,లోకనా థరెడ్డి,తదితర నాయకులు ,కార్యకర్తలు వివిదశాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందు తున్నాయా లేదా అని అడుతున్న ఎమ్మెల్యే

# బాధ్యత విస్మరించి విచక్షణ కోల్పోయి మాట్లాడితే భారీ మూల్యం చెల్లించక తప్పదు

## - ప్రజా ప్రతినిధులు సమన్వయంతో వ్యవహరిస్తే అందరికి ఆమోద్యయోగం - తనను నమ్ముకున్న వారి కోసం ప్రాణాలకు తెగించి పోరాటం కొనసాగిస్తా - పోలీస్ శాఖ పార్టీలకు అతీతంగా సమన్యాయం పాటిస్తే సహకారం అందిస్తా - అధికార పార్టీ నాయకులకు పోలీస్ అధికారులు వత్తాసు పలికితే ఎలా - మీడియా సమావేశంలో ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి, ఆగస్టు 26, ప్రభాతవార్త : అధికార పార్టీ ప్రజాప్రతినిధి బాధ్యతను విస్మరించి విచక్షణ కోల్పోయి మాట్లాడడం ఏమాత్రం సముచితంగా లేదని మాజీ ఎమ్మెల్యే, టిడిపి కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ధ్వజమెత్తారు. స్థానిక కందికుంట నివాసంలో శుక్రవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏవైనా జఠిలమైన, సున్నితమైన సమస్యలు తలెత్తితే ప్రజా ప్రతినిధులు శాంతియుతంగాను, సమన్వయంతోనూ వ్యవహరించి పరిష్కార మార్గం చూపితే అందరూ హార్షిస్తారన్నారు. అలా కాకుండా విలువలు కోల్పోయి ఏకపక్షదోరణిలో అధికార దుర్వినియోగానికి పాల్పడి మరో వర్గానికి అన్యాయం చేస్తే భారీ మూల్యం చెల్లించక తప్పదన్నారు. పోలీస్ శాఖ అధికారులు పార్టీలకు అతీతంగా సమన్యాయం చేసి ఆమేరకు ఇరు వర్గాలకు సాధ్యమైనంత వరకూ నచ్చచెప్పే దోరణిలోనే వ్యవహరిస్తే శాంతి భద్రతలకు ఏమాత్రం విఘాతం కలగదన్నారు. అధికార పార్టీ నాయకులకు పోలీస్ అధికారులు వత్తాసు పలుకుతూ ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందాన వ్యవహరిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్న సంగతి గుర్తెరిగి మసలుకోవాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధికి సంబంధం లేని అంశంపై సమావేశం నిర్వహించి నిందారోపణలు చేయడం సమజసమేనా అని కందికుంట సూటిగా ప్రశ్నించారు. అతనికి సంబంధం లేకపోతే వైసిపి నాయకులకు కబ్జాదారులకు ఎందుకు అండగా ఉండి విమర్శిస్తున్నారో వివరణ ఇవ్వాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. తనను నమ్ముకున్న వ్యక్తులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులకు కష్టం వస్తే కాపాడుకోవాల్సిన నైతిక బాధ్యత తనపై ఉందన్నారు. అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు గుడుస్తున్నా ఒక్క హామీని నెరవేర్చ లేదన్నారు. పట్టణంలో వరదబీభత్సంతో ప్రజలు అతలాకుతలం అయి ఇబ్బందులు పడుతున్న సమయంలో రోడ్లు భవనాల శాఖ మంత్రితో కలిసి మీరు ఇచ్చిన హామీ ఎమైందని ప్రశ్నించారు. నియోజకవర్గంలో అభివృద్ధి చేయడానికి ఎనిమిది నెలలు సమయం ఉంద ని ఊరికి మంచి చేయాలని నిజమైన సంకల్పం ఉంటే నిధులను విరివిగా తీసుకువచ్చి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకుపోవాలన్నారు. తనను తిట్టడం వల్ల ఒనగూరే లాభం ఏమీలేదన్నారు. పోలీస్ అధికారి సెటిల్ మెంట్లు, భూ వివాదాలకు కేంద్రబి oదువుగా పనిచేయడం ఏమిటో ప్రజలో తెల్చిచెప్పాల న్నారు. సదరు పోలీస్ అధికారి సెటి ల్‌మెంట్లు చేస్తూ భూ కబ్జాలు చేస్తున్న వారికి అండగా ఉంటూ పట్టణంలో శాంతి భద్రతలకు విఘా తం కలిగించే రీతిలో వ్యవహరి స్తున్నారన్నారు. మీసాలు మెలేసి మాట్లా డితే, ఇలాంటి తాటాకు చెప్పుల కు భయపడేవారు ఎవరూ లేరని కార్యకర్తలకు నాయకులకు ఎంతటి విపత్కర పరిస్థితులు వారికి అండగా నిలుస్తానని కందికుంట స్పష్టం చేశారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలో అక్రమ కేసులు తమపై బనాయించగా 90 రోజులు జైళ్లోనే జీవనం సాగించామన్నారు. అంతకంటే కఠినమైన శిక్షలు ఏవి ఉండవని అంతకు మించి ఏమీ చేయలేరని కందికుంట ధీమా వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాల చిట్టాను త్వరలోనే వెలికితీస్తామని ప్రతిపైసాకు లెక్కచెప్పాల్సిరోజు వస్తుందన్న సంగతి మరవకూడదని కందికంట హితవు పలికారు. సమావేశంలో రాజశేఖర్‌బాబు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట

# రసాబసగా సాగిన మండల సర్వసభ్య సమావేశం

గాండ్లపెంట, ఆగస్టు 26, ప్రభాతవార్త:

గత ఏడాది ఖరీఫ్‌లో సాగుచేసిన వేరుశనగ పంట భారీ వర్షాలకు చేతికొచ్చిన పంట అంతా పొలంలోనే కుళ్ళిపోయినప్పటికీ నష్టపోయిన రైతాంగానికి పరిహారం ఇవ్వరా అంటూ మండలంలోని పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఎం పిపి జగన్‌మోహన్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి లక్ష్మీప్రియ మాట్లాడుతుండగా చామలగొంది సర్పంచ్ శివప్పనాయుడు, సోమయాజు లపల్లి ఎంపిటిసి సభ్యులు జయరామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ ముఖ్యంగా పంట లు సాగు చేసి నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం పరిహారం ఇవ్వకపోతే ఎలా అంటూ సభ్యులు మండిపడ్డారు. వేరుశనగ పొలంలోనే పంటలు కుళ్లిపోయిన పరిహారం ఇవ్వరా అంటూ సర్పంచ్ శివప్పనాయుడు ప్రశ్నించారు. ఈ క్రమంలో సభ్యులు మాట్లాడుతుండగా అధికార పార్టీకి చెందిన సర్పంచ్ రవినాయక్ అడ్డు తగలడంతో సభ్యులు నడుమ వాగ్వాదం చోటు చేసుకుంది. అంతేకాకుండా విధ్యుత్ అధికారులు సమావేశానికి హాజరు కాకపోతే సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని సభ్యులు మండిపడ్డారు. ఇలా ప్రతి సమావేశానికి అధికారులు గైర్హాజరయితే తామెందుకు సమావేశానికి రావాలని ఎంపిటిసి జయరామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. అదేవిధంగా లబ్ధిదా రులకు ఇంటి పట్టాలు ఇచ్చిన గృహాలు మంజూరు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలైమందని సర్పంచ్ శివప్పనాయుడు ఆరోపించారు. మండల విధ్యాశాఖా ధికారి బి. కృష్ణానాయక్ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలన్నీ నాడు నేడు క్రింద అభివృద్ది చేశామని అలాగే ఈ విధ్యా సంవత్సరం ప్రభుత్వం పాఠశాలలో చదువు తున్న విద్యార్థులం దరికీ పాఠ్య పుస్తకాలు సరఫరా చేశామని తెలిపారు. డాక్టర్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల గురించి వివరించారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధుల భారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు. అలాగే పశు వైధ్యాధికారి మాట్లాడుతూ పశువులకు సకాలంలో టీకాలు వేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా సబ్సీడి ధరలతో గడ్డి విత్తనాలు అందజేస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం ఎంపిపి జగన్‌మోహన్ మాట్లాడుతూ ఆగష్టు 15 జరుపుకున్నామని, నిజమైన స్వాతంత్రం గాంధీజీ కలలు కన్నటువంటి స్వరాజ్యం గ్రామ సచివాల యాలతోనే స్వతంత్ర వచ్చిందని అర్హులైన లబ్దిదారులకు గ్రామ సచివాల యంలోనే అన్ని సంక్షేమ పథకాలు మండలం చుట్టూ తిరగకుండా గ్రామాల్లోని గ్రామ స్వరాజ్యం సచివా లయాల ద్వారా అందుతున్నాయని ఇందంతా జగన్‌మో హన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం వల్లనే సాధ్యమ య్యా యని కొని యాడారు. అదేవిధంగా సమావేశానికి హాజరు కాని అధికారులపై తప్పని సరిగా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఎంపి డిఓ సునీత, ఆర్ఐ అశోక్, మండల విద్యాశాఖాధికారి బి.కృష్ణానాయక్, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఫయాజ్ అలీ, వైస్ ఎంపిపిలు భారతి, గంగోజమ్మ, ఎంపి టిసిలు సోమశేఖర్‌రెడ్డి, కమంహాన్, సర్పంచ్‌లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి జగన్‌మోహన్

## సుబ్బమ్మ మృతికి కారణమైనవారిపై చర్యలు తీసుకోవాలి - ఆర్పీపి

ఓబుళదేవరచెరువు, ఆగష్టు 26, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందక బత్తినిపల్లికి చెందిన సుబ్బమ్మ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఆర్పీపి నాయకులు మున్నా, రామచంద్రలు అసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్బంగా మున్నా మాట్లాడుతూ బత్తినిపల్లికి చెందిన సుబ్బమ్మ గురువారం సాయంత్రం అనారోగ్యంతో బాధపడుతూ స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు వచ్చింది. వైద్య సిబ్బంది ఏవరూ లేక పోవడంతో వైద్యసేవలు అందక ఆమె మృతి చెందిందని విమర్శించారు. స్థానిక వైద్యాధికారిపై తగు చర్యలు తీసుకోవాలిని ఎంపిడిఓ పర్యవేక్షకులు రెడ్డెప్పకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిసి జనసభ షబ్బీర్, రామాంజినేయులు, శివమ్మ, లక్ష్మన్న, వెంకటరమణ పాల్గొన్నారు.



అసుపత్రి ఎదుట ఆందోళనా కార్యక్రమం నిర్వహిస్తున్న ఆర్పీపి

## ఘనంగా మదర్ థెరీసా జయంతి వేడుకలు

కదిరి టౌన్, ఆగష్టు 26, ప్రభాతవార్త : మదర్ థెరీసా జయంతి వేడుకలను రోటరీ క్లబ్ ఆఫ్ కదిరి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కదిరి రూరల్ మండలంలోని మొటుకుపల్లి ఆర్డీటి పాఠశాలలో రూ 30 వేలు విలువలు సబ్బులు, షాంపు, టూత్ పేస్ట్, బ్రష్‌లను ఫిజికల్లీ చాలెంజ్ పిల్లలకు అందచే శారు. ఈ సందర్భంగా రోటరీ కల్లబ్ అధ్య క్షుడు నాగేళ్ల రంజిత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావంతో నడుచుకుని ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ మామిళ్ల పృద్వీ, ట్రెజరర్ నితిన్, వాల్మికి పాఠశాల అధినేత అనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ మధన్‌కుమార్, లాయర్ దుద్దే రాఘవలు పాల్గొన్నారు.



విద్యార్థులకు కాస్మోటిక్స్ పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

## పాలపాటిదిన్నెకు ప్రత్యేక బస్సు సర్వీసులు - డీఎం మైనుద్దీన్

కదిరి టౌన్, ఆగష్టు 26, ప్రభాతవార్త : ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయానికి చివరి శ్రావణ శనివారం సందర్భంగా స్పెషల్ బస్సులు నడుపుతున్న డిపో మేనేజర్ మైనుద్దీన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సెలువుదినం కావడంతో భక్తాదులు పెద్ద సంఖ్యలో ఆలయ దర్శనానికి వస్తారన్నారు. భక్తాదుల సౌకర్యార్థం కదిరి బస్టాండ్ నుంచి ప్రతి 10 నిమిషాలకు ఒక సారి బస్సులు బయలుదేరు తాయన్నారు. భక్తాదులకు ఎలాంటి అసౌకర్యాలకు కలుగకుండా పాలపాటి దిన్నె, నల్లచెరువు పాత రైల్వేస్టేషన్ వద్ద తమ సిబ్బంది ఉంటారన్నారు. స్థానిక బస్టాండ్ నందు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశామని 50 మంది ప్రయాణికులు ఉన్నచో నేరుగా 9959225892కు సంప్రదించాలన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

నంబులపూలకుంట, ఆగష్టు 26, ప్రభాతవార్త:

మండల పరిధిలోని సోమరాజు కుంట గ్రామంలో డాక్టర్ ఆసియా ఆధ్వర్యంలో 40 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 10 మందికి వైరల్ జ్వరాలు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. అనంతరం జ్వరం భారిన పడ్డవారికి మందులు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధగా ఇం టి పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని, మురికినీరు నిలువ ఉండకుండా జాగ్రత్త పడా లని డాక్టర్ ఆసియా గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ ఎన్ శాంతమ్మ, ఏఎన్‌యం భవాని, ఎంపిహెచ్ఏ మల్లికార్జున, ల్యాబ్ టెక్నీ షియన్ విజయ్, ఎన్‌ఎల్‌హెచ్‌పి దేవీ ప్రియాంక, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్, వైద్య సిబ్బంది

## కార్మిక చట్టాలు రద్దు చేయాలి - సిఐటియు

కదిరి టౌన్, ఆగష్టు 26, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక చట్టాలను అమలు చేయాలని తిరుపతిలో కేంద్ర కార్మిక శాఖ మంత్రి మంత్రు ల సమావేశాన్ని ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం పట్టణంలోని టవర్‌క్లాక్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయ కులు జిఎల్ నరసింహులు, హరినాథరెడ్డి, రామ్మోహన్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 24 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోర్టులుగా విభజించి కార్మికుల పనిగంటల విధానాన్ని 8 గంటల నుంచి 12 గంటలకు పెంచడం, పనిహక్కు, ఆహారభద్రత హక్కు, సమాన పనికి సమాన వేతనం హక్కులాంటి 44 చట్టాలను సవరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేసి సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తిరుపాలు, జనార్థన, ఫాజిల్, జిలాన్‌లు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న సిఐటియు నాయకులు

## చేపల చెరువు వేలం పాట

తనకల్లు, ఆగష్టు 26 ప్రభాతవార్త

తనకల్లు గ్రామ పంచాయితీకి సంబంధించిన కనసానివారి పల్లి చెరువు, దుగినేపల్లి చెరువులను శుక్రవారం బహిరంగ వేలం వేశారు. చేపల చెరువు వేలం పాటలో కనసాని వారిపల్లికి చెందిన టి.కృష్ణ రూ.91000 పాడి దక్కించుకున్నారు. అదే విధంగా దుగినేపల్లి చేపల చెరువును ఎస్.రహంతుల్లా రూ.4వేలకు దక్కించుకోగా ఈ వేలం పాటలో సర్పంచులు సరస్వతి, ఈ.ఆనందయ్య, ఇడిపిఆర్ అండ్ ఆర్‌డి, టిడి.కృష్ణమూర్తిరెడ్డి, పంచాయితీ కార్యదర్శి, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీఅశ్వత్థనారాయణస్వామికి బంగారు నామాలు అందజేత



స్వామివారికి బంగారు నామాలు



నామాలను ఆలయ చైర్మన్, ఇఒలకు అందచేస్తున్న దృశ్యం

పెద్దపప్పూరు, ఆగష్టు 26 ప్రభాతవార్త

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీఅశ్వత్థనారాయణస్వామికి శుక్రవారం బంగారు నామాలను అందచేశారు. గుత్తి పట్టణానికి చెందిన బిల్లా నరేంద్ర, బిల్లా ఆదినారాయణ అనే భక్తులు దాదాపు 31.300 గ్రాములు వున్న దాదాపు 1.60 లక్షల రూపాయల విలువగల బంగారు నామాల డాలర్‌ను ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఆలయ ఇఒ సుబ్రమణ్యంలకు అందచేశారు. ఈ సందర్బంగా ఆలయ ప్రధాన అర్చకులు సుధీర్‌కుమార్‌శర్మ, బాలసుబ్రమణ్యశర్మలు స్వామివారికి బంగారు నామాలను అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## తెలుగుతమ్ముళ్ల శాంతియుత నిరసన

యాడికి,

ఆగష్టు 26 ప్రభాతవార్త

రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక పాలన, వైసిపి అల్లరి మూకలు చేసిన దాడికి వ్యతిరేకంగా తెలుగుతమ్ముళ్లు శుక్రవారం శాంతియుతంగా నిరసన తెలిపారు. మాజీ ఎంపిపి వేలూరు రంగయ్య, మండల టిడిపి కన్వీనర్ మాదాల అనిల్, రుద్రమనాయుడు ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు గాంధీవిగ్రహం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ ధ్వంసరచనకు పూను కోవడం హేయమైనచర్యగా పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా టిడిపి కార్యకర్తలపై దాడులు చేస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారని మరోపక్క వైఎస్‌ఆర్ నాయకులకు పోలీసులు కూడా వత్తాసు పలుకుతూ టిడిపి కార్య కర్తలను విచక్షణారహితంగా హింసిం చడం దారుణమన్నారు. ఆనాడు చంద్రబాబు అనుకుంటే జగన్ చేపట్టిన పాదయాత్ర చేసేవాడా అంటూ ప్రశ్నించారు. అణచివేత దోరణి మంచి పద్దతికాదని ప్రజాపాలనకు సహకరిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగమునిరెడ్డి, గోపాల్‌నాయుడు, రామచంద్రారెడ్డి, హరి, చరణ్, నెట్టిక ంటి, నాగరాజు, గౌడ్, విక్రమ్, మధురాజు, ఆది, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

## వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోండి - ఎంపిడిఒ యోగానందరెడ్డి

పుట్లూరు, ఆగష్టు 26 ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాల్లో ఖాళీలు ఏర్పడిన వాలంటీర్ల పోస్టులకు సెప్టెంబర్ 1వతేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ యోగానందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పుట్లూరు 1, సి.వెంగన్నపల్లి 1, సూరేపల్లి 1, కందికాపుల 2 వాలంటీర్ల పోస్టులు భర్తీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఆసక్తిగల వారు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఒ పేర్కొన్నారు.

## యాడికి జమియా మసీదులో నూతన కమిటీ ఎంపిక

యాడికి, ఆగష్టు 26 ప్రభాతవార్త

రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో యాడికి జమియా మసీదుకు సంబంధించి నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ప్రస్తుతం మసీదుకు ముతవల్లిగా కొనసాగుతున్న రహంతుల్లాను మార్పు చేయాలని కోరుతూ గత కొంత కాలంగా ముస్లింల మధ్య వాదనల యుద్ధం కొనసాగుతోంది. ప్రతి శుక్రవారం సమస్య చర్చకు రావడం, అప్పుడప్పుడు పోలీసులు రంగప్రవేశం చేయడం శాంతింపచేయడం జరుగుతోంది. అయితే ముతవల్లి వ్యవహారంపై కొందరు వక్ఫ్‌బోర్డుకు ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో వక్ఫ్‌బోర్డు సభ్యులు గౌస్, తాడిపత్రి మున్సిపల్‌కౌన్సిలర్ ఫయాజ్‌బాష, ఖాజీలు యాడి కిలో శుక్రవారం ప్రార్థన అనంతరం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఓటింగ్ పెట్టారు. ప్రస్తుతం ముతవల్లి వుండాలని 16 మంది, మార్పు కోరుతూ 66 మంది చేతుల ఎత్తారు. దీంతో ప్రత్యేక కమిటీని ఎంపిక చేశారు. ఒక వర్గంలో రఫీ, బాష, హాజీవలి, నిజాం, ఖాదర్‌వలి, మరో క వర్గంలో ఫజుల్, షాషావలి, షెక్షావలి, ఆరీఫ్, అలీ వుండగా మధ్యవర్తిగా రజాక్‌ను ఎంపిక చేసినట్లు వక్ఫ్‌బోర్డు సభ్యులు తెలిపారు. త్వరలోనే కమిటీలో ఒకరిని ముతవల్లిగా ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. అయితే ఇప్పటి వరకు మసీదుకు సంబంధించిన లావాదేవీలపై రికార్డులను చూపించాలని కోరామని వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ గౌస్ పేర్కొన్నారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఎస్ఐ వెంకటేశ్వరులు పర్యవేక్షించారు.



మసీదులో నూతన కమిటీ ఎంపిక చేస్తున్న దృశ్యం

## భగత్‌సింగ్ ఆటోస్టాండ్‌ను ప్రారంభించిన ఎస్ఐ

అమడగూరు, ఆగష్టు 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బాలుర హాస్టల్ సమీపంలో ఏర్పాటు చేసిన భగత్‌సి ంగ్ ఆటో స్టాండ్‌ను శుక్రవారం ఎస్ఐ వెంకట నారాయణ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటోడ్రైవర్లు యూని ఫాం, లైసెన్స్ తప్పనిసరిగా వుండాలన్నారు. పరిమితికి మించి ప్రయా ణీకులను ఆటోలో ఎక్కించురో దన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ సీరియల్ ప్రకారం నడుచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఐకమత్యంతో కలిసిమెలిసి వుండాల న్నారు. ఏదైనా సమస్య వుంటే మా దృష్టికి తీసుకరావాలని ఆయన పేర్కొన్నా రు. ఈ కార్య క్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మినారాయణ, కుళ్లా యప్ప, ఆటో యూనియన్ అధ్యక్షులు వల్లిపి మంజునాథ, ఉపాధ్యక్షులు కేశవ, కోశాధికారి బావయ్య, సుబహాన్, నవీన్, నాగరాజు, శీన, రామాంజి, రమేష్, మధు, వేణు, మారెప్ప, నరసింహులు, శంకర, రమణ, మహేంద్ర, నాగప్ప, మునీంద్ర, కేశవ, చంద్ర, మంజు, సుధాకర్, తదితర ఆటో యూనియన్ డ్రైవర్లు పాల్గొన్నారు.



భగత్‌సింగ్ ఆటోస్టాండ్‌ను ప్రారంభిస్తున్న ఎస్ఐ

## బీడీ కార్మికుల కొరకు హైకోర్టుకు జె.సి

తాడిపత్రిటౌన్, ఆగష్టు 26 ప్రభాతవార్త

బీడీ కార్మికుల కొరకు తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం కార్మికులకు అండగా ఉత్తర్వులు జారీ చేయడంతో బీడీ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. తాడిపత్రిలో బీడీ కార్మికులకు చెందిన ఇంటి స్థలాలను గతంలో కొందరు ఆక్రమణ చేసే చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆక్రమణకు గురికాకుండా కాపాడారు. ఈ విషయంపై ఆయన హైకోర్టుకు వెళ్లారు. దీంతో కార్మికులకు ఊరట కలిగిందని పిఆర్ వెల్లడించారు. బీడీ కార్మికుల స్థలాల పంపిణీపై ఎమ్మెల్యే పరిశీలించి వారి చేతుల మీదుగా కార్మికులకు ఇంటి పట్టాలు అందించాలని జె.సి పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా కార్మికుల గృహ నిర్మాణాలకు తోడ్పాటు అందించాలని జె.సి ప్రభాకర్‌రెడ్డి సామాజిక మాధ్యమాల ద్వారా ఎమ్మెల్యేను కోరారు.



మాట్లాడుతున్న జె.సి

## సమస్యలుంటే మా దృష్టికి తీసుకురండి - డిఎస్‌పి విఎన్‌కె చైతన్య

తాడిపత్రిటౌన్,

ఆగష్టు 26 ప్రభాతవార్త

విధి నిర్వహణలో భాగంగా ఏమైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులను ఉద్దేశించి డిఎస్‌పి విఎన్‌కె చైతన్య పేర్కొ న్నారు. శుక్రవారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో జర్నలిస్టు సంక్షేమ సంఘం సభ్యులు డిఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు విధి నిర్వహణలో అనేక సవాళ్ల ఎదురొ ంటున్నారన్నారు. విధి నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అంతేకాకుండా జర్నలిస్టుల సంక్షేమ సంఘానికి తనవంతు సహాయం అందిస్తానని ఆయన తెలియ చేశారు. డిఎస్‌పిని కలిసిన వారిలో అధ్యక్షులు అంజి, ఉపాధ్యక్షులు రాము, ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, కోశాధికారి కన్నా, నాగరాజు, ఫణీంద్ర, ఆది, నరేష్, సిద్దయ్య, ప్రసాద్; దిలీప్, అబ్దుల్, రామాంజి, మధు, బబ్లు, అనిల్, పరశురాం, తదితర జర్నలిస్టులు వున్నారు.



డిఎస్‌పిని సన్మానిస్తున్న జర్నలిస్టులు

## లీజుకు యాడికి బస్టాండ్

యాడికి,

ఆగష్టు 26 ప్రభాతవార్త

యాడికి పట్టణంలోని వేముల పాడు రోడ్డులో వున్న ఆర్టీసి బస్టాండ్‌ను లీజుకు ఇవ్వనున్నట్లు తాడిపత్రి ఆర్టీసి డిపో మేనేజర్ శంకర్ తెలిపారు. శుక్రవారం ఆయన యాడికిలోని పాతబస్టాండ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు మూడు ఎకరాల మేరకు వున్న ఖాళీ స్థలంతో పాటు బస్టాండ్‌ను లీజుకు ఇస్తామన్నారు. స్థలాన్ని అన్ని విధాల వివిధ వర్గాల వారికి ఆమోదయోగ్యంగా వుండేవిధంగా చేసిన అనంతరం ఆర్టీసి నిబంధనల మేరకు లీజుకు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం బస్ షెల్టర్‌లో వేచి వుండి బస్సుల రాకపోకలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రయాణీకులు కొన్ని బస్సులు రావడంలేదని డిఎం దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందిస్తూ యాడికి మీదుగా బస్సులు తిరిగేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలియచేశారు. డిఎం వెంట అసిస్టెంట్ మేనేజర్ నందిని, టిఎ-2 పుల్లయ్య, సిబ్బంది ప్రసాద్, చెన్నారెడ్డి, తదితరులు వున్నారు.



సమయపట్టికను పరిశీలిస్తున్న డిఎం శంకర్

## పల్లెల్లో పెద్దాయన జె.సి పర్యటన

యాడికి,

ఆగష్టు 26 ప్రభాతవార్త

మండలంలోని పలు పల్లెల్లో పెద్దాయన జె.సి దివాకర్‌రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఇందులో భాగంగా పుప్పాల, పి.వెంగన్నపల్లి గ్రామాల్లో ఇంటింటా తిరు గుతూ ప్రజలను పలకరిం చారు. అలాగే సీనియర్ నాయ కుల ఇళ్లకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చాలా రోజుల తరువాత జె.సి రావడంతో కార్య కర్తల్లో నూతనోత్తేజం కనిపించింది. జె.సి వెంట పుప్పాల సర్పంచు దేవేంద్ర, వెంగన్నపల్లి నాగమునిరెడ్డి, బొట్టు శేఖర్, మధురాజు, కార్యకర్తలు వున్నారు.



పుప్పాలలో పర్యటిస్తున్న జె.సి దివాకర్‌రెడ్డి

## వృద్ధాశ్రమానికి మంచాలు వితరణ

అమడగూరు, ఆగష్టు 26 ప్రభాతవార్త

మండలంలోని గాజులపల్లి సమీ పంలో వున్న శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమానికి హిందూపురం పట్టణానికి చెందిన కరణం శాంతమ్మ, రామచంద్ర మరియు వారి కుటుంబసభ్యులు ఆశ్రమ నిర్వాహకులు అరుణజ్యోతికి మంచాలను అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వృద్ధులకు సౌకర్యంగా వుండాలన్న ఉద్దేశ్యంతో ఈ మంచాలను అందచేయడం జరిగిందన్నారు. వృద్ధాశ్రమానికి భవిష్యత్తులో కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు పేర్కొన్నారు.



వృద్ధాశ్రమానికి మంచాలు వితరణ చేసిన దృశ్యం

## ఎఒగా బాధ్యతలు చేపట్టిన వీరజోస్నా

అమడగూరు, ఆగష్టు 26 ప్రభాతవార్త

అమడగూరు మండల వ్యవసాయాధికారిగా శుక్రవారం వీరజ్యోస్నా బాధ్యతలు చేపట్టారు. గత రెండు నెలల క్రితం కదిరి అగ్రికల్చర్ కార్యాలయానికి బదిలీ అయిన సందర ్భంగా ఆమె స్థానం లో ఓడిసి ఎఒ ఇలియాజ్ బాష ఇన్‌చార్జ్ వ్యవసాయా ధికారిగా వుండేవారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల వ్యవసా యాధికారిగా బాధ్యతలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ షరీఫ్, సర్పంచులు శ్రీధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సహకార బ్యాంకు అధ్యక్షులు బొమ్మి రెడ్డి సూర్యనారాయణరెడ్డి, మల్లికార్జున, పవన్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎఒ వీరజోస్నా

## మండల సర్వసభ్యసమావేశం వాయిదా

అమడగూరు, ఆగష్టు 26 ప్రభాతవార్త

మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం జరగాల్సిన మండల సర్వసభ్యసమావేశం సెప్టెంబర్ 2వతేదీకి వాయిదా వేసినట్లు మండల ఎంపిపి గజ్జల ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన తెలియచేశారు.

## కుప్పంలో అన్న క్యాంటీన్‌ను వైసిపి రౌడీలు ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

### -టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులునాయుడు

అమడగూరు, ఆగష్టు 26 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబా బునా యుడు రాష్ట్రంలో వున్న ప్రతిపేదవాడి ఆకలిద ప్పులు తీర్చడం కోసం ప్రతి నియోజకవర్గంలో అన్న క్యాంటీర్లు ప్రారంభించడం జరిగిందని అయితే వైసిపి అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వాటిని కొనసాగించకపోగా వాటిని మూసి వేసిన పాపం వైసిపి ప్రభుత్వానిదేనని టిఎన్ టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులునాయుడు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అదే అన్న క్యాంటీన్లను సొంత నిధులతో నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తుంటే ఎర్వలేని వైసిపి వారు వాటిని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించడం వారికి పోలీసుశాఖ సహకరించడం సమంజసంకాదన్నారు. 14 సంవత్సరాలు రా ష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవలందించిన వ్యక్తి, ప్రస్తుతం నియోజకవర్గం ఎమ్మెల్యే, ఒక ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు చేతుల మీదుగా కుప్పంలో ప్రారంభించిన అన్న క్యాంటీన్‌ను వైసిపి రౌడీమూకలు ధ్వంసం చేయడం అనాగరిక చర్యన్నారు. సమాజమే దేవాల యం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ఒక క్రమశిక్షణ గల పార్టీగా తెలుగుదేశం పార్టీ పరిపాలించింది కానీ ఏ రోజు ఏ ఒక్కరి మీద గాని ప్రతిపక్షాల మీద గాని కక్షతో కార్పణ్యాలతో పగలతో రాజకీయం చేయలేదన్నారు. అధికారం అనేది ఎవరికి ఎప్పటికీ శాశ్వతం కాదన్నారు. 2024లో వచ్చేది చంద్రన్న సారథ్యంలోని తెలుగుదేశం పార్టీ అన్నారు. రాష్ట్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులో లేదని రాజారెడ్డి రాజ్యాంగం రాజ్యం ఏలుతోందన్నారు. దీనికి తందాన తాన అని తల ఊపడం పోలీసుశాఖకు తగదని ఆయన పేర్కొన్నారు.



టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులునాయుడు

27-08Pg10exHMNWJQE:Layout 1 01/01/01 6:10 AM Page 1





## బాక్సింగ్ రింగ్‌లోనే కుప్పకూలిన యువ కిక్‌బాక్సర్

**చెన్నై:** జాతీయ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌పోటీల్లో భాగంగా ఆదివారం చెన్నైలోని సదరన్‌సిటీ వేదికగా జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో 24 ఏళ్ల భారతయువ కిక్ బాక్సర్ యోరాటేడ్ కన్నుమూసాడు. కేశవ్ ముడేల్‌తో ఫైనల్ మ్యాచ్‌లో ఉండగానే బౌట్‌లో భాగంగా ప్రత్యర్థి ముడేల్ ఇచ్చిన పంచ్ యోరా తలకు బలంగా తాకింది. దీనితో స్పృహ తప్పిన యోరా రింగ్‌లోనే కుప్పకూలాడు. వెంటనే చెన్నైలోని రాజీవ్‌గాంధీ ఆసుపత్రికి తరలించారు. కానీ దురదృష్టవశాత్తూ రెండు రోజులపాటు మృత్యువుతో పోరాడిన యోరా గురువారం కన్ను మూసినట్లు ఆసుపత్రి డైరెక్టర్ వెల్లడించారు.

## ఆ ముగ్గురుపేసర్లు భారత్ జట్టును వణికిస్తారు

### పాక్ కోచ్ ముస్తాక్



**దుబాయ్:** పాక్‌జట్టులో షాహీన్ అఫ్రిదీ లేకున్నా ముగ్గురు పేసర్లు భారత్ జట్టును ఓడిస్తారని హెడ్‌కోచ్‌సక్లైన్ ముస్తాక్ అన్నాడు. గాయంతో షాహీన్ అఫ్రిది దూరం అయిన సంగతి తెలిసిందే. ఆతని స్థానంలో జట్టులోకి మహ్మద్ హస్నైన్, నసీమ్‌షా, హారీస్ రవూఫ్‌లు పాక్ పేస్ విభాగం పర్యవేక్షిస్తారు. ఆసియా కప్‌లోగట్టిపోటీ ఇస్తారని ఈ ముగ్గురు భారత్ జట్టును ఓడించే సత్తా ఉన్నవారన్నారు. గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో షాహీన్ అఫ్రిది భారత టాపార్డర్ బ్యాటర్లు కోహ్లీ, రాహుల్; రోహిత్‌శర్మలను ఔట్‌చేయడంతో భారత్ భారీ స్కోరుచేయలేక చతికిలపడింది. ఈమ్యాచ్‌లో పాకిస్థాన్ 10 వికెట్లతేడాతో విజయం సాధించింది. కొన్నేళ్లుగా పాక్ జట్టు ప్రణాళికలు, డిమాండ్లను ప్రస్తుతం జట్టులో ఉన్న ముగ్గురుపేసర్లు అమలుచేస్తున్నారని మా కెప్టెన్ బాబార్ ఆజామ్‌కు ప్రధాన కోచ్‌గా నాకు మొత్తం సహాయక సిబ్బందికి ఈముగ్గురి పేస్ సామర్థ్యంపై నమ్మకం ఉందని షాహీన్ ఉంటే పేస్ ఎటాక్‌కు లీడర్‌గా ఉండేవాడని, అయితే ఈముగ్గురూ ఒక నిర్దిష్టరోజు లేదా ఓ కండిషన్‌లో ఆటను మార్చే బౌలింగ్‌చేయగలరని ముస్తాక్ అన్నాడు. శ్రీలంక సిరీస్‌లో మొదటిటెస్టులో గాయపడినప్పటినుంచి షాహీన్ అఫ్రిది ఆటకు దూరం అయ్యాడు. ఆసియాకప్ 2022 కోసం ది హండ్రెడ్ టోర్నీలో పాల్గొంటున్న 22 ఏళ్ల మహ్మద్ హోస్నేన్‌ను అఫ్రదిస్థానంలో పిసిబి ఎంపికచేసింది. షాహీన్ స్థానంలో హ్యారిస్ రవూఫ్ పేస్ విభాగం నడిపిస్తున్నాడు.



## కిక్‌స్కూటర్‌పై రోహిత్‌శర్మ చక్కర్లు

**దుబాయి:** పాకిస్థాన్‌లో ఆసియాకప్ మ్యాచ్‌ముంగిట భారత్ కెప్టెన్ రోహిత్‌శర్మ ఒత్తిడిని తగ్గించుకునే యత్నంచేస్తున్నాడు. దుబాయ్ వేదికగా ఆదివారం రాత్రి 7.30 గంటలకు చిరకాల ప్రత్యర్థులమధ్య మ్యాచ్‌జరుగుతోంది. దాంతో ఇప్పటికే అక్కడికి చేరుకున్న ఇరుజట్ల ఆటగాళ్లు సీరియస్‌గా ప్రాక్టీస్‌చేస్తున్నారు. అయితే ప్రాక్టీస్ సెషన్ ముగిసిన తర్వాత రోహిత్‌శర్మ సరదాగా స్టేడియంలో కిక్‌స్కూటర్‌పై చక్కర్లు కొట్టారు. ఆసియా కప్‌లో తొలిసారి రెగ్యులర్ కెప్టెన్‌గా రోహిత్‌భర్మ భారత జట్టును నడిపిస్తున్నాడు. మెగా టోర్నీలో ఇప్పటికే భారత్ తరపున అత్యధిక పరుగులుచేసిన రెండో బ్యాటర్‌గా 883 పరుగులతో రోహిత్‌శర్మ కొనసాగుతున్నాడు. ఈ రికార్డ్‌లో రోహిత్‌శర్మ కంటే ముందు సచిన్ టెండూల్కర్ 971 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. అలాగే టోర్నీలో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా నిలిచేందుకు రోహిత్‌శర్మకి అవసరమైన సిక్సర్లు ఆరుమాత్రమే. ఇప్పటికే రోహిత్ 21సిక్సర్లు కట్టగా షాహిద్ అఫ్రిది 26 సిక్సర్లతో టాప్‌లో ఉన్నాడు. ఆసియాకప్‌లో భారత్ పాకిస్థాన్ ముఖాముఖి రికార్డుల్లో టీమిండియాదే ఎక్కువ. ఇప్పటివరకూ ఈ జట్లు 14 మ్యాచ్‌ల్లో పోటీపడితే భారత్ ఎనిమిది మ్యాచ్‌లు, పాకిస్థాన్ ఐదు మ్యాచ్‌ల్లో గెలిచాయి. ఒక మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. కానీభారత్ పాకిస్థాన్ మధ్య మ్యాచ్ అనగానే రెండు జట్ల ఆటగాళ్లు ఒత్తిడికి గురవుతుంటారు. టోర్నీ విజేతగా నిలవలేకపోయినా ఈ దాయాదుల పోరులోమాత్రం గెలవాలన్న పట్టుదల రెండుజట్లలోను పతాకస్థాయిలో కొనసాగుతుంది.

## సెమీస్‌కు చేరిన సాత్విక్, చిరాగ్ శెట్టిజోడీ

**టోక్యో:** జపాన్ రాజధాని టోక్యోలో జరుగుతున్న ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో స్టార్ జోడీ చిరాగ్‌శెట్టి, సాత్విక్ సాయిరాజ్‌రంకిరెడ్డిలు కొత్త చరిత్రను సృష్టించారు. పురుషుల డబుల్స్ విభాగంలోప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం ఖరారుచేసుకుని ఈ ఘనత సాధించిన తొలి భారత షట్లర్ జంటగా నిలిచింది. శుక్రవారం మ్యాచ్‌లో జపాన్ బ్యాడ్మింటన్‌జోడితో తలపడి ఈరికార్డుసాధించింది.

బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా చిరాగ్‌శెట్టి, సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి జోడీ రెండోసీడ్ టకురో హోకి, యుగో కొబయాషితో క్వార్టర్‌ఫైనల్‌లో తల పడింది. తొలి గేమ్‌లో తీవ్ర ప్రతిఘటన ఎదురైనా భారత జోడీ 24:22తో పైచేయి సాధించింది. రెండో గేమ్‌లో మాత్రం జపాన్ షట్లర్ల ద్వయం చిరాగ్ సాత్విక్‌లకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా 21: 15తో ఓడించింది. తిరిగి పుంజుకున్న భారత జంట 21:14తో టకురో హోకి యుగో కొబయాషి లను అధిగమించి విజయంసాధించింది.

## ఆసియాకప్‌లో ధోనీని గుర్తుచేసుకున్న కోహ్లీ



**దుబాయ్:** క్రికెట్ టోర్నీల్లో విరాట్‌కోహ్లీ, ఎంఎస్‌ధోనీలమధ్య ఎంతో సాన్నిహిత్యం ఉందన్న సంగతి అందరికీ తెలిసిందే. కెప్టెన్‌గా ధోనీ, వైస్‌గా కోహ్లీ ఉన్న టైమ్‌లో కోహ్లీ టాపార్డర్‌లో చెలరేగితే ధోనీ చివరిలో ఫినిషింగ్ టచ్ ఇచ్చేవాడు. వీరిద్దరూ అనేకమ్యాచ్‌ల్లో విలువైన భాగస్వామ్యాలు తెచ్చారు. ఆసియా కప్ 2022లో భారత్ వర్సస్ పాకిస్థాన్ మ్యాచ్‌కు ముందుశుక్రవారం కోహ్లీ ధోనీకి తన తీపిగుర్తులు మళ్లీ తెరపైకి తెచ్చాడు. తన ట్విట్టర్ హ్యాండిల్ వేదికగా ధోనీతోకలిసి ఉన్న చిత్రాన్ని కోహ్లీ పోస్ట్‌చేసాడు. ఇది నెటిజన్లు విశేషంగా ఆకట్టుకుంది. ఈటైమ్‌లో ధోనీని కోహ్లీ ఎందుకు గుర్తుచేసు కున్నాడని ఆరాతీస్తే ధోనీ హయాంలోనే మంచి క్రికెట్‌కెరీర్‌తో కొనసాగాడు. ధోనీనిఉంచి అన్ని ఫార్మాట్ల కెప్టెన్సీ అందుకున్నాడు. ధోనికి డిప్యూటీగా బాధ్యతలు చేపట్టాడు. ఇకపోతే ఆసియా కప్‌లో భారత వర్సెస్ పాక్‌మ్యాచ్‌కోహ్లీకి 100వ ఇంటర్నేషనల్ టి20 మ్యాచ్. ఇంతసుదీర్ఘకాలంగా టి20 క్రికెట్‌లో రాణిస్తున్నానంటే అందుకు ధోనీ కీలకమని కోహ్లీ గుర్తుచేసుకున్నాడు. చాలా సందర్భాల్లో దోనీ కోహ్లీకి మంచి సపోర్టు ఇచ్చాడు. భారత వైస్‌కెప్టెన్‌గా కోహ్లీ ధోనీ కెప్టెన్సీలో మంచి ఆటతీరు చూపించాడు. ధోనీ కెప్టెన్సీలో నమ్మదగ్గ వైస్‌కెప్టెన్‌గా కొనసాగడం నాకెరీర్‌లో అత్యంత ఆనందం కలిగించిందని, ఉత్తేజకరమైన కాలమని, మా ఇద్దరిభాగస్వామ్యాలు ఎంతోప్రత్యేకంగా నాకు గుర్తుంటూనే ఉంటాయని కోహ్లీ చెప్పాడు.

## నువ్వు మళ్లీ ఫామ్‌లోకి రావాలి

### కోహ్లీతో ఆఫ్రిది చిట్‌చాట్



**దుబాయి:** పాకిస్థాన్‌అగ్రశ్రేణి బౌలర్ షాహిన్ అఫ్రిదితో భారత్ మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ సంభాషణ లీక్ అయింది. దుబాయ్ వేదికగా ఆదివారం రాత్రి 7.30 గంటలకు భారత్ పాక్‌జట్లు ఆసియాకప్‌లో తలపడుతున్నాయి. ఈమేరకు ఇప్పటికే దుబాయ్‌చేరిన ఇరుజట్ల ఆటగాళ్లప్రాక్టీస్ చేస్తున్నారు. ఈ ప్రాక్టీస్ సెషన్‌కివెళుతూ షాహిన్ అఫ్రిదిని కలిసిన విరాట్‌కోహ్లీ ఓ 30 సెకన్లపాటు ఆతనితో మాట్లాడాడు.

వాస్తవానికి ఆసియా కప్‌లో షాహిన్ అఫ్రిది ఆడటంలేదు. పాక్‌జట్టులోకి ఎంపికైనా మోకాలి గాయం కారణంగా టోర్నీలో ఆడటంలేదని పాక్‌బోర్డు ఇప్పటికే తెలిపింది. అయినా పాక్‌జట్టుతోకలిసి దుబాయ్‌కి షాహిన్ అఫ్రిది వచ్చాడు. అక్కడ సహచరులు ప్రాక్టీస్‌చేస్తుండగా చూస్తూ కనిపించాడు.

అదేసమయంలో అటుగా వెళ్లిన విరాట్‌కోహ్లీ అఫ్రిదిని పలకరించాడు. గాయం వివరాలను కోహ్లీ ఆతడిని అడిగి తెలుసుకున్నాడు. షాహిన్ అఫ్రిది నువ్వు మళ్లీ ఫామ్ అందుకోవాలని మేం ప్రార్థిస్తున్నాం అని కోహ్లీకి చెప్పాడు. దాంతో కోహ్లీకూడా నవ్వుతూ షేక్‌హ్యాండ్ ఇచ్చి నిష్క్రమించాడు.

## చైనా విమానాలు రద్దుచేసిన అమెరికా

**న్యూయార్క్, ఆగస్టు 26:** చైనాకు చెందిన విమాన సర్వీసులను అమెరికా రద్దు చేసింది. నాలుగు చైనా విమానయాన సంస్థలకు చెందిన 26 విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సెప్టెంబర్ 5 నుంచి సెప్టెంబర్ 28 మధ్య ఈ విమానాలు నడవాల్సి ఉంది. ఇటీవల కొవిడ్-19 కేసులను కారణంగా చూపి అమెరికా విమానయాన సంస్థలకు చెందిన విమానాలను చైనా రద్దు చేసింది. అయితే చైనా ఎన్ని విమానాలయితే రద్దు చేసిందో అమెరికా కూడా అన్నే విమానాలను రద్దుచేసింది. రద్దైన విమానాల్లో జియామెన్, ఎయిర్ చైనా, చైనా సదరన్ ఎయిర్ లైన్స్, చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ సంస్థలకు చెందిన విమానాలు ఉన్నాయి. లాస్ ఏంజెలెస్ నుంచి బయల్దేరాల్సిన 19 విమానాలు, న్యూయార్క్ నుంచి బయల్దేరాల్సిన 7 విమానాలు ఈ జాబితాలో ఉన్నాయి. అమెరికాకు చెందిన అమెరికన్ ఎయిర్‌లైన్స్, డెల్టా ఎయిర్‌లైన్స్, యునైటెడ్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానాలను ఇటీవల చైనా రద్దుచేసింది. దానికి ప్రతిగా అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ ఈ నిర్ణయం తీసుకుంది. కొవిడ్-19 తర్వాత అమెరికా, చైనా మధ్య విమాన రాకపోకల విషయంలో వివాదంనడుస్తూనే ఉంది. అమెరికా ఎయిర్‌లైన్స్ లక్ష్యంగా చైనా ఆంక్షలు విధించడంతో గతేడాది ఆగస్టులో కూడా అమెరికా ఇలానే చేసింది. చైనాకు చెందిన ఎయిర్‌లైన్స్‌ను నాలుగుకే పరిమితం చేసింది. నాలుగు వారాల పాటు 40 శాతం కెపాసిటీతో నడపాలని ఆదేశించింది. కొవిడ్‌కు ముందు ఇరు దేశాల మధ్య వారానికి 100 సర్వీసులు నడిచేవి.



## మా వాటాలకు సెబి అనుమతి అవసరం లేదు: అదానీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** తమ ప్రమోటరు కంపెనీ ఆర్ఆర్‌పిఆర్‌లో వాటాలు స్వాధీనం చేసుకోవడానికి అదానీ గ్రూప్ సంస్థ విశ్వప్రధాన్ కమర్షియల్ ప్రైవేట్ లిమిటెడ్ (విసిపిఎల్)కు సెబి విధించిన నిషేధం కేవలం ఎన్‌డిటివి వ్యవస్థాపక ప్రమోటర్లయిన ప్రణయ్, రాధికా రాయ్‌లకు మాత్రమే వర్తిస్తుందని తెలిపింది. దీనికి ఆర్ఆర్‌పిఆర్‌కు ఎటువంటి సంబంధం లేదని పేర్కొంది. ఈ నేపథ్యంలో వాటాల స్వాధీనానికి సెబి అనుమతి తప్పనిసరి అంటున్న ఎన్‌డిటివి వాదన నిరాధార మైందని, చట్టపరంగా చెల్లుబాటు కాదని అదానీ గ్రూప్ తెలిపింది. కాబట్టి ఒప్పందం ప్రకారం చెల్లించని రుణాల కింద విసిపిఎల్‌కు వెంటనే ఆర్ఆర్‌పిఆర్‌లో వాటాలు కేటాయించాలని డిమాండ్ చేసింది. ఎన్‌డిటివిలో 29.18 శాతం వాటా కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించిన అదానీ గ్రూప్, అదనంగా 26 శాతం వాటాకు ఓపెన్ ఆఫర్‌నూ వెల్లడించింది. శుక్రవారం ఎన్‌డిటివి షేరు, రోజులో అనుమతిం చిన గరిష్ట పరిమితికి చేరింది. బిఎస్ఇలో 4.99శాతం లాభంతో రూ.423.85 వద్ద, ఎన్ఎస్ఇలో 4.99శాతం పెరిగి 427.95 రూపాయల వద్ద స్థిరపడింది.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 99 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 121 |
| విత్ స్కిన్ | (with skin) | 175 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 200 |

## తగ్గుతున్న 'మధుమేహ' ఔషధ ధరలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** దయాబెటిస్ వ్యాధితో బాధపడుతున్న వారికి గుడ్‌న్యూస్. షుగర్‌తో పాటు ఇతర చికిత్సలకు ఉపయోగించే మొత్తం 45 రకాల మందుల ఎమ్ ఆర్‌పి ధరలను ధరల నియంత్రణ సంస్థ తాజాగా సవరించింది. దీంతో ఈ ఔషధాల ధరలు తగ్గనున్నాయి. ధరలు తగ్గిన మందుల జాబితాలో దయాబెటిస్‌తో పాటు జలుబు, కొలెస్ట్రాల్, నొప్పి నివారణ, జీర్ణాశయ సమస్యలకు ఉపయోగించేవి కూడా ఉన్నాయి. షుగర్ వ్యాధితో బాధపడుతోన్న వారు ఉపయోగించే సిటాగ్లిప్లిగ్ మెట్ ఫామిన్, లినాగ్లిప్టిన్ మెట్‌పామిన్ కాంబినేషన్ డ్రగ్స్ ధరలు తగ్గనున్నాయి. ఈ ఔషధాలపై మెర్క్‌షార్ప్ అండ్ డోమ్‌కు ఉన్న పేటెంట్ హక్కుల కాల పరిమితి గత నెలతో ముగిసింది. దీంతో మార్కెట్లోకి ఇతర రకాల సిటాగ్లిప్టిన్ జనరిక్ మందులు అందుబాటులోకి వచ్చాయి. పేటెంట్ హక్కుల పరిమితి ముగిసిన నేపథ్యంలో తగ్గిన ధరల ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించేందుకు ఎన్‌పిపిఎ ఈ నిర్ణయం తీసుకుంది. ఇదిలా ఉండగా, ఇప్పటి వరకు 15 టాబ్లెట్లు ఉండే సిటాగ్లిప్లిన్ మెట్‌ఫామిక్ ప్యాకెట్ ధర 345 రూపాయలుగా ఉండగా, కొత్తగా సవరించిన ధరలతో ఒక్కో ట్యాబ్లెట్ ధర రూ.16 నుంచి 21 మధ్యకు చేరింది. ఇక లినాగ్లిప్లిన్ మెట్‌పామిన్ ధరలను కూడా ఔషధ నియంత్రణ సంస్థ నియంత్రించింది. ఒక్కో ట్యాబ్లెట్ ధర రూ.16 నుంచి 25గా నిర్ణయించగా, 2.5 ఎంజీ ట్యాబ్లెట్ ధరను 16.17 రూపాయలుగా, 5 ఎంజి ట్యాబ్లెట్ ధర 25.33 రూపాయలుగా నిర్ణయించారు.



# వాణిజ్యం

## బిఎస్ఎన్ఎల్ 10వేల టెలికం టవర్ల అమ్మకం

**ముంబై, ఆగస్టు 26:** భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన 5జి సేవలను అక్టోబర్ నెలలో ప్రారంభిస్తుందని టెలికం మంత్రి అశ్విని వైష్ణవ్ చెబుతున్నారు. కానీ మరోవైపు బిఎస్ఎన్ఎల్ తన 10వేల మొబైల్ టవర్లను విక్రయించబోతు న్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితు ల్లో బిఎస్ఎన్ఎల్ తన మొబైల్ టవర్లను విక్రయించడం ద్వారా మెరుగైన సేవలందిస్తుందా? ఇతర టెలికం కంపెనీలతో పోటీపడనుందా? ఇతర టెలికం కంపెనీలతో పోటీ పడనుందా? అనేది తెలియాలి. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ కింద మొత్తం 13,567 మొబైల్ టవర్లను విక్రయించడం ద్వారా 2025 నాటికి బిఎస్ఎన్ఎల్‌కి రూ.4వేల కోట్లు సమీకరించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి బిఎస్ఎన్ఎల్ మొదటి దశలో 10వేల టవర్లను విక్రయించాలని యోచిస్తోంది. ఇందుకోసం కెపిఎంజిని ఆర్థిక సలహాదారుగా నియమించారు. రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ వంటి థర్డ్ పార్టీ టెలికం సర్వీస్ ప్రొవైడర్లతో కో-లొకేషన్ ఏర్పాటులో ఉన్న టవర్లను మాత్రమే బిఎస్ఎన్ఎల్ విక్రయిస్తుంది. ఢిల్లీ, ముంబై మినహా దేశంలోని అన్ని ప్రాంతాల్లో మొబైల్ సేవలను అందించే బిఎస్ఎన్ఎల్ మొత్తం 68 వేల టెలికం టవర్లను కలిగి ఉంది. ఈ టవర్లలో 70 శాతం ఫైబర్ కేబుల్స్ ద్వారా అనుసంధానించబడి 4జి, 5జి సేవలను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయి. దేశంలో ఇంత భారీ టవర్ నెట్‌వర్క్‌ను కలిగా ఉన్న ఏకైక టెలికం కంపెనీ బిఎస్ఎన్ఎల్. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ కింద 2025 నాటికి దశలవారీగా 13,567 టవర్లను బిఎస్ఎన్ఎల్ కి, 1350 టవర్లను ఎంటిఎన్ఎల్‌కి విక్రయిం చాలి. రెండు ప్రభుత్వ సంస్థలు కలిసి 14,917 టెలికం టవర్లను విక్రయించాల్సి ఉంది. నష్టాల నుంచి బయట పడేందుకు బిఎస్ఎన్ఎల్ సేవలను ప్రొత్సహించాలని ప్రభుత్వం కోరుకుంటోంది. దీని కోసం భారత్ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్‌ను బిఎస్ఎన్ఎల్ తో విలీనం చేయాలని యోచిస్తోంది.




## రెండు కంపెనీలకు అదానీ గ్రూప్ ఓపెన్ ఆఫర్




**న్యూఢిల్లీ,ఆగస్టు 26:** నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, విద్యుత్తుప్లాంట్లు, బొగ్గు గనులు, డేటా కేంద్రాలు, డిజిటల్ సేవలు, రిటైల్ విభాగాల్లో అగ్రగామిగా ఉన్న అదానీ, సిమెంటు రంగంలోనూ దూసుకెళ్లేందుకే వడివడిగా అడుగులు వేస్తోంది. అంబుజా సిమెంట్స్, ఎసిసిల్లో మెజారిటీ వాటాను స్విట్జర్లాండ్ సంస్థ హోల్సిమ్ నుంచి 10.5 బిలియన్ డాలర్లతో కొనుగోలు చేస్తున్న అదానీ గ్రూప్, వాటిల్లో మరో 26శాతం చొప్పున వాటాను సొంతం చేసుకునేందుకు శుక్రవారం ఓపెన్ ఆఫర్ ప్రారంభించనుంది. సెప్టెంబర్ 9న ఇది ముగియనుంది. ఇందుకు రూ.31వేల కోట్లు వెచ్చించనుంది. అంబుజా సిమెంట్స్ ఒక్కో షేరుకు రూ.385, ఎసిసికి రూ.2300 చొప్పున చెల్లించనుంది. అంబుజా సిమెంట్స్‌లో 51.63 కోట్ల ఈక్విటీ షేర్లను పబ్లిక్ వాటాదార్ల నుంచి కొనుగోలు చేసేందుకు రూ.19,879.57 కోట్లను అదానీ గ్రూప్ వెచ్చించనుంది. ఎసిసిలో 4.89 కోట్ల షేర్లను కొనుగోలు చేసేందుకు రూ.11,259.97 కోట్లను వినియోగించనుంది. హోల్సిమ్‌కు అంబుజా సిమెంట్స్‌లో 63.19 శాతం, ఎసిసిలో 54.53శాతం వాటాలున్నాయి. ఈ రెండు సంస్థలకు కలిపి సంయుక్తంగా 70 మి.టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యముంది.

## స్వల్ప లాభాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఆగస్టు 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో ఉత్సాహంగా ప్రారంభమైన సూచీలు ఒకదశలో అమ్మకాలతో నష్టాల్లోకి జారుకున్నాయి. కానీ కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో చివరికి స్వల్ప లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. సెన్సెక్స్‌చివరికి 59.15 పాయింట్లు లాభపడి 58,833.87 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 36.45 పాయింట్లు పుంజుకొని 17,558.90 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.83 వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి, ఏసియన్ పెయింట్స్, డాక్టర్ రెడ్డీస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, టైటాన్ కంపెనీ, కోటక్ మహీంద్రాబ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రాఅండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, టెక్‌మహీంద్రా, టాటా స్టీల్, సన్ ఫార్మా, స్టేట్ బ్యాంకు ఆఫ్‌ఇండియా, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి.




## ఐషర్ మోటార్స్ సిఒఒ రాజీనామా

**ముంబై, ఆగస్టు 26:** ద్విచక్ర వాహన తయారీ దిగ్గజం ఐషర్ మోటార్స్ చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ రాజీ నామా చేయడంతో ఐషర్ మోటార్స్ మూడు శాతానికిపైగా పతనమైంది. సిఒఒ కాళేశ్వరన్ అరుణాచలం తన రాజీనామాను సమర్పించారని కంపెనీ వెల్లడించింది. సెప్టెం బరు 2న పనివేళలు ముగిసే సమయానికి అమల్లోకి వస్తుందని తన ఫైలింగ్‌లో తెలిపిం ది. రాజీనామాకు గల కారణాలను సంస్థ వెల్లడించలేదు. కాగా యేడాదికాలంలో సంస్థకు గుడ్‌బై చెప్పిన సీనియర్ ఉద్యోగుల్లో ఇది తాజాది కావడం విశేసం. గతేడాది ఆగస్టులో రాయల్ ఎన్‌ఫీల్డ్ సిఇఒ వినోద్ దాసరి రాజీనామాతో నిష్క్రమణల పరంపర మొదలైంది. తర్వాత చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ లలిత్ మాలిక్, నేషనల్ బిజినెస్ హెడ్ పంకజ్ శర్మ కూడా రాజీనామా చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.